రాబోవు దశాబ్దకాలంలో భూతాపం తగ్గింపునకు అగ్రదేశాలు సహ అన్ని దేశాలు కట్టుపడాలి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈజిప్ట్‌లో జరుగుతున్న వాతావరణ సదస్సులో ప్రధానంగా గ్లోబల్‌వార్మింగ్‌ప్రభావం,గ్రీన్‌హౌస్ వాయువులతగ్గింపు, భూతాపం తగ్గించేందుకు వివిధ దేశాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి భూమిపై ఉష్ణోగ్రతల నియంత్రణకు కృషి చేయాలి. గతంలో ప్యారిస్‌ఒప్పందం అమలు 1. డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్ర తలను తగ్గించే లక్ష్యానికి అగ్రదేశాలు ఏమాత్రం ప్రయత్నం చేయలేదు. ఐక్యరాజ్యసమితి కూడా అగ్రదేశాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ దేశాల ప్రభుత్వాధినేతలుకూడా తమరాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి భూతాపంతగ్గింపునకు నూరుశాతం కట్టుబడాలి. కాలుష్యాన్ని వెదజల్లే పారిశ్రామిక సంస్థలపై ఉక్కుపాదం మోపాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రభుత్వ అలసత్వం

గుజరాత్ మోర్బి వద్ద తీగల వంతెన కూలిన దుర్ఘటన ఇటీవలి చరిత్రలో కనీవిని ఎరుగనిది. బ్రిటిష్‌కాలం నాటి ఈ వంతెనకు ఇటీవల మరమ్మతులు చేసి కొద్ది రోజుల క్రితమే రాకపోకలకు అనుమతించారు. ఈ వంతెనకు పూర్తిస్థాయిలో మరమ్మతులు జరగకుండానే ట్రాఫిక్‌కి అనుమతించారన్న ఆరోపణలు దురదృష్టకరం. తీగలవంతెన అతిసున్నితమైనది. అయినప్పుడు ఇంకా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సింది. ఒకసారి వంద మందిని మాత్రమే అనుమతించగల వంతెనపైకి ఐదువందల మందిని అనుమతించడంఅధికారుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం. ఈవంతెన మరమ్మతులను హడావుడిగా పూర్తి చేశారనీ, పెద్దఎత్తున అవి నీతిచోటుచేసుకుందని, పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించకుండానే సందర్శకుల అనుమతికి తెరిచారన్న కథనాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. పురాతన కట్టడాలపై ఏ ప్రభుత్వమైనాఅలసత్వం ప్రదర్శించడం సరికాదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఒక్క క్షణం ఆలోచించండి!

ఈ మధ్యకాలంలో కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు కొందరు ఆడవాళ్లు ధైర్యంగా ఇటు వంటి వారికి బుద్ధిచెబుతున్నా,చాలామంది ఎందుకొచ్చిన గొడవలే అని మౌనంగా భరిస్తున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించే వాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచిస్తే ఇక ఇటువంటి తప్పు ఎప్పుడూ చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విశ్వసనీయత లోపమే కాంగ్రెస్‌కు శాపం!

**కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలుచేసిన త్యాగం, ఆతర్వాత ఇందిరాగాంధీ పేదప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్నివర్గాల మనస్సుల్లో స్థానంసంపాదించిపెట్టాయి.ఆ వర్గాలుకూడా కొందరి నాయకులచేష్టలతో,ప్రవర్తనలతో క్రమేపీదూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది.ఇప్పటికైనా కాంగ్రెస్‌పెద్దలు ఆలోచించాలి.తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడెందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడంలేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసు కుంటే వారికేఅర్థమవుతుంది.ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద..అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయేరోజుల్లో జెండాపట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు.**

దామెర్ల సాయిబాబ

ఓటమి అనేది కుంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికివచ్చే నిచ్చెన అన్నారు పెద్దలు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో పెద్దలు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో కదనరంగంలోకి దిగి లక్ష్యాన్ని సాధించారు. అయితే పరాజయం పాలుకావడానికి కారకులు,కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అలాంటివి మళ్లీమళ్లీ దొర్లకుండా చర్యలు చేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అవి నిచ్చెనలా పనిచేస్తుంది.లక్ష్యాలను సాధించగలుగుతారు. తెలంగాణలో వరుసగా అవమానకర పరాజయాల పాలవుతున్న తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. గత ఏడెనిమిదేళ్లగా కాంగ్రెస్‌పార్టీ తెలుగురాష్ట్రాల్లో గడ్డుపరిస్థితి ఎదుర్కొంటున్నది. 2014 అసెంబ్లీ ఎన్నికల నుండి వరుసపరాజయాలపాలు కావడానికి కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి? తదితర అంశాలు లోతుగా చర్చించి ఈ ఓటములతో గుణపాఠాలు నేర్చుకొని అడుగులువేయాలి. కానీ ఆకోణంలో రాష్ట్రనేతలు కానీ, అటు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానవర్గం కానీ అంతగా ఆలోచించడం లేదేమోననిపిస్తున్నది. గెలుపు ఓటములు సహజమే కావచ్చు.కానీ అవమానకర వరుస పరాజయాల మాటేమిటి? ఇవన్నీ పట్టించుకోకుండా ఎన్నికల లోపాలు, అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపిణీ వంటి పరనిందలతో కాలం గడుపుతున్నారేమోననిపిస్తున్నది. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోరపరాయజంపాలైంది. 2018 ఎన్నికల్లో తొంభై ఏడువేలకుపైగా ఓట్లుసాధించి విజయదుందుభి మోగించినకాంగ్రెస్ పార్టీ ఈసారి అదే మునుగోడులో ఇరవైమూడువేల తొమ్మిది వందలకు పరిమితమై డిపాజిట్ గల్లంతయిందంటే ప్రజలకు ఎంత దూరమైపోతున్నదో అర్థం చేసుకోవచ్చు.మొన్న హుజూరాబాద్‌లో అదే పరిస్థితి.అది కాంగ్రెసు సీటుకాదని సర్ది చెప్పుకొన్నారు. కానీ అంతకు ముందు సాధారణఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఎన్ని? ఉప ఎన్నికల్లో వచ్చిన ఓట్లుఎన్నో పరిశీలిస్తే వారి మనసులకే అర్థమవుతుంది. మునుగోడు ఎన్నికలు అటు బిజెపి, ఇటు టిఆర్‌ఎస్ ప్రతిష్టాకరంగా తీసుకున్నాయి. ఎలాగైనా మును గోడు కైవసం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి, టిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పటిష్టమైన వ్యూహాన్నే రూపొందించారు. పద్నాలుగు మందిపైగా మంత్రులు, ఎనభై మందికి పైగా శాసన సభ్యులతోపాటు పార్టీ యంత్రాంగాన్ని మొత్తాన్ని మోహరించారు. మరొకపక్క నిరుపేద, రైతులకు,వృద్ధులకు చేయూతనిచ్చేవృద్ధాప్య పింఛన్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలతో పాటు ఇరవై నాలుగు గంటలు కరెంటు నిరంతరాయంగా అందివ్వడం లాంటి కార్యక్రమాలు ప్రకటించి అమలు చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటింటికి వెళ్లి టిఆర్‌ఎస్ కార్యకర్తలు, నేతలు ప్రజలను తమదైన శైలిలో అభ్యర్థించారు. కొన్ని పథకాలు అసంపూర్తిగా ఉన్నా కళ్లముందు కన్పిస్తున్నాయి.మొత్తం మీద టిఆర్‌ఎస్ శ్రేణులు చావోరేవో అన్నట్లుగా మునుగోడుయుద్ధంలో పనిచేశారు. బిజెపి ఆస్థాయిలో లేకపోయినా గట్టి ప్రయత్నమే చేసింది. ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు గ్రామగ్రామానికి తిరిగి ఓటర్లను కలుసుకుని వారిని ఆకర్షించేందుకు గంటలతరబడి వారితో గడిపారు. కేంద్రమంత్రులు,పార్లమెంటు సభ్యులు పార్టీ పెద్దలు కాలికి బలపం కట్టుకొని తిరిగారు.కాంగ్రెస్‌కు సంబంధించి ఆ స్థాయిలో ప్రయత్నం జరగలేదని చెప్పొచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి దాదాపు ఒంటరిపోరు చేశారనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు పిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు మరికొందరు నేతలు రోడ్‌షోలు,సభలు,కొన్ని సమావేశాల్లో ఆమెతోపాటుపాల్గొని ప్రసంగించినా కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక,అంగబలం లోటుకన్పించింది. గెలుపుకోసం కాంగ్రెస్‌వాదులంతా సమైక్యంగా త్రికరణశుద్ధిగా పనిచేయలేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా నల్గొండ జిల్లాలో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ఒక్క మాట

కీలకమైన ఈ తరుణంలో ముఖంచాటేసి విదేశీపర్యటనకు వెళ్లారు. ఇక పిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఉన్న కోపంతో కొందరు, టిఆర్‌ఎస్‌తో ఉన్న లోపాయికారి సంబంధాలతో మరికొందరు, వ్యక్తిగత అవసరాల కోసం ఇంకొందరు, ఇలా కాంగ్రెస్ నేతలు ఏదో ముఖం చూపించి ప్రచారంలో హాజరేసుకున్నారే తప్ప మనస్ఫూర్తిగా కాంగ్రెస్ అభ్యర్థికి చేయూతనివ్వలేదని చెప్పొచ్చు. ఇలాంటి కారణాలు ఎన్నో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేశాయి. కాంగ్రెస్‌కు ఓటువేస్తే గెలిచిన తర్వాత ఏదో కారణాన్ని చూపి ప్రత్యర్థిపార్టీలో కలిసిపోతారనే ప్రచారం పట్ల ప్రజల్లో నమ్మకం రానురాను పెరిగి పోతున్నది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పద్దెనిమిది స్థానాలు గెలుచుకోగా ప్రస్తుతం ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రమే కాంగ్రెస్‌పార్టీలో ఉన్న విషయాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. అందుకే అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. ఇది లోపించిన నాడు ఎన్నిమాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా, నిరుపయోగం. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేదికాదు. ఎంతో కాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పేమాటలు, చేసే పనులు, అన్నింటిని బేరీజు వేసుకున్నతర్వాతనే ఒకవ్యక్తిపై అభిప్రాయం ఏర్పడుతుంది.నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంతకష్టమో,అది పోగొట్టుకోవడం అంత సులభం. ఒక్కక్షణం చాలు. విశ్వసనీయత లేకపోతే సాక్షాత్తు భగవంతుడు దిగివచ్చి చెప్పినా నమ్మరనే విషయాన్ని చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు ఉన్నాయి. వ్యాసభారతంలో సాక్షాత్తు శ్రీకృష్ణభగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పాడు. కురుక్షేత్ర యుద్ధంఅనంతరం పాండవులకు రాజనీతి బోధించమని శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యున్ని కోరుతాడు. అవసాన దశలో ఉన్న తాను ఎలా చెప్పగలనని, మాట్లాడే శక్తి లేదని, అయినా తనకు అవేవీ గుర్తురావడం లేదని, తన అసక్తతను వ్యక్తంచేశారు.జ్ఞాపక శక్తితో పాటు సంపూర్ణ ఆరోగ్యం,అన్ని ఇస్తానని కృష్ణుడు కోరగా, అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చుకదా అని భీష్మాచార్యుడు బదులిచ్చాడు. కౌరవ,పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోనే అర్జునుడికి భగవద్గీతబోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవిత అనుభవంతో రాజ నీతిని వడబోసి చెబితే అది వారికి ఉపయోగపడుతుంది. భావితరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాటకోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు ఆజన్మంతా బ్రహ్మచారిగా, ఆదర్శజీవితం గడిపిన భీష్ముడిపై పాండవులకే కాదు, ఆ సామ్రాజ్యంలోని ప్రజలకు కూడా అపారమైన విశ్వాసం, నమ్మకం. ఆ కారణంగానే భీష్ముడితో రాజనీతిని శ్రీకృష్ణుడు చెప్పించాడు. ఇది విశ్వసనీయతకు ఉన్న ఉదాత్తత. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత తగ్గిపోతున్నది. కోల్పోయిన విశ్వసనీయతను తిరిగి సాధించేందుకు ప్రజల్లో అభిమానం పెంపొందించేందుకు ఇప్పుడిప్పుడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. ప్రజల ఆదరణ లభిస్తున్నది కూడా. చివరిగా ఒక్కమాట. కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే, మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ వర్గాలు కూడా కొందరినాయకుల చేష్టలతో, ప్రవర్తనలతో క్రమేపీ దూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు ఆలోచించాలి. తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడు ఎందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడం లేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది. ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద...అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయే రోజుల్లో జెండా పట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు. ●

# మానవ హక్కుల అమలు అంతంత మాత్రమే!

కనుక ఎల్లారెడ్డి

మానవ హక్కులు పేరులోనే మానవుడి పేరు జొప్పించడంతో వీటికి విశేష ప్రాధాన్యత ఏర్పడింది. ఇవి అందరికి ఉపయుక్తంగా ఉన్నాయి. కాబట్టి సార్వజనీనమైనవి. 1948లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కులను ప్రకటించింది. ఒక లక్ష్యంతో ఈ ప్రకటన ఐక్యరాజ్యసమితి చేసింది.విశ్వమంతా ఒకే కుటుంబం అనే భావన ప్రజల్లో బాగా నాటుకుపోయేటట్లు చేసింది. ఐక్యరాజ్యసమితి చొరవతోనే ఇవి విశ్వవ్యాప్తం అయ్యాయి. ఒక గుర్తింపువచ్చింది. వీటికి గొప్ప ఆశయాలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా రక్షణపొందే స్వేచ్ఛ, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం ప్రధానమైన ఆశయాలు. వ్యక్తులలో నిబిడీకృతమైన నైపుణ్యాలను వినియోగించుకునే స్వేచ్ఛ, ఆశయాలు బహు ఉత్తమంగా ఉన్నాయి. అయితే ఆచరణలో ఏవీ ఉండడం లేదు. ప్రతిచోట మానవ హక్కులకు అన్యాయమే జరుగుతోంది. మా హక్కు మాకు కావాలి అని నినదించడం చూస్తూనేఉన్నాం. ఇటీవల ఒకప్రైవేట్‌సంస్థ ఉద్యోగులను తొలగించడం దుమారం రేపింది.ఇది ఆ సంస్థలోనే కాదు నేడు చాలాసంస్థలలో ఉద్యోగులను తొలగించే ప్రక్రియ ఉంది.అలా తొలగించబడిన ఉద్యోగులకు తదుపరి ఎక్కడా ఉద్యోగంరాక, కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు.కొన్ని కుటుంబాలలో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఈవిధంగా జరగడం వారి హక్కును హరించడమే ఇక్కడ మానవ హక్కులుఎక్కడా? ఇది చూసే ఐక్యరాజ్యసమితి హక్కుల అధ్యక్షుడు వొల్కర్ టక్కర్ మానవ హక్కులు ఉద్యోగుల నైపుణ్యాలను గౌరవించడం ప్రధానం అని పేర్కొన్నారు.సంస్థ నుంచి ఉద్యోగులను తొలగించడం ద్వారా ఆయనస్పందిస్తూ ఉద్యోగులను తొలగించడంలో వారుఅభద్రతా భావంతో ఉంటారని, వారి కుటుంబాలు వీధినపడతాయని ఇది మంచి పద్ధతికాదని ఆసంస్థ నూతన యజమాని తెలియచేశారు. ఉద్యోగులను తొలగించాలి అనుకుంటే ముందుగా వారికి చెప్పి మీరు ఆరు నెలల్లోగా మరో ఉద్యోగం చూసుకోండి అని అప్పటి వరకు వారికి వచ్చే వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం కొన్ని సంస్థలు అవేమీ ఇవ్వడంలేదు.ఇది ఎక్కువగా ఎక్కడ ఉందంటే భారత్‌లో కొన్నిరాష్ట్రాలలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసేవారు ముఖ్యంగా బోధనాసంస్థలలో పనిచేసేవారు తమ హక్కులను కోల్పోతున్నారు.ఇక్కడ యాజమాన్యం వారిహక్కులు అణగద్రొక్కడం శోచనీయం.సదరు ఉద్యోగినెలలో మధ్యలో కొన్ని కారణాలవల్ల డ్రాప్ అయితే అంతవరకు అతనికి రావాల్సిన బకాయిలు చెల్లించాలి. ఇవేమీ సంస్థలు చేయడంలేదు. అంతవరకు అతను చేసిన శ్రమ అంతా నిరుపయోగం. ఏమైనా ప్రశ్నిస్తే వారు మధ్యలో వెళ్లారు మాకు, మాసంస్థకు నష్టంఅని యాజమాన్యం చెప్పడం, దానికి కొందరు ఉద్యోగులు ఎదురుతిరగడం,కొందరు మౌనంగా ఉంటున్నారు.ఇంకా కొన్నిసంస్థలలో ఉద్యోగి ఉండగానే అతనిస్థానంలో మరొకరిని చేర్చుకోవడం చూస్తే ఇక మానవ హక్కులు ఎక్కడ సమర్థవంతంగా పనిచేస్తున్నాయి? అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఉద్యోగి తనంతట తానే తొలగిపోతే అతను పనిచేసిన దానికి వేతనం ఇవ్వాలి. తదనంతరం సంస్థ వారిస్థానంలో మరొకరిని నియమించుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తైతే కంపెనీ పని భారం తగ్గించుకోవాలని, లేక పొదుపు చర్యలు తీసుకోవాలని తలంచినప్పుడు కొన్ని ప్రముఖసంస్థలు ఉద్యోగులను తొలగించడం వారి హక్కులను కాలరాయడమే ఈ వివక్షతొలగాలి.అందుకే సంస్థలలో తప్పుడుప్రచారం ఉండకూడదని టర్క్ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి హక్కును గౌరవించాలి.ఉద్యోగిని గౌరవప్రదంగా చూసుకోవాలి.ఉద్యోగులేసంస్థలకు మూలస్తంభం వంటివారు. ఊపిరి వారే, ఉద్యోగులే లేకపోతే సంస్థలు ఆగిపోతాయి. ●

# ఉద్యోగ సంఘ నేతలు విమర్శలకు అతీతులా?

డాక్టర్ కోలావాలం రామ్ కిశోర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే 1956లో, ఆ తర్వాత కూడా తెలంగాణ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. వారు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఏర్పాటును ఎంతమాత్రం అంగీకరించలేదు. వారి అనుమానాలు, అపోహాలు, భయాలను ఖాతరు చేయకుండానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. పెద్దమనుషుల ఒప్పందం నియమాలు,హామీలను లక్ష్యపెట్టలేదు. ఆంధ్రపాలకులు తెలంగాణ ఉద్యోగులకూ అనేక ఇబ్బందులు కలిగించారు. చివరకు వారి ప్రోద్బలంతోనే 1969 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా పోరాటం ప్రారంభమైంది. ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యోగులు పోలీసుల లాఠీదెబ్బలు, జైళ్లలో నిర్బంధాలుఎదుర్కొన్నారు. వారి వీరోచిత పోరాటంతోనే తెలంగాణలో అన్నివర్గాల ప్రజలనూ,రాజకీయ పార్టీలనూ, నాయకులనూ ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమబాట పట్టించారు.2001లో కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు సబ్బండ వర్గాలను కలుపుకొని రాస్తారోకోలు, రైలురోకోలు సాగర హారం, వంటావార్పు, ధర్నాలు, మిలియన్ మార్చ్ ఒకటి కాదు అనేక వినూత్న పోరాట విధానాలను చేపట్టారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు మిగతా అన్నివర్గాల వారి తోడ్పాటుతో రాష్ట్ర సాధనాకృషి ఫలించింది. ఈ సందర్భంగా యన్.జి.ఓల పాత్ర మరువలేనిది. 1956 మొదలు నేటి వరకు ఉద్యోగ సంఘ నాయకులు ఆయా ప్రభుత్వాలతో సంప్రదించి అనేక ఉద్యమరూపాలలో పోరాడి అనేక ఘనవిజయాలు సాధించిన మాట నిజం. ఆ పోరాటాలు ఉద్యోగుల ఉద్యమ చరిత్రలో నిలిచిన మాట కూడా నిజం. అయితే బిజెపి రాష్ట్ర నాయకుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యోగుల గురించి కాదు. కొందరి ఉద్యోగ సంఘ నాయకుల ప్రవర్తన గురించి మాత్రమే. మునుగోడు యన్.జి.ఓ కార్యాలయంలో టి.ఆర్.ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌కు అనుకూలంగా యన్.జి.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మామెండ్ల రాజేందర్ సమక్షంలో జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవణకుమార్ బహిరంగ మద్దతు తెలిపి రాజకీయ ప్రసంగం చేయడం అభ్యంతకరం. ఉద్యోగ సంఘ నాయకులకు రాజకీయ ప్రసంగాలు దేనికి?అంత ఉత్సాహం ఉంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి టి.ఆర్.యస్‌పార్టీ తరపున ప్రచారం చేస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. తెలంగాణ యన్.జి.ఓ నాయకులు ప్రభుత్వానికి సంప్రదింపుల ద్వారా నివేదికలు సమర్పించి తమ న్యాయమైన డిమాండ్‌లు సాధించాలి.అవసరమైతే వివిధ పోరాటాల మార్గాల ద్వారా దశలవారీగా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలి. అంతేకానీ తమ సొంత ట్రాన్సఫర్లు, తమ అనుచరుల అక్రమ ప్రమోషన్లు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం తమ వ్యక్తిత్వాన్ని, సాటి ఉద్యోగుల ప్రయోజనాలకు గండి కొట్టరాదు. ముఖ్యంగా తెలంగాణ యన్.జి.ఓ సంఘ నాయకులు ఈ సమస్యలు పరిష్కారించలేదని ఉద్యోగులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. అవి ఏమిటంటే ఒకటో తేదీన జీతం రావడం లేదు. 317 జి.ఓతో భార్యా భర్తలను విడగొట్టారు. వారి సమస్యలు పట్టించుకోలేదు.బదలీలు, పదోన్నతులు రావటం లేదు. పండితు



లు, పిఈటిల హామీలు నెరవేర్చడం లేదు. ఉద్యోగులకు అనేక సమస్యలున్నా పట్టించుకోకుండా ప్రభుత్వంతో యూనియన్ నాయకులు రాసుకపూసుకు తిరుగుతూ, తమతమ అనుచరుల ప్రయోజనాల కొరకే కృషిచేస్తున్న టిజిఒ,టిఎన్జీఓ ఉద్యోగ సంఘాల నాయకులు చిన్న చిన్న విమర్శలకే అసహనం ప్రదర్శించడం చూస్తుంటే నవ్వొస్తుంది. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో డిఏ ఇవ్వకున్నా ఇచ్చినట్టు, ఉద్యోగుల కోర్కెలన్నీ సి.యం అంగీకరించినట్టు ప్రకటించడాన్ని ఏమనాలి? రాష్ట్రం డి.ఏ.లు ప్రకటించకపోయినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? ఉద్యోగుల సరెండర్ లీవులు, ఇతర సప్లిమెంటరీ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్ పెట్టినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఎలా ఉపేక్షించాలి? ఒకే స్థానంలో నాలుగైదేళ్లుగా పనిచేయుస్తూ బదలీలు జరపకుండా ఇబ్బందులు పెడుతున్నా స్పందించని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? 10వ తారీఖు వరకూ జీతాలు రాకపోయినా చీటికిమాటికి వెళ్లి ప్రతీదానికి ఒకరోజు వేతనం విరాళంగా ప్రకటించే నాయక గణాన్ని ఏమనాలి? పీఆర్సీని మూడేళ్లు ఆలస్యం చేసి మొత్తం ఐ.ఆర్.సి.ని తీసేస్తే, ఒక సంవత్సరం ఆరియర్స్ ఇవ్వకుండా, ఇచ్చే ఆరియర్స్‌ని కూడా 12 విడతలుగా ఇచ్చి, పిఆర్సీ అనామలిస్ గురించి చర్చించని వారని ఏమనాలి? భార్యాభర్తలను ఒకే దగ్గర పనిచేసేటట్లు చూస్తామని ఇచ్చిన హామీపై అమలుకై ప్రశ్నించని వారిని ఏమనాలి? 317 జి.ఓను ఆదరాబాదరగా రూపొందించడం, అమలులో ఉద్యోగ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాకుండా, హడావిడిగా అమలు చేస్తుంటే పట్టించుకోకుండా ఏమీ చేయలేక, ఉద్యోగుల మరణాలకు, ఆవేదనకు కారణమైన నాయకులను ఏమనాలి? నేటికీ 317 జి.ఓ అమలు పూర్తి కానేలేదు. ఆర్టీసీ ఉద్యోగులు తమఉద్యోగాలు పణంగా పెట్టి, ఆత్మహత్యలు చేసుకున్నా సాటి ఉద్యోగులకు నైతిక మద్దతు తెలపని వారినేమనాలి? విఆర్వో లాంటి రెవెన్యూ ఉద్యోగులను తీసేసివారిని వేరే డిపార్ట్‌మెంట్లకు విసిరేసినా పట్టించుకోని,చర్చించడానికి ఆలోచన చేయని వారిని ఏమనాలి?రిటైర్డ్ ఉద్యోగులకు దక్కాల్సిన ప్రయోజనాలను, బెనిఫిట్స్‌ను, అరియర్సును నెలలు నెలలుగా ఇవ్వకపోయినా పరిష్కరించకపోయే వారిని ఏమనాలి?ఉద్యోగుల పని ప్రదేశాలలో సరైన వసతులు, సదుపాయాలు లేకపోయినా ప్రశ్నించని వారినేమనాలి? మెడికల్ రీయింబర్స్‌మెంట్లు క్లెయిమ్స్, ట్రీట్మెంట్స్, కాంపన్సేషన్ విషయాలలో ఎన్నో సమస్యలున్నా పరిష్కరించలేని వారినేమనాలి? ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి. ఉద్యోగులు మాత్రం ప్రభుత్వ అవసరాలకు తగ్గట్టు వారివిధులు నిర్వర్తిస్తారు.అసలు సంఘాలు ఉన్నదే సభ్యుల సమస్యల పరిష్కారం కోసం. అయితే ఇప్పటివరకు ఎన్ని సమస్యలు పరిష్కరించారు? శ్వేత పత్రం విడుదల చేసి రాజకీయ నాయకుల కామెంట్స్ మీద స్పందించండి! రాజకీయ పార్టీల నాయకుల వలే ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడటమేమిటి? ప్రభుత్వానికి, అధికార పార్టీకి గుడ్డిగా మద్దతు తెలుపుతూ, ఎన్నికల సమయంలో అధికార పార్టీ తరపున ఆత్మీయసమ్మేళనాలను జరిపేటమేమిటి?భుజాలు తడుముకోవడంమాని, ఉద్యోగుల,పెన్షనర్ల బాగు కోసం ఆలోచన చేసి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం మంచిది. పైగా సర్వీసు రూల్స్ జి.ఓ.ఎమ్ఎస్.నెం.77, జి.ఎ.ఎస్‌సి నెం.19(1) ప్రకారం నేరంకూడా. ఉద్యోగులు రాజకీయ పార్టీలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిఉండరాదు. రాజకీయ పార్టీలలోసభ్యత్వం స్వీకరించరాదు.ఎన్నికలలో ప్రచారం చేయరాదు. ఈ విషయాలు ఎన్.జి.ఓ నాయకులకు తెలియదనుకోవాలా? ●

PM GatiShakti National Master Plan for Multi-Modal Connectivity | Ministry of Road Transport & Highways Government of India | Azadi Ka Amrit Mahotsav




"ఉత్తమమైన రవాణా, అనుసంధానం, ఉత్పాదకత, స్థిరత్వం మరియు భద్రత కొరకు భవిష్యత్ తరం మౌలిక సదుపాయాల కల్పన కొరకు మా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నది."

**నరేంద్ర మోది, ప్రధానమంత్రి**

# రూ. 2,300 కోట్ల పెట్టుబడితో 3 జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంఖుస్థాపన

**'మెదక్-సిద్దిపేట-ఎల్కతుర్తి' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ**

(NH-765DG I పొడవు : 134 కి.మీ I వ్యయం: ₹ 1461 కోట్లు)

**'బోధన్-బాసర-భైంసా' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ**

(NH-161BB I పొడవు : 56 కి.మీ. I వ్యయం: ₹ 644 కోట్లు)

**'సిరొంచ - మహదేవ్‌పూర్' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ**

(NH-353C I పొడవు : 17 కి.మీ. I వ్యయం: ₹ 163 కోట్లు)

- 2014 నుండి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు రెండింతలు పెరిగింది.
- ప్రధాన మంత్రి ప్రస్తుత చొరవ, దీర్ఘ దృష్టితో తెలంగాణకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో మరింత మెరుగు పరుచుట.
- తెలంగాణ అభివృద్ధికి రూ. 6500 కోట్ల వ్యయంతో ఎకనామిక్ కారిడార్‌ల నిర్మాణం.
- హైదరాబాద్ చుట్టు 350 కి.మీ. పొడవైన రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణంతో అనుసంధానం.
- హైదరాబాద్ నగరంలో రూ.3821 కోట్లతో ఫ్లైఓవర్లు & ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం.
- 207 కి.మీ. పొడవైన ఆధునిక జాతీయ రహదారుల నిర్మాణంతో తెలంగాణ అభివృద్ధి కోసం భారత ప్రభుత్వ ప్రయత్నాలు మరింత వేగవంతం.
- తెలంగాణలోని వ్యవసాయ, వస్త్ర మరియు పాల ఉత్పత్తి ప్రాంతాలకు మెరుగైన జాతీయ రహదారులతో అనుసంధానికి 3 ప్రాజెక్టులతో నిర్ధారణ.
- హైదారాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడర్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానించే ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు.
- తెలంగాణ మరియు మహారాష్ట్ర మధ్య అంతర్రాష్ట్ర కనెక్టివిటీని బలోపేతం చేయడం.
- బొగ్గు గనులు మరియు థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంతాలకు సులువైన మార్గం లభ్యం.
- బలమైన జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా మేడారంలోని ప్రసిద్ధ గిరిజన పుణ్యక్షేత్రం (సమ్మక్క-సారక్క) మరియు బాసరలోని సరస్వతి ఆలయానికి త్వరగా చేరుకోవడానికి మెరుగైన సౌకర్యం.

## శ్రీ నరేంద్ర మోదీ

**ప్రధాన మంత్రి**

వారి అమృత హస్తాల మీదుగా

అధ్యక్షత వహించువారు

**డా. తమిళసై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రివర్యులు

**శ్రీ వేంకటేశ్ నేత బోర్లకుంట**
పార్లమెంటు సభ్యుడు

**శ్రీ బండి సంజయ్ కుమార్**
పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ)

**శ్రీ కోరుకంటి చందర్**
శాసన సభ సభ్యుడు

**12 నవంబర్, 2022 (శనివారం) మధ్యాహ్నం 2.30 గం॥లకు**
**NTPC, రామగుండం నందు, తెలంగాణ**

**DD న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారంలో చేరండి**

12-11Pg6exHMNWJQE:Layout 1 11/12/22 12:53 AM Page 1



# జనాభా ప్రాతిపదికన దేశంలో బిసి రిజర్వేషన్లు పెంచాలి

## - బిసిలకు పెద్ద పీట వేస్తున్న ఘనత సిఎం జగన్‌దే

## - రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



ఆర్ కృష్ణయ్యను సన్మానిస్తున్న బిసి సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ

**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** జనాభా ప్రతిపాదికన దేశంలో బిసి రిజర్వేషన్లను పెంచాలని రాజ్య సభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అనంతపురం నగరానికి విచ్చేసిన ఆయన అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిలకు రాజ్యాధికారం కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాజ్యాంగ బద్ద పదవులతోపాటు నామినేటెడ్ పదవుల్లో సైతం రిజర్వేషన్లను కల్పిస్తున్న ఘనతను సాధిస్తున్నారన్నారు. బిసిల అభివృద్ధి బాటలో పయనించాలంటే విద్యతోపాటు రాజకీయంగాకూడా రాణించాలని అప్పుడే చైతన్యవంతులైన బిసి సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బిసిలను గతంలో పాలించిన నేతలు ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్పా వారికి సరైన ప్రాధాన్యతను కల్పించలేక పోయారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుండటంతోపాటు అన్ని కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వాటికి పాలక వర్గాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. బిసిలు ఓటర్లు మాత్రమే కాదని, లీడర్లుకావాలన్న లక్ష్యంతో సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు జడ్పి చైర్మన్లు, మేయర్లు వంటి పదవులలో సముచితస్థానం కల్పించి నాయకత్వ బాధ్యతలను అప్పగించారన్నారు. రాజకీయంగా వాటా ఇవ్వడంతోపాటు బడ్జెట్‌లో కూడా వాటాకల్పించి బిసిలకు అండగానిలుస్తున్నారనికొనియాడారు. 49 సంవత్సరాల పాటు బిసి సమస్యలపై తన పోరాట ప్రస్తానంలో ఎందరో ముఖ్యమంత్రులనుచూశానని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి తొలిసారిగా చూస్తున్నాన్నారు. బిసి బిల్లు పార్లమెంట్‌లోప్రవేశ పెట్టి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. బిసిల అభ్యున్నతి కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని బిసిలు ఎవరూ వారి మాటలను నమ్మవద్దని సూచించారు. బిసిలకు అన్నింటిలో సమాన హక్కులు కల్పించిన వైఎస్‌ఆర్ కా ంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. అంతకు మునుపు కనకదాసు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అంతకు మునుపు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్ నివాసానికిఆయన విచ్చేసి తేనేటి విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిసి కులాల జేఏసి రాష్ట్ర కన్వినర్ రమేష్‌గౌడ్, నాయకులు జోగి రాజేంద్ర, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు కొత్తపద్ధతుల్లో బోధనకు సన్నద్ధం కావాలి



## తిరుపతి పద్మావతి వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ హరిచందన్

**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి బోధన, వర్చువల్ లర్నింగ్, ఉపన్యాసాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల మధ్య విజ్ఞానాన్ని పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గవర్నర్,తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపు నిచ్చారు. అధ్యాపకులు కొత్తపద్ధతుల్లో బోధనకు సన్నద్ధం కావాలని అన్నారు. భారతీయ ఉన్నత విద్యాసంస్థలలో తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 24వ స్థానంలో నిలవడం, 2021-22 ఫార్మశీ విభాగంలో 42వ ర్యాంకు సాధించడం సంతోషమన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 19,20వ స్నాతకోత్సవం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ వేడుకకు కులపతి హోదాలో గవర్నర్ హరిచందన్ పాల్గొన్నారు. ఈ విశ్వవిద్యాలయం విద్యార్థినులను దేశ నిర్మాణ కర్తలుగా శిక్షణ ఇవ్వాలనే స్థాపించిన లక్ష్యాన్ని సాధించి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునే విధంగా ఉందని అన్నారు. ఎన్ఈపి 2020 విద్యార్థులలో సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి, వంద శాతం బాలికలు పాఠశాలల్లో నమోదుకు అవకాశం వంటి చట్టాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే ఈ విశ్వవిద్యాలయం నుండి 6వేలమందికిపైగా విద్యనభ్యసించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థాయిల్లో ఉన్నారనడానికి గర్వకారణంగా ఉందని గవర్నర్ అన్నారు. డిగ్రీ పట్టాలు అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.జమున,రిజిస్ట్రార్ ఆచార్య మమత చేతుల మీదుగా కూచిపూడి కళాకారిణి డాక్టర్ పద్మజారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఇంకా 71మందికి పిహెచ్‌డిలు,ముగ్గురు ఎంఫిల్, 1902మంది వివిధ కోర్సుల్లో పట్టాలు అందుకున్నారు. వీరిలో అత్యున్నత ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బంగారు పతకాలు, బుక్‌ప్రైజ్‌లు, నగదు అవార్డులను 108మందికి అందజేశారు. కాగా బిఇడి విద్యావిభాగంలో ప్రతిభ కనబరచిన అంధ విద్యార్థిని కె.హేమలతకు బంగారుపతకం గవర్నర్ హరిచందన్ ప్రదానం చేసి ప్రత్యేకంగా అభినందించారు.



## ఏడుకొండలవాడా.. ఎప్పటికి నీ దర్శనం

### - జోరువానలోనూ తగ్గని భక్తులు

**తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం.. వరుసగా రెండవశని,ఆదివారాలు సెలవులు రావడంతో శుక్రవారం ఉదయానికే కలియుగవైకుంఠం తిరుమల భక్తులతో పోటెత్తింది. గత రెండు రోజులుగా సాధారణంగా ఉన్న భక్తులు శుక్రవారం ఉదయానికి అనూహ్యంగా పెరిగారు. కొండపై వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతోంది. సమయ నిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఐదు గంటల సమయం పడుతోంది. భక్తులకు టిటిడి అధికారులు సకల సౌకర్యాలు కల్పించినా కొండపై కురుస్తున్న జోరు వర్షంతో చలిగాలిపెరిగింది. సాయంత్రానికి సర్వ దర్శనంలో 50వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు. కంపార్టు మెంట్లలో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

## విద్యలో సైద్ధాంతిక నిర్మాణంతోనే సమాజం అభివృద్ధి

### - ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు11,** ప్రభాతవార్త: దేశంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చిన భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌ను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. నేటి విద్యావ్యవస్థ తరగతి గదినుంచి సమాజంలోకి వెళ్ళినప్పుడు విద్యకు పరమార్థం ఉంటుందన్నారు. అటువంటి మార్పులు తీసుకువస్తేనే మౌలానా ఆజాద్‌కు నిజమైన నివాళి అర్పించినట్లైతుందని పేర్కొన్నారు. విద్యలో సైద్ధాంతిక నిర్మాణం జరగాలని సూచించారు. విద్యాద్వారానే సమాజంలో మార్పు వస్తుందని వివరించారు. దేశంలో ఉన్న గొప్ప సంఘసంస్కర్తలు ఎన్నో సంస్కరణలు చేశారని కొనియాడారు. వాటిని ముందుకు తీసుకెళ్ళాలంటే ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే మైనారిటీస్ సంక్షేమానికి కృషిచేయాలన్నారు. సామాజికంగా వారిని అబివృద్ధిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యావిభాగం ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ దినోత్సవంలు జరిగాయి. ఈ వేడుకలకు విభాగాధిపతి ఆచార్య పి.బ్రహ్మాజీరావు అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న విజయవాడలోని ఇగ్నో రీజనల్ డైరెక్టర్ ఆచార్య కె.సుమలత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రవేశపెట్టిన నిర్భంద విద్య, బాలికా విద్యా, మౌలిక విద్యా విధానాలు సమాజానికి. విద్యార్థుల అభ్యున్నతికి ఎలా దోహపడ్డాయో వివరించారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విద్యా విధానంలో మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భారత్ విద్యారంగంలో ఇరత దేశాలకు విశ్వగురువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.





ఈ వేడుకల్లో ఆర్ట్స్ కళాశాల డీన్ డా॥ఎం.ఎస్తేరు సునీల, బిఓఎస్ చైర్మన్ డాక్టర్ జె.ఆర్.ప్రియ దర్శిని, డా॥ సరోజ, డా॥టి.విమల, అధ్యాపకులు డా॥ ఎం. వసంతరావు, డా॥సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత

### రూ.450 కోట్లతో 10 వేల మందికి లబ్ది కల్గేలా ప్రణాళిక- రాయలసీమ జిల్లాల్లో చిత్తూరు జిల్లా అగ్రస్థానం - చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం - రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి

**చిత్తూరు, నవంబర్ 11** ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2025ను ఆమోదించిందని, దీని ద్వారా ప్రతి జిల్లాలో సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నామని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. చిత్తూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 2020-25 సంవత్సరాలకు గాను 450 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల మందికి లబ్ధి చేకూర్చేవిధంగా ఈ పథకం రూపొందించడం జరిగిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 835 మందికి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు 64 మందికి రుణాలు మంజూరు చేయగా రాయలసీమ జిల్లాల్లో చిత్తూరు జిల్లా ఈ పథకంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2025లో భాగంగా మొదటి దశలో ప్రతి జిల్లాలో ప్రధానంగా పండిస్తున్న పంటలకు సంబంధించి 10 పెద్ద సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధ పరిశ్రమల క్రమబద్దీకరణ పథకం ద్వారా క్వాలిటీ సర్టిఫికేషన్, ప్రొడ్యూస్ సర్టిఫికేషన్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, వర్కింగ్ క్యాపిటల్, మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అక్కడక్కడ ప్రస్తుతం అనధికారికంగా నిర్వహిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అధికారికంగా నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే ప్రతి జిల్లాకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా హార్టికల్చర్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయంలో 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములుగా వుంటాయన్నారు. అలాగే ఈ పథకం కింద ఆహార శుద్ధి సంబంధిత వ్యాపారాలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలకు విత్తనం, మూలధనం నిమిత్తం 40 వేల రూపాయలు గ్రాంట్ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణలు సైతం పొంది యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. యూనిట్‌ల ఏర్పాటుకు అవసరమైన డిపిఆర్‌లను సిద్ధం చేసుకోవడానికి ఫుడ్ ప్రాసెసింగ్ డిపార్ట్‌మెంట్ సిద్ధంగా వుంటుందన్నారు. రానున్న రోజుల్లో ఎంఎస్ఎంఇ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకొనే అవకాశం వుంటుందన్నారు. దీని ద్వారా రైతులకు ఆదాయం లభిస్తుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. జిల్లాలో ప్రస్తుతం తేనె ప్రాసెసింగ్ యూనిట్‌లో ప్రతి నెలా 500 నుండి 700 కిలోలను ప్రాసెసింగ్ చేసి ప్రైవేటు కంపెనీల ద్వారా మార్కెటింగ్ చేస్తున్నామన్నారు. ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. దీని ద్వారా రైతులు తాము పండించిన పంటలకు ఎక్కువ శాతం మార్కెటింగ్ చేసుకొనే అవకాశం లభిస్తుందన్నారు. చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు ఎక్కువగా వున్నాయని దీనిని సద్వినియోగం చేసుకొంటే జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు.

# పార్టీ జెండాలు, బ్యానర్ల తొలగింపుపై సోమువీర్రాజు ఫైర్

## జివిఎంసి అధికారుల తీరుపై అసహనం

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అధినేత సోమువీర్రాజుకు కోపం వచ్చింది. అంతే నడిరోడ్డుపై జీవీఎంసీ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అందుకు కారణం లేకపోలేదు. శనివారం, ఆదివారాల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. దీనికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీగా జనసమీకరణకు వైసీపీ, బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని అమలు పరుస్తున్నాయి. కాగా ప్రధాని పర్యటన నేపథ్యంలో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. అన్ని జంక్షన్లు లైటింగ్‌తో శోభను సంతరించుకున్నాయి. ప్రధాని సభ సక్సెస్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు వైసీపీ, బీజేపీ పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రధాన కూడళ్ళలో బీజేపీ జెండాలు, బ్యానర్లు, వాల్‌పోస్టర్లతో నగర బీజేపీ ముంచెత్తింది.



దీంతో అధికార పార్టీ వైసీపీ జీవీఎంసీ అధికారులను రంగంలోకి దింపి బీజేపీ జెండాలను, బ్యానర్లు, వాల్ పోస్టర్లను తొలగించేందుకు శనివారం సాయంత్రం రంగంలోకి దిగి సిరిపురం జంక్షన్ సర్కిల్‌లో బీజేపీ జెండాలను తొలగింస్తోంది. ఈ సమాచారం అందుకున్న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సోమువీర్రాజు హుటాహుటిన సిరిపురం చేరుకుని జెండాలను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఒక దశలో అధికారులపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. జాతీయ పార్టీ జెండాలను ఎలా తొలగిస్తారంటూ మండిపడ్డారు.

తాము ముందుగా కమిషనర్‌తో మాట్లాడిన తరువాతనే జెండాలను ఏర్పాటు చేశామని ఇప్పుడెలా తొలగిస్తారంటూ నిలదీశారు.

జీవీఎంసీ వాహనంలోని పార్టీ జెండాలు, బ్యానర్లను తానే స్వయంగా కిందకు లాగి సర్కిల్‌లో అలంకరించమని పార్టీ క్యాడర్‌ను ఆదేశించారు.

# ఢిల్లీ లిక్కరు స్కామ్‌లో సిఎం జగన్‌కు ముడుపులు అందాయి: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర సమితి కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ తీవ్ర ఆరోపణలు చేసారు.ఎంపీ విజయసాయిరెడ్డి అత్యంత సమీప బంధువు శరత్ చంద్రారెడ్డికి ఈ స్కామ్‌లో 30శాతంపైగా భాగసా వ్యమ్యం ఉన్నట్లు విచారాణాధికారులు ప్రకటించారన్నారు.శుక్రవారం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ శరత్‌చంద్రారెడ్డి నుంచి జగన్‌కు భారీగా ముడుపులు అందాయన్నారు.రూ.9వేల కోట్లుకు పైగా ముడుపులు జగన్ తీసుకున్నట్లు అభియోగాలున్నాయన్నారు.ఇవన్ని ఏపీ సీఐడీకి కన్పించలేదా ? అని ప్రశ్నించారు,కేసుల నుంచి,ఇతర అభియోగాలనుంచి బయటపడేందుకు సీఎం జగన్ నానా తంటాలు పడుతున్నారన్నారు.ఏపీకి ప్రత్యేక హోదా,విశాఖ స్టీల్



ప్లాంటును ప్రైవేటీకరణ చర్యలకు సంబంధించి కేంద్రాన్ని నిలదీయాల్సిన సీఎం జగన్ ప్రధాని మోడీ ముందు తలలు వంచుతున్నారన్నారు,విశాఖలో స్టీల్ ప్లాంట్ కార్మికులకు అరెస్ట్ చేయడం దారుణమన్నారు.ప్రజా సంఘాల నేతలను గృహ నిర్భందం చేసారని మండిపడ్డారు.ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని మోడీని జగన్ డిమాండ్ చేయాలన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోడీతో ప్రకటన చేయించాలన్నారు.సీఎం జగన్ అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు కాలం చెల్లనున్నదన్నారు.ప్రజలు తమ హక్కులపై ఉద్యమించే హక్కులను కాలరాయడం సరికాదన్నారు.

# కడియద్ద బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటం, ముగ్గురు మృతి, ఒకరికి గాయాలు

**తాడేపల్లిగూడెం,నవంబర్11,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో బాణసంచా తయారీ కర్మాగారంలో గురువారం రాత్రి సంభవించిన భారీ విస్ఫోటనంలో ముగ్గురు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భూకంపం వచ్చినంత తీవ్రస్థాయిలో జరిగిన ఈ విస్ఫోటనానికి కారణాలు ఏమిటి? అసలు కారకులెవరు? అనేది చర్చనీయాంశమయింది. గురువారం రాత్రి ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి, డిఐజి, ఎస్.పి. తదితర జిల్లా ఉన్నతాధికారులు రాత్రికి రాత్రే హుటాహుటిన సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలు పర్యవేక్షించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తక్షణమే సమాచారాన్ని ముఖ్యమంత్రికి అందించడంతో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియోను కూడా ప్రకటించారు. ఈ భారీ విస్ఫోటనంతో బాణసంచా తయారీ కర్మాగారంలో పని చేస్తున్న వారిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మరణించారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి చికిత్స పొందుతున్నారు. పేలుడు ధాటికి ఆ ప్రాంతంలో ఉన్న కొబ్బరిచెట్టు, సిమెంటు ఇటుకలు, రేకులు వంటివి ఎగిరిపడ్డాయి. అలాగే మృతుల అవయవాలు తెగిపడి మాంసం ముద్దల్లా చెల్లాచెదురుగా పడ్డాయి. శుక్రవారం ఫోరెన్సిక్ నిపుణులు వచ్చి సంఘటనా స్థలంలో నమూనాలు సేకరించారు. అయితే ఈ ఘోర ప్రమాదారిని కారణాలు ఏమిటనేదానిపై చర్చ జరుగుతోంది. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15 కేజీలకు మించి ఈ బాణసంచా తయారీ కేంద్రంలో నిల్వ ఉంచకూడదు. తయారైన సరుకు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లిపోయినా ముడి సరుకు 15 కేజీలు మాత్రమే ఉండాలి. తయారైన సరుకు అయినా, తయారీకి ఉపయోగించే ముడి సరుకు అయినా 15 కేజీల లోపు మాత్రమే ఉండాలి. కాని ఇక్కడ భారీ మొత్తంలో క్వింటాళ్ల కొలదీ తయారైన సరుకుతో పాటు ముడి సరుకు కూడా అక్రమంగా నిల్వ చేసినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ప్రమాదం జరగగానే ఆ నిల్వలు పేలడంతో భారీ శబ్దాలతో పాటు మంటలు ఎగిసిపడ్డాయని, అలాగే పేలుడు ధాటికి మృతుల శరీరం తునాతునకలై అవయవాలు తెగిపడ్డాయని భావిస్తున్నారు. దీంతోపాటు సంఘటన స్థలంలో ఉన్న కొబ్బరి చెట్లు, రేకులు,



సిమెంటు ఇటుకలు వంటివి కూడా ఎగిరిపడ్డాయి. అంతే కాకుండా కడియద్ద గ్రామంతో పాటు తాడేపల్లిగూడెం పట్టణంలో సైతం ఈ పేలుడు శబ్దానికి భూకంపం వచ్చినంత తీవ్రత కనిపించింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వారు ఇక్కడ పని చేస్తున్నారు. అనుమతికి మించి భారీ మొత్తంలో బాణసంచాతో పాటు ముడి సరుకు నిల్వ చేసినా సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం ప్రమాదానికి కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం నిద్రపోవడంతోనే ఇంత భారీ విస్ఫోటనంతో పాటు ముగ్గురు ప్రాణాలు పోవడానికి కారణమని ఆరోపిస్తున్నారు. బాణసంచా తయారీకి, బాణసంచా విక్రయాలకు గత కొన్ని దశాబ్దాలుగా జిల్లాలో తాడేపల్లిగూడెం ప్రధాన కేంద్రంగా విరాజిల్లుతోంది. అటువంటి ఈ ప్రాంతంలో సంభవించిన కడియద్ద విస్ఫోటనంతో బాణసంచా తయారీదారులు, వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. కడియద్ద ప్రమాదంతో ఇప్పటికే తయారీదారులు, వ్యాపారులు సరుకును రహస్య ప్రదేశాలకు తరలించి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కడియద్ద విస్ఫోటనంతో అయినా అధికార యంత్రాంగం కళ్లు తెరచి తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో బాణసంచా తయారీ కేంద్రాలు, వ్యాపారుల నిల్వ కేంద్రాలపై తనిఖీలు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పెనమలూరు తహసీల్దార్ బద్రు తమ్ముడు చంటి ఇంట్లో ఎసిబి సోదాలు

**ఎ కొండూరు, నవంబరు 11, ప్రభాతువార్త'** కృష్ణాజిల్లా పెనమలూరు మండల తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న గుగులోతు బద్రు నాయక్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నాడనే ఫిర్యాదు మేరకు విజయవాడ ఎసిబి రేంజ్ డిఎస్‌పి ఆదేశాల మేరకు ఎసిబి సిఐ నాగరాజు, సిబ్బంది ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండా గ్రామాంలో బద్రు నాయక్ తమ్ముడు గుగులోతు చంటి ఇంట్లో శుక్రవారం ఉదయం సోదాలు నిర్వహించారు. ఈ సోదాలో తహశిల్దార్ బద్రునాయక్ అతని భార్య, తల్లి, బ్రదర్ పేరున ముఖ్యమైన విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లను గుర్తించినట్లు ఈ ఒరిజినల్ డాక్యుమెంట్లకు సంబంధించి బద్రు తమ్ముడు చంటి ఇంట్లో సోదాల్లో రూ.30లక్షల విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లను సీజ్ చేసినట్లు సిఐ నాగరాజు తెలిపారు. నగదు, బంగారం లభించలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు సిఐ నాగరాజు బదులిచ్చారు. ఇంకా పెనమలూరు, తహశీల్దార్ అత్తమామలకు చెందిన మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలోని ఇళ్లతోపాటు 7 చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎసిబి రేంజ్ ఆఫీస్‌లో బద్రునాయక్‌పై కేసు నమోదయినట్లు ఆ కేసుకు సంబంధించి సెర్చ్ వారెంట్‌లతో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు. ఈ కుమ్మరికుంట్ల తండా గ్రామంలో బద్రునాయక్ తమ్ముడు చంటి ఇంట్లోనే రూ.30లక్షల విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లు స్వాధీనపర్చుకోవడం గమనార్హం. ఈ తహసీల్దార్ బద్రునాయక్ ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో 2005కు ముందు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై నందివాడ మండలానికి వెళ్లారు. ఒక సామాన్య గిరిజన కుటుంబంతో పుట్టి చదువుకుని ఉద్యోగం సంపాదించి తహసీల్దార్ హోదాల్లో ఉండి ఈ విధమైన అక్రమార్జనకు పాల్పడటం ఒక్క కుమ్మరికుంట్ల తమ్ముడు చంటి ఇంట్లోనే రూ.30లక్షల విలువైన ఆస్తి ఒరిజినల్ డాక్యుమెంట్లు లభించడం చూస్తే ఇంకా మరో 7 చోట్ల నిర్వహించే తనిఖీలో ఈ తహసీల్దార్‌కు చెందిన అక్రమాస్తుల విలువ రూ.కోటిపైనే ఉంటుందని మండల ప్రజలు భావిస్తున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 12 నవంబర్ 2022


# మోడీకి ఘన స్వాగతం

## పుష్పగుచ్ఛాల్ని అందజేసి స్వాగతం పలికిన గవర్నర్, సీఎం







విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం రాత్రి 8.10 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. మధురై నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్, సీఎం జగన్మోహన్‌రెడ్డిలు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో స్పీకర్ తమ్మినేని సీతారామ్, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, తూర్పు నావికాదళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్ గుప్తా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ సుభద్ర తదితరులున్నారు. కాగా, మధురైలో వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రధాని అర గంట ఆలస్యంగా విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ప్రధాని మోడీ ఐఎన్ఎస్ డేగాలో చోళాకు పయనం కాగా, సీఎం జగన్మోహన్‌రెడ్డి పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు.

# మోడి రోడ్ షో అదిరింది

### కిక్కిరిసిన జనం-'మోడీ.. మోడీ' అంటూ నినాదాలతో మారుమ్రోగిన ప్రాంతం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

నగరంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ రోడ్ షో అదిరింది. రోడ్ షోకు జనం పోటెత్తారు. శనివారం రాత్రి విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరిన ఆయన షీలానగర్ నుంచి మారుతీ జంక్షన్ వరకు నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని ప్రజలకు అభివాదం తెలిపారు. ప్రధానితో పాటు కాన్వాయ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కూడా పాల్గొన్నారు. రోడ్డు కిరువైపులా ప్రజలతో ఆ మార్గమంతా మోడీ.. మోడీ అంటూ పెద్ద నినాదాలతో మారుమ్రోగింది. ఊహించని స్థాయిలో వచ్చిన జనసందోహంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. రోడ్డుకిరువైపులున్న బీజేపీ శ్రేణులకు, ప్రజలకు ప్రధాని మోడీ అభివాదం చేస్తూ.. కాన్వాయ్ ముందుకు సాగింది. మారుతీ జంక్షన్‌కు చేరుకున్న రోడ్ షో.. అనంతరం అక్కడ నుంచి ఐఎన్ఎస్ డేగాలోని చోళా గెస్ట్‌హౌస్‌కు ప్రధాని చేరుకున్నారు.



## విశాఖ ప్రగతికి ఇక హద్దులుండవు !

### ప్రధాని పర్యటనతో నగరానికి ప్రత్యేక గుర్తింపు



ప్రభాతవార్త, విశాఖపట్నం

విభజనతో సన్నబడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా విశాఖపట్నం నగరాన్ని కనీసం పరిశీలించడానికి నిరాకరించిన నాటి తెలుగుదేశం ప్రభుత్వం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత మూడేళ్ళుగా ఇస్తున్న ప్రాధాన్యంతో నేడు విశాఖపట్నం ప్రపంచపటంలో ప్రముఖ స్థానం సంపాదించడానికి సిద్ధమవుతోంది. అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ వస్తున్న కారణంగా వైజాగ్ బ్రాండ్ వాల్యూ మరింత పెరుగుతోంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా మిగతా11లో

# ప్రధాని మోదీతో పవన్ భేటీ

ప్రభాతవార్త, విశాఖపట్నం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఐఎన్ఎస్ చోళలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న పవన్ నేరుగా బీచ్ రోడ్డులోని నోవొటెల్ హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానంపై ఆయనతో భేటీ అయ్యేందుకు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదేండ్ల మనోహర్‌తో కలిసి ఐఎన్ఎస్ చోళకు చేరుకున్నారు. రాత్రి 8.10 నిమిషాలకు ప్రధాని విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఆయన విశాఖనగర బీజేపీ నేతలు ఏర్పాటు చేసిన రోడ్ షోలో పాల్గొని ఐఎన్ఎస్ చోళకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ వేచియున్న పవన్ ప్రధానికి స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా ముందుగా నిర్ణయించిన ప్రోగ్రాం మేరకు బీజేపీ కోర్ కమిటీ తో భేటీ కావాల్సి ఉంది. అయితే మధురై నుంచి విశాఖ చేరుకోవాల్సిన ప్రధాని విమానం ప్రతికూల వాతావరణం కారణంగా గంట ఆలస్యమైంది. దీంతో ప్రధాని ముందుగా పవన్‌తో అరగంటకు పైగా భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 8ఏళ్ళ తరువాత ప్రధానితో తాము సమావేశమయ్యానని, భవిష్యత్‌లో మంచి రోజులు వస్తాయని అనుకుంటున్నానని ముక్తసరిగా మాట్లాడారు.



## ప్రధాని ఓకే అంటే.. మరో సింగపూర్ మన విశాఖ

ప్రముఖ పారిశ్రామిక వేత్త, సింబోసిస్ అధినేత ఒ.నరేష్‌కుమార్

వార్త 11లో



## వేదికపై ఆ 9 మంది..

ప్రభాతవార్త, విశాఖపట్నం

భారత ప్రధాని నరేం ద్ర మోదీ విశాఖ పర్యటనలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికపై ఆశీనులయ్యే అవకాశం కేవలం 9మందికే దక్కింది. వీరిలో నెల్లూరు బీజేపీ ఎమ్మెల్సీ, వాకాటి మిగతా11లో

# హెరిటేజ్ ఫ్రెష్ వ్యవహారంపై ఈడి, సీబీఐ దర్యాప్తు కోరే దమ్ముందా?

### ట్వీట్టర్ వేదికగా చంద్రబాబును ప్రశ్నించిన విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

హెరిటేజ్ ఫ్రెష్ వ్యవహారంపై ఈడి, సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖ రాసే దమ్ముందా? అంటూ చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి విరుచుకుపడ్డారు. ట్వీట్టర్ వేదికగా పలు అంశాలను సంధించారు. 'కోరే దమ్ముందా? హెరిటేజ్ ఫ్రెష్‌ను ఎంతకు విక్రయించావు? 'వైట్' చూపించింది ఎంత? టేకోవర్ చేసిన ఫ్యూచర్ గ్రూపు తన వ్యాపారం మొత్తాన్ని ఇంకొకరికి 24 వేల కోట్లకు అమ్మింది. ఈ మొత్తం వ్యవహారంపై ఈడి, సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖ రాసే దమ్ముందా? కనీసం 20 ఏళ్ళ శిక్ష పడుతుందయ్యా నారా చందూ నీ నేరాలకు.' అంటూ పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో వెలగపూడి రామకృష్ణపై ప్రశ్నలను సంధించారు. 'అర్రె! 2019 ఎన్నికల అఫిడవిట్లో నీ ఆస్తుల విలువ 15 కోట్లుగా చూపావు. ఇవన్నీ విజయవాడ నుంచి కట్టుబట్టలతో వచ్చినపుడే తెచ్చావా వెలగపూడి రామకృష్ణ చౌదరి? నువ్వు అఫిడవిట్‌లో చూపించింది ఉల్లిపాయ మీద పొట్టేనని అందరికీ తెలుసు. వందల కోట్లు ఎలా దోచుకున్నది ప్రజలకు తెలియదా ఏంటి!' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్టర్ వేదికగా ప్రశ్నించారు.

## నేడు ప్రధాని చేతుల మీదుగా..

# రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు



(ప్రభాతవార్త, విశాఖపట్నం)

భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ సభ కోసం విస్తృత ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సుమారు మూడు లక్షల మంది జనం హాజరవుతారని అంచనాలతో అధికారులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర బలగాలకు చెందిన దాదాపు పదివేల పదహారువేల మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. విశాఖపట్నం పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ సుమారు రూ.15వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. పాతపట్నం నుంచి సరసన్నపేట మిగతా11లో

## రుషికొండ అక్రమాలపై పిటిషన్ కొట్టివేత

విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

రుషికొండ తవ్వకాలు, నిర్మాణాలపై వేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. పిటిషన్‌దారులపై ఆగ్రహం వ్యక్తంచేసింది. గజం, గజం స్థలంపై సుప్రీం కోర్టుకు వస్తారా? అంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్మాణమా? అది ప్రయివేట్ నిర్మాణమా? అంటూ సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. కోర్టు సమయాన్ని దుర్వినియోగం చేయొద్దు అంటూ స్పష్టంచేసింది.

## ఖరారైన పీఎం, సీఎం బహిరంగ సభ వివరాలు

### విశాఖ యంత్రాంగానికి, బీజేపీ నేతలకు పంపించిన ఎస్పీజీ

విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం పీఎం నరేంద్ర మోడీ, సీఎం జగన్మోహన్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ వివరాలు ఖరారయ్యాయి. ఈమేరకు ఢిల్లీలోని ప్రధాని కార్యాలయం నుంచి ఎస్పీజీ అధికారుల ద్వారా స్థానిక బీజేపీ నేతలతో పాటు అధికార యంత్రాంగానికి వివరాలతో కూడిన సమాచారం అందింది. బహిరంగ సభలో కూర్చునే నేతల వివరాల్ని అందులో పొందుపర్చారు. శనివారం ఉదయం 10.15 గంటలకు మిగతా11లో

# పోలీసుల దిగ్బంధంలో విశాఖ

- ప్రధాని పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి
- స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటీ నేతల ముందస్తు అరెస్ట్



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

దేశ ప్రధాని నరేంద్రమోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో విశాఖ నగరాన్ని పోలీసు దిగ్బంధం చేశారు. నగరంలో భద్రత కట్టుదిట్టం చేశారు. గతంలో విశాఖ విమానాశ్రయం వద్ద జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని అని న్నరకాల భద్రతా చర్యలు చేపట్టారు. విమానాశ్రయానికి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఇప్పటికే భారీ మిగతా11లో



విశాఖ ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న మంత్రులు బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్‌నాథ్ (ప్రభాతవార్త, విశాఖపట్నం)



## నక్కపల్లి డిగ్రీ కళాశాలకు స్థలపరిశీలన

- ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- కమిషనర్ పోలా భాస్కర్
- పోలింగ్ కేంద్రాలు పరిశీలన

వార్త 11లో

## బహిరంగ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయండి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**

నవంబర్ 12వ తేదీన ఉదయం 9 గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ విశాఖపట్నం నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, అధికారులుతో సమీక్ష నిర్వహించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, పట్టాభిరెడ్డి, తోట గ్రామ పెద్దలు బాబు నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన మూన్ డెంటల్ క్లినిక్

**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**



విశాఖపట్నం కళింగ నగర్‌లో మూన్ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, పైడి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రైసు ప్రాసెసింగ్, సార్టింగ్ సొల్యూషన్స్‌పై సెమినార్



**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**

ప్రఖ్యాత బ్యూలర్ ఇండియా సంస్థ సహకారంతో మేక్ ఇన్ ఇండియాలో భాగంగా కాకినాడలో రైస్ ప్రాసెసింగ్, సార్టింగ్ సొల్యూషన్స్‌పై బుధవారం సెమినార్ నిర్వహించినట్లు కోస్టల్ ఇంజనీరింగ్ అండ్ ఎక్యుప్మెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె ఎస్ ఆచార్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అత్యాధునిక సాంకేతిక కలిగిన కలర్ సార్టర్ మెషిన్‌ను సెమినార్‌కు హాజరైన రైస్ మిల్లర్లు ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. బ్యూలర్ ఇండియా సంస్థ ఛానల్ పార్టనర్‌గా తాము వ్యవహరిస్తున్నామని కృష్ణా ఉభయగోదావరి జిల్లాల నుంచి అధికసంఖ్యలో హాజరైన రైస్ మిల్లర్లకు దిగుబడి, నాణ్యత, సాంకేతికపై నిపుణులు పూర్తి అవగాహన కల్పించినట్లు ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ ద్వారా బ్యూలర్ ఇండియా రూపొందించిన కలర్ సార్టర్, మిల్లింగ్ మెషిన్ లను మిల్లర్లకు చేరువ చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ వద్ద అనుభవజ్ఞులైన అంకిత భావంతో సేవలందించే సిబ్బంది ప్రీ ఐరన్ కిలోమీటర్ల దూరంలో ఉన్న తమ బ్రాంచీలలో అందుబాటులో ఉన్నారని ఆచార్య తెలిపారు.

## ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ వివరాలు తెలపాలి

**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**



ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ వివరాలు కోసం మత్స్యకారులు పట్టుబట్టారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులకు శనివారం శంకుస్థాపన చేస్తున్న నేపథ్యంలో కేంద్ర మత్స్యశాఖ జాయింట్ కమిషనర్ ఎల్.శంకర్ శుక్రవారం ఫిషింగ్ హార్బర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కోస్టల్ మెకనైజ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బర్రి కొండబాబు మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్ ను 151.8 కోట్లతో అభివృద్ధి చేస్తున్న విషయం స్థానిక మత్స్యకార సంఘాలకు తెలియజేయక పోవడం దురదృష్టకరమన్నారు. నడిపేటి వివరాలు బోట్ ఓనర్ల అసోసియేషన్‌కు తెలియజేయకపోవడంపై జాయింట్ కమిషనర్ ను నిలదీయగా రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు గోపించలేదని డీటెయిల్ వివరాలు తెలియజేశారు. ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి నడుం బిగించిన ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లకు వారంతా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోటు ఓనర్స్ అసోసియేషన్ నాయకులు వీరన్న రాజేశ్, దానయ్య, ఎస్ సత్తిబాబు, టి. కొండబాబు, ఎం రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా కృష్ణా ప్రభుత్వ కాలేజీలో పోస్టర్ల ప్రదర్శన



**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**

స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, హెచ్ పిసిఎల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా అవినీతి నిర్మూలనలో యువత పాత్ర అంశంపై పలు పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవినీతి నిరోధక అంశాలైన వ్యాసరచన వక్తృత్వ పోస్టర్ తయారు చేయడం అంశాలపై పలు కార్యక్రమాలను కళాశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు తయారుచేసిన పలు పోస్టర్లను ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.వి విజయబాబు, వైస్ ప్రిన్సిపాల్ దాడా శాస్త్రి, జాతీయ సేవా పథకం అధికారులు డా.రత్నభారతి, డా.కుమారేశ్వరరావు, డా.వి సుధీర్, డా. సామ్యూల్ డేవిడ్‌రాజు, డా. సిహెచ్ విష్ణుమూర్తి, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ సిహెచ్ లలిత పాల్గొన్నారు. దీనికి న్యాయ నిర్ణేతలుగా డా.ఎస్ సూర్యచంద్, డా. ఎస్ శారద, డా. డి ప్రవీణ వ్యవహరించారు. ఈ నేపథ్యంలో కళాశాలప్రిన్సిపాల్ వి విజయబాబు మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో యువత చురుకుగా పాల్గొనాలని అన్నారు.విద్యార్థులకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను హెచ్‌పిసిఎల్ ఆర్గనైజర్ అందజేశారు.

## టి.బి. వ్యాధిగ్రస్తులను సందర్శించిన అడిషనల్ సెక్రటరీ లవ్ అగర్వాల్

**పియంపాలెం నవంబర్ 11 ప్రభాతవార్త**



విశాఖపట్నం ప్రధానమంత్రి టి.బి. ముక్త్ భారత్‌లో భాగంగా శుక్రవారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీ లవ్ అగర్వాల్ విశాఖ జిల్లాలో ఆంకెంపాలెం గ్రామం, పాతగాజువాక, గాజువాక ప్రాంతాలు నందు సందర్శించి ముగ్గురు టి.బి. వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని వారికి చికిత్స పూర్తి అయ్యేవరకు కూడా నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఖరీదు చేసే పోషకాహారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి ఒక టి.బి. వ్యాధి గ్రస్తుని దత్తత తీసుకొని వారికి ప్రతి నెల చికిత్స పూర్తి అయ్యేవరకు పోషకాహారాన్ని అందజేయాలని తెలియజేసారు. వ్యాధిగ్రస్తులతో సంభాషించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని క్రమ తప్పకుండా మందులు వేసుకోవాలని వైద్యులు సూచించిన నియ మాలు పాటించాలని తెలియజేసారు. ఈ సందర్భంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కె.విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ డా. రమేష్, ఆర్ఎన్‌టిసిపి, డా. పూర్ణేంద్ర బాబు, డి.ఎమ్‌ఎల్‌టిఓ, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి కోటి కుంకుమ-తులసి పూజలు

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

**అనకాపల్లి, ప్రభాతవార్త**

అనకాపల్లి పట్టణం, గవరపాలెం శ్రీ గౌరీసేవా సంఘంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి కోటి కుంకుమ-తులసి పత్రి పూజలో మాజీ శాసనసభ్యులు అనకాపల్లి నియోజకవర్గంఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో కమిటీ సభ్యులు పీలా గోవిందసత్యనారాయణను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ గౌరీ మాతను, అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి పోలారపు త్రినాధ్, మునగపాక మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ ఎస్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, పోలిమేర నాయుడు, కలగా శివానందం, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 13న విశాలాంధ్ర పుస్తకప్రదర్శన టర్నర్ చౌల్ట్రీలో ప్రారంభం

**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**



ఈనెల 13వ తేదీ ఆదివారం విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన టర్నర్ చౌల్ట్రీలో ప్రారంభిస్తున్నామని విశాలాంధ్ర బ్యూరో పి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం టర్నర్ చౌల్ట్రీలో బుక్ హౌస్ మేనేజర్ పిప రాజు, అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజుల కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ఆదివారం విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభిస్తారని ముఖ్యఅతిధిగా జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు హాజరవుతారని తెలిపారు. 40 ప్రచురణ సంస్థల సహకారంతో 20వేల రకాల పుస్తకాలను ఈ పుస్తక ప్రదర్శనలోఅందుబాటులో ఉంచుతున్నామని తెలియజేశారు. అన్నిరకాల పుస్తకాలు ఒకే చోట అందుబాటులో దొరికే ఏకైక ప్రదర్శన విశాలాంధ్ర పుస్తక పండుగ వచ్చిందని పుస్తక ప్రియులంతా ఈ ప్రదర్శనను తిలకించి విజయవంతం చేయాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ సాహిత్యకారులు, రచయితలు, కవులు, కళాకారులు రచన చేసిన పుస్తకాలను అందుబాటులో ఉంటాయన్నారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తెలుగు రాష్ట్రల్లో విశేష కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2022 వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందుకునే అవకాశం దక్కిందన్నారు. సాహిత్యాన్ని కేవలం బుక్ హౌస్‌ల ద్వారా నగర ప్రాంతాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలకు గిరిజన ప్రాంతాలకు సాహిత్యం అందించడమే లక్ష్యంగా సంచార పుస్తక ప్రదర్శన బస్సులను ప్రజలకు అందుబాటులో ఉంచుతుందన్నారు.

## ఏయూ అభివృద్ధి ప్రదాత వీసీ ప్రసాదరెడ్డి

### ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ హర్షం



**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఏయూ భూములు పరిరక్షిస్తున్న ఏయూ వీసీ ప్రసాదరెడ్డికి ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి తరపున ఉత్తరాంధ్ర ప్రజానీకం తరపున కృతజ్ఞతాభినందనలు తెలుపుకుంటున్నామని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా ఏయూ భూములు అన్యాక్రాంతమై కబ్జాలకు గురయ్యాయి. అటువంటి కబ్జాలకు గురైన భూములను ప్రస్తుతం వీసీ ప్రసాదరెడ్డి అకుంఠిత దీక్షతో వాటిని పరిరక్షిస్తున్నందుకు విశాఖ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. అదేవిధంగా అన్యాక్రాంతమైన కబ్జాకు గురైన అన్ని భూములను కూడా పరిరక్షించాలని దాని కొరకు విశాఖ ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ తెలిపారు.

## సంక్షేమ సారథిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

### ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

**అరకులోయ, నవంబర్ 11, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలును అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సారధిగా నిలిచారని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం మండలంలోని చినలబుడు పంచాయతీ పరిదిలోని దొరవలస గ్రామంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్య క్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ గడప గడపను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా ? లేదా అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పథకాలను ప్రవేశపెడుతూ సంక్షేమ సారదిగా పేరు తెచ్చుకున్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల కు మంచి చేస్తూ వారి గెండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చారని తెలిపారు. కాగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు దొరవలస గ్రామంకు వెళ్ళిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు అక్కడి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అదికారులు, వైకాపా నాయకులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## విశాఖకు పిఎం రాకను వ్యతిరేకిస్తూ సిఐటియు రాస్తారోకో



**అరకులోయ, నవంబర్ 11, ప్రభాతవార్త**

విశాఖపట్నం కు ప్రధానమంత్రి నరేంద్ర మోడి రాకను వ్యతిరేకిస్తూ సిఐటియు గిరిజన సంఘం ఆద్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజనలో బాగంగా ఆంధ్ర రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా, అలాగే రైల్వే జోన్, గిరిజన యూనివర్సిటీ వంటి సమస్యలు పరిష్కారం చేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి గుండెకాయ లాంటి స్టీల్ ఫ్లాంట్ ప్రైవేటీకరణ చేస్తామని బహిరంగ ప్రకటన చేసిన పిఎం నరేంద్ర మోడి కి విశాఖ లో ఘన స్వాగతం పలికిన వైసీపీ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఏపి కి తీవ్ర అన్యాయం చేసారని ఆరోపించారు. కేంద్రం నుండి రావాల్సిన నిధులు రాష్ట్రానికి ఇవ్వకుండా రాష్ట్రంలో ఉన్న స్టీల్ ఫ్లాంట్ ప్రధాన ఆదాయంగా వస్తున్న దానిని కేంద్ర ప్రభుత్వం భరించలేక ఆంధ్ర రాష్ట్రానికి మరింత అన్యాయం చేయడానికి స్టీల్ ఫ్లాంట్ ను అదాని, అంబానీకి అప్పగించడానికి ముందడుగు వేస్తున్న నరేంద్ర మోడికి వ్యతిరేకంగా ప్రశ్నించకుండా మాట్లాడుకుండా విశాఖలో రావడానికి స్వాగతం పలుకుతున్న వైసీపీ ప్రభుత ం రాష్ట్ర ప్రజలకు సమాదానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్టీల్‌ఫ్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తూ విశాఖ స్టీల్‌ఫ్లాంట్‌కి సొంత గనులు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. విశాఖ స్టీల్‌ఫ్లాంట్ పరిరక్షణ కోసం మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు వి సింహాద్రి, దాసు బాబు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు అనిత పల్లె పలకరింపు

**పాయకరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త**



అనితమ్మ పల్లెపలకరింపు అనేకార్య క్రమాన్ని మాజీఎమ్మెల్యే వంగలపూడి అనిత శుక్రవారం పాయకరావుపేట పట్టణంలో ప్రారంభించారు. నియోజకవర్గంలో మూడునెలలపాటు జరిగే ఈ కార్యక్రమం పాయకరావుపేట పట్టణంలో మూడు రోజుల పాటు సాగనుంది. నేటిరోజున నాగరాజుపేట, ముస్లింవీధి, ఠాణావీధి, బృందావనం తదితర ప్రాంతంలో సాగింది. కార్యక్రమంలో భాగంగా అనిత ఇంటింటికీ వెళ్ళి ప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. దుకాణాల వద్దకు వెళ్ళి గతంలో ఉండే రేట్లను ప్రస్తుత ప్రభుత్వంపెంచేసిన ధరల వివరాలను అడిగితెలుసుకున్నారు. రెట్టింపుధరలకు నిత్యావసరసరుకులను పెంచేసారని దీంతో సామాన్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణణాతీతంగా నెలకొన్నట్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ఇటువంటి ఇబ్బందులు ఉండవని అనిత తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీ సూరా సుబ్రహ్మణ్యం, లెక్కల గోవిందు, యాళ్ళవరహాలబాబు, చింతకాయల రాంబాబు, పల్లా విలియంకేరి, పెదిరెడ్డి పండు. చిరుకూరి పేర్రాజు, కంకిపాటివెంకటేశ్వరరావు, బొందు కాశీవిశ్వనాధం, వేములపూడి అప్పారావు, చెంచలపు పద్మా, గుల్లానాగరాజు. బోడపాటిశ్రీను, పెన్నింటిసూరిబాబు, కశింకోటసత్తిబాబు, పల్లాశ్రీను, ఆది, ఏడిదసురేష్, మలిపెద్దిరమణ, దువ్విశ్రీను, గంపలచినరాజు, నక్కపల్లి పార్టీఅధ్యక్షులు కొప్పిశెట్టివెంకటేష్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌టిఎల్‌లో దంత వైద్యశిబిరం

**గోపాలపట్నం, నవంబరు 11, ప్రభాతవార్త**



స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు దరి నావికా సమర శాస్త్ర మరియు సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్)లో శుక్రవారం వర్క్స్ కమిటీ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ది స్మైల్ సూపర్ స్పెషాలిటీ డెంట్ క్లినిక్ సౌజన్యంతో ఎన్ఎస్‌టిఎల్ క్యాంపస్ కుటుంబ సంక్షేమ కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎన్ఎస్‌టిఎల్ సంచాలకులు డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. 67 మంది సిబ్బంది శిబిరంలో దంత సంబంధిత వ్యాధులపై చికిత్సను ఉచితంగా పొందారు.

## గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**రుషికొండ, నవంబర్ 11, ప్రభాతవార్త**

గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి జాతీయ సేవా విభాగం యూత ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక భీమిలిలోని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ బాల సదనంలో గీతం ఉచిత వైద్యశిబిరంలో దాదాపు 50మంది బాలలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలకు స్కూల్ బ్యాగ్‌లు పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లు అందజేశారు. విద్యార్థుల సేవా నిరతిని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమణరావు అభినందించారు. యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పుండరి కాక్షయ్య తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాలు

**అల్లిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పి.జి కళాశాలలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాలు పురస్కరించుకుని జాతీయ విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్1 డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. భారతదేశంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి ఆయన సేవలు మరుపులేనివి అని తెలిపారు. కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం, లైబ్రరీ విభాగం వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యరకమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, ఏజీఓ డా.కె సుధ, లైబ్రేరియన్ డాక్టర్ ధారిణి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఏఓబి నిర్వాసితుల సమస్యలు త్వరలో పరిష్కారం

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం ఎన్ఏఓబి (నావికాదల ప్రత్యామ్నాయ స్థావరం) నిర్వాసితుల సమస్యలను వీలైనంత త్వరలో పరిస్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి తెలిపారు. ఈ విషయమై నిర్వాసితులు ప్రజా ప్రతినిధులు అధికారులతో శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమావేశం మందరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు లోబడి నాలుగునెలలో సమస్యలన్నీ పరిస్కరిస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి తదనుగుణంగా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి పాఠశాలలు నిర్మించేందుకు రోడ్లు శ్మశానాలు అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పైడమ్మ చెరువు ఉపయోగించుటకు ఎటువంటి అభ్యంతరము లేదని అందరూ ఉపయోగించుకోవచ్చని చెప్పారు. సిఎస్ఆర్ నిధులతో కంపెనీల నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తామన్నారు. జెట్టీల నిర్మాణం మంజూరయ్యే వరకు సాంప్రదాయ మత్స్యకారులకు జీవనభృతి కల్పించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. సమస్యలు పరిస్కారించే దిశగా కృషి చేయడానికి అధికారులు, మత్స్యకార నాయకులుతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాని సూచించారు. చట్టానికి లోబడి మత్స్యకారులకుచేయవలసిన అన్ని సహాయ సహకారాలు చేస్తామని వెల్లడించారు. అంతకుముందు నిర్వాసిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను గూర్చి వివరించారు. నిర్వాసిత ప్రాంతంలో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు, కల్లుగీత పనివారలు ఎదుర్కొంటున్న సమస్యనలు గూర్చి కూడా చర్చించారు. ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాట్లాడుతూ ఎన్ఏవోబి నిర్వాసితుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, పప్పల చలపతిరావు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, మత్స్యశాఖ డిడి లక్ష్మణరావు, ఆర్డీవో చిన్నకృష్ణ, మత్స్యకార నాయకులు, లోకనాధం రామకృష్ణ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పిల్లి శ్రీనివాసరావు, అరుంధతి, శివాజీ, హరిబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలి

### టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీష్



**అనకాపల్లి, ప్రభాతవార్త**

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలుగుదేశంపార్టీ నాయకులు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటనకు వస్తున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 3లక్షల కోట్లు ఆస్తులున్న స్టీల్‌ప్లాంట్‌ను 30వేల కోట్లు రూపాయలుకు ఆదానికో అంబానికో పోక్స్కోకంపెనికో అమ్మివేయాలని కేంద్రం కుట్ర చేస్తుందని 32మంది త్యాగ ఫలితంగా పదహారువేల మంది భూములు కోల్పోయారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అను నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రవేటీకరణ కు అంగీకరించబోమని ప్రభుత్వం రంగ సంస్థలో ఉన్న విశాఖఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించాలని కోరియా కంపెనీ పోక్స్కో కంపెనీకి కేంద్ర ప్రభుత్వం గనులు కేటాయించిందని అటువంటిది ప్రభుత్వం రంగ సంస్థకు గనులు కేటాయించకపోవడం దురా ర్మగ్గమైన చర్యని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తపరుస్తున్నారని మూడు సార్లు బంద్ లు జరిగాయని ఈ ప్రాంత ప్రజల మనోశభావాలకు మోడీ పరిగణలోకి తీసుకోవాలని స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించి నూరు శాతం సామర్ద్యంతో నడిచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాని నాగజగదీష్ డిమాండ్‌చేశారు. వెనుకబడిన ప్రాంతాల అబివృద్ధికి విభజన చట్టంలోని షెడ్యూల్ 13లో 7రకాల పరిశ్రమలు 11 జాతీయ విద్యా సంస్థలు స్థాఫించాలని ప్రతిపాదించారని ఒక్క పరిశ్రమలు 11జాతీయ విద్యాసంస్థలు స్థాపించాలని ప్రతిపాదించారని ఒక్క పరిశ్రమ కూడా ఉత్తరాంధ్ర రాలేదని 2015-16 విద్యాసంస్థల నిర్మాణాలు పూర్తి చేయడానికి 11, 672 కోట్లు కేటాయించవలసి ఉండగా ఎప్పటి వరకు 700కోట్లకు మించి కేంద్రం ఇవ్వలేదని ఈ ప్రాంత అభివృద్ధికి 24వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సిన కేంద్రం మూడు సంవత్సరాలు ఏడాదికి జిల్లాకు 50కోట్లు చొప్పున ఇచ్చి తీరని ద్రోహం చేశారని వైసీపీ ప్రభుత్వం కేంద్రంతో కుమ్మక్కై నిధులు అడగకుండా జగన్‌రెడ్డి కేసులు మాఫీ కోసం ఉత్తరాంధ్రను తాకట్టు పెట్టారని అన్నారు. ఉత్తరాంధ్రలోని సుజల స్రవంతి వంశధార వంటి ప్రాజెక్టులు ఎక్కడ వేసి గొంగళి అక్కడే ఉందని సాగునీటి ప్రాజెక్టులకు ఒక రూపాయి కేటాయించకుండా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి సమస్యలను పక్కదోవ పట్టించడానికి చూస్తున్నారని వైకసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ప్రజలు గమనిస్తున్నారని జగన్‌రెడ్డికి దమ్ముధైర్యం ఉంటే మోడీ పాల్గొన్న సమావేశం నుంచి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించుకుంటున్నామని వాల్తేరు డివిజన్‌తో కలిపి రైల్వే జోన్ ప్రకటన చేయంచాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. విలేకరుల సమావేశంలో బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు టిఎన్‌టియుసి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డివివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అగనంపూడిలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం

**పియంపాలెం నవంబర్ 11 ప్రభాతవార్త**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా। కె.విజయలక్ష్మీ విశాఖపట్నం నగర పరిధిలో గల గల్లవానిపాలెం, అగనంపూడిలో సందర్శించి డ్రైడే - ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ నివారణ పద్దతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శ్రభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజీ శుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే - ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కలుగజేసారు. ఈకార్యక్రమంలో డా। పూర్ణేంద్ర బాబు, డిఎల్‌టిఒ, స్థానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతజాతి మణిదీపం మౌలానా అజాద్

**నక్కపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త**



భారతజాతి గర్వించతగ్గ మహానీయులు మౌలానాఅబ్దుల్ కలాం అజాద్ అని చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయాధికారి కెజనార్ధన్ అన్నారు. శుక్రవారం అజాద్ జన్మదిన వేడుకలను గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పాఠకులు విద్యార్థులు సమక్షంలో నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంలో తొలివిద్యా శాఖామంత్రిగా ఎనలేని సేవలను అందించారన్నారు. ఆల్‌హిలాల్ పత్రిక ఖిలాపత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీని బ్రిటీష్ ప్రభుత్వంపై వ్యతిరేక భావనలను పెంపొందించారన్నారు. భారతప్రభుత్వం ఆయన మరణానంతరం భారతరత్న ఇచ్చి గౌరవించిందని ఇతని జన్మదినాన్ని జాతీయ విద్యాదినోత్సవంగా పేర్కొనడం మన అదృష్టమని అన్నారు. భారతస్వాతంత్రంకోసం పరితపించిన వ్యక్తిగా మతప్రాతిపదికన భారతప్రభుత్వం విడిపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన నిజాయితీగల భారతీయునిగా స్వాతంత్రం అనంతరం సాహిత్యం విద్యావికాశవ్యాప్తి కోసం కృషిచేసిన మహానీయుడిగా దేశభక్తి కులమతాలు అడ్డురావని చాటిచెప్పిన గొప్ప వ్యక్తిగా అజాద్ ప్రజలలో పేరు సంపాదించుకున్నారని జనార్ధన్ తెలియజేశారు.

# ప్రముఖులు విశాఖ పర్యటన దృశ్యాలు

























## ప్రధానికి టీటీడీ చైర్మన్ స్వాగతం



**విశాఖపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త**

రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం రాత్రి విశాఖపట్నం వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో స్వాగతం పలుకుతూ అభివాదం చేస్తున్న టీటీడీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి





## పార్టీ జెండాలు, బ్యానర్ల తొలగింపుపై సోమువీర్రాజుకు కోపం వచ్చింది..
## జీవీఎంసీ అధికారుల తీరుపై ఫైర్

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అధినేత సోమువీర్రాజుకు కోపం వచ్చింది. అంతే నడిరోడ్డుపై జీవీఎంసీ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అందుకు కారణం లేకపోలేదు. శనివారం, ఆదివారాల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. దీనికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీగా జనసమీకరణకు వైసీపీ, బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని అమలు పరుస్తున్నాయి. కాగా ప్రధాని పర్యటన నేపథ్యంలో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. అన్ని జంక్షన్లు లైటింగ్‌తో శోభను సంతరించుకున్నాయి. ప్రధాని సభ సక్సెస్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు వైసీపీ, బీజేపీ పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రధాన కూడళ్ళలో బీజేపీ జెండాలు, బ్యానర్లు, వాల్‌పోస్టర్లతో నగర బీజేపీ ముంచెత్తింది. దీంతో అధికార పార్టీ వైసీపీ జీవీఎంసీ అధికారులను రంగంలోకి దింపి బీజేపీ జెండాలను, బ్యానర్లు, వాల్ పోస్టర్లను తొలగించేందుకు శనివారం సాయంత్రం రంగంలోకి దిగి సిరిపురం జంక్షన్ సర్కిల్‌లో బీజేపీ జెండాలను తొలగింస్తోంది. ఈ సమాచారం అందుకున్న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సోమువీర్రాజు హుటాహుటిన సిరిపురం చేరుకుని జెండాలను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఒక దశలో అధికారులపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. జాతీయ పార్టీ జెండాలను ఎలా తొలగిస్తారంటూ మండిపడ్డారు. తాము ముందుగా కమిషనర్‌తో మాట్లాడిన తరువాతనే జెండాలను ఏర్పాటు చేశామని ఇప్పుడెలా తొలగిస్తారంటూ నిలదీశారు. జీవీఎంసీ వాహనంలోని పార్టీ జెండాలు, బ్యానర్లను తానే స్వయంగా కిందకు లాగి సర్కిల్‌లో అలంకరించమని పార్టీ క్యాడర్‌ను ఆదేశించారు.





## పీఎం, సీఎం పాల్గొనే బహిరంగసభను విజయవంతం చేయండి

**విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త**



నగరంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం జరగనున్న ప్రధాని మోడీ, సీఎం జగన్మోహన్‌రెడ్డి బహిరంగసభను విజయవంతం చేయాలని శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం టౌన్ కొత్తరోడ్డు సమీపంలో వున్న సైలాడ పైడితల్లినాయుడు కళ్యాణమండపంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. బహిరంగసభకు జనాన్ని ఎక్కడెక్కడ నుంచి పాయింట్ల వారీగా తీసుకొనివెళ్లాలనే అంశంపై చర్చించారు. ప్రతి పాయింట్‌కు ఒక ఇన్‌చార్జిని నియామకం చేశారు. బహిరంగ సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కొల్లి సింహాచలం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సౌత్ మైనార్టీ సెల్ ఇన్‌చార్జి ముజీబ్ ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు తిత్తి కృష్ణ, సలీం, సతీష్, కమల్, బుజ్జి, మాధురి, ఇబ్రహీం, దూడ తాతారావు, బంగారి, పెంటయ్య, విజయ్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేంపాడులో ఉచిత వైద్యశిబిరానికి స్పందన

**నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఇండియా లింక్ వర్కర్స్ స్కీం శుక్రవారం వేంపాడులో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరానికి స్పందన లభించింది. గొడిచర్ల మెడికల్ ఆఫీసర్ ఎస్.సుకన్య శిభిరానికి వచ్చిన సుమారు 200 మందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎయిడ్స్, టి.బి వ్యాధులపై అవగాహణ కల్పించారు. పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఎంపిటిసి కె.మధు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు చేతులమీదుగా ఉచితంగా మందులు అందజేశారు. వైద్యసిబ్బంది మణికుమారి, వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ డి.రమణ, డి. ఆదినారాయణ, నర్సింగరావు, కె.ఇందిర, ఎస్.భవానీలు ఉన్నారు.

## ప్రజలను చైతన్యపరచండి



**నక్కపల్లి, నవంబర్11, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలను, యువతీ, యువకులను సమాజంలో జరుగు తున్న పలు విషయాలపైన, ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే విషయంలోని అవగా హణ కల్పించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి జి.మహేశ్వర్రావు కోరారు. ప్రిన్సిపాల్‌త్రివేణి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కేజీబివి పాఠశాలలో ఉన్న విద్యార్థులకు గ్రామాల్లో వాలంటీర్‌గా ఏవిధంగా పనులు చేయాలి, తల్లిదండ్రులకు స్వచ్ఛంద నిర్వాహణ కార్యక్రమాల్లో ఎలా భాగస్వాములు కావాలి, రక్తదానం, స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమాల విషయాల్లో ఏవిధంగా భాగస్వాములుకావాలనే విషయాలపై అవగాహణ కల్పించారు. పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

## వినాయకుని ఆలయానికి వితరణ



**నక్కపల్లి, నవంబర్11, ప్రభాతవార్త:**

నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకొని వీవర్స్ కాలనీ వద్ద నిర్మిస్తున్న సిద్ధివినాయకుని ఆలయానికి విరాళం రూపంలో కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాడిపత్రి గ్రామానికి చెందిన చేనేత వ్యాపారి పచ్చరి లోవరాజు 20వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. వారిని కమిటీ సభ్యులు సత్కరించారు. మామిడి వరహాలు బాబు, బద్రీ, మహేష్, రాజబాబు, వెంకటరమణ, కృష్ణ, త్రిమూర్తులు ఉన్నారు.

## మాడుగులలో పిఆర్ అతిథి గృహం నిర్మాణానికి 50 లక్షల మంజూరు



**మాడుగుల నవంబర్ 11 ప్రభాతవార్త**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సహకారంతో మాడుగులలో పంచాయితీ రాజు అతిథి గృహం నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేసినట్టు ఎంపీపీ వి.రామధర్మజ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఇందుకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి ఓఎస్‌డి ఎం.పోలినాయుడు స్థలపరిశీలన చేశారు. మాడుగులలో అందరికీ ఆతిథ్యమిచ్చే రోడ్లు భవనాల శాఖ వారి అతిథిగృహం శిథిలమవ్వడంతో గత కొన్నేళ్లుగా అతిథి గృహం లేకపోవడంతో అవసరమైన సమయంలో ఇటు ప్రజాప్రతినిధులు అటు అధికారులు కూడా ఇబ్బంది పడేవారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి దృష్టికి స్థానికులు తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.50 లక్షలు మంజూరు చేస్తూ ఆదేశించారు. అవసరమైతే మరిన్ని నిధులు కూడా మంజూరు చేస్తామని మంత్రి చెప్పినట్టు ఎంపీపీ తెలిపారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి అతిథిగృహం ఉన్న ప్రాంతంలో పిఆర్ అతిథి గృహం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపీపీ వీ.రామధర్మజా, పిఆర్‌డిఇ రమణ, ఏఈ శ్రీనివాస్‌తో కలసి ఓఎస్‌డి శుక్రవారం స్థల పరిశీలన జరిపారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీపీ చెప్పారు.

## ప్రారంభమైన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు

**మాడుగుల నవంబర్ 11 ప్రభాతవార్త**



శ్రీ గౌరీ పరమేశ్వరుల మాసోత్సవాలు శుక్రవారం మాడుగుల్లో ప్రారంభమయ్యాయి. స్థానిక గణేష్ కాలనీలో ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున 3గం.కు అమ్మవారి కొలువ ప్రారంభించారు. అనంతరం గౌరీ పరమేశ్వరులను గ్రామ పురవీధుల్లో ఊరే గించి ఉదయం 10గం.కు కొలువులో అమ్మవారినీ ప్రతిష్టించారు. నెలరోజులపాటు ప్రత్యేక పూ జా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత మరల గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ఉత్సవాలను ముగిస్తారు. శుక్రవారం గౌరీ పరమేశ్వరుల ఊరేగింపులో అమ్మవారి గౌరీ దుబ్బు నెత్తిన పెట్టు కొని ఊరేగేందుకు అనేకమంది భక్తులు పోటీపడ్డారు. ఈ విధంగా చేయడం వల్ల సకల సమ స్యలు పరిష్కారం అవుతాయని భక్తులు నమ్మిక. అందుకే గౌరీ పరమేశ్వరుల చెరుకు దుబ్బును నెత్తిన పెట్టుకునేందుకు ఉత్సాహం చూపుతారు. గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న పైలా



**మాడుగుల నవంబర్ 11 ప్రభాతవార్త**
చీడికాడ మండలం అర్జునగిరి గ్రామంలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవానికి మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం హాజరయ్యారు. ఆలయాన్ని సందర్శించి గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి రూ.5 వేలు విరాళంగా అందజేశారు. మాజీ సర్పంచ్ కొల్లి శ్రీను, ఎంపీటీసీ పెంటకోట అమ్మ తల్లి నాయుడు, మాజీ ఎంపిటిసి కసిరెడ్డి గణపతి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు జాజిమొగ్గల ప్రసాద్, మాజీ సర్పంచ్ యామల లక్ష్మణ్, ఎంపీటీసీ పెంటకోట అమ్మ తల్లి నాయుడు, వైస్ ప్రెసిడెంట్ గొర్లి అప్పలనాయుడు, వేపాడ మల్లు, పెంటకోట రామారావు, గొర్లి సుబ్రమణ్యం, పెంటకోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

### నివాళులు అర్పించిన కలెక్టర్, పిఓ

**పాడేరు, నవంబరు 11, ప్రభాతవార్త**



భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు శుక్రవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం, మంచి విద్యా విధానానికి పునాది వేశారని, నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేశారని కొనియాడారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా దీర్ఘకాలిక వ్యూహంతో విద్యా విధానాలు ప్రవేశపెట్టి విద్యా వ్యాప్తికి పెద్దఎత్తున కృషి చేశారని కలెక్టర్ వివరించారు. జామియా మిలియా విశ్వవిద్యాలయం స్థాపించారని, మక్కాలో గౌరవప్రదమైన కుటుంబంలో జన్మించిన భారతదేశ విద్యావేత్త విప్లవ సాధకులు అందించిన దాం గొప్ప విషయం అన్నారు. అటువంటి మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రోజున అల్ప సంఖ్యాక వర్గాల దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా పరిగణిస్తూ మని కలెక్టర్ పేర్కొన్నారు. జెసి శివ శ్రీనివాసు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేశారని పేర్కొన్నారు. వారపత్రిక ప్రారంభించి ప్రజలలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నింపి, వారికి అవగాహన కల్పించడానికి కృషి చేయటంతో, బ్రిటిష్ ప్రభుత్వం పత్రికను నిషేధించిందని చెప్పారు. మరో పత్రిక స్థాపించి ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించారని తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ, యుక్త వయస్సులోనే భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారని, దేశ విభజన, ఇతర సందర్భాల్లో మతపరమైన దాడులు జరుగుతున్నప్పుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉదారంగా పనిచేస్తూ, ఉద్రిక్తతలు తగ్గించుటకు ఎంతగానో కృషి చేశారని వివరించారు. జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు కొండల రావు, జిల్లా విద్యా శాఖాధికారి డా.రమేష్, ఐటీడీఏ పిడి సూర్యలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి నందు, విశాఖపట్నం జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయం పరిపాలనాధికారి వివిఎస్ఎస్ శర్మ, క్రిస్టియన్ కార్పొరేషన్ క్షేత్ర సహాయకుడు జయప్రకాష్, పాల్గొన్నారు.

## పెరిగిన ధరలు... పట్టించుకోని ప్రభుత్వం

### పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**చింతపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త**
ఉప్పు నుండి పప్పు వరకు మూనే గ్యాస్, పెట్రోల్, డీజిల్, బస్ చార్జీ వరకు అధిక రేట్లు పెంచి సామాన్యుల బ్రతుక లేని రీతిగా ఈ మూడున్నర ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం చేసిందని పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ, పోరేటీలు గ్రామంలో శుక్రవారం బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా స్థానిక ముత్యాలమ్మ తల్లిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం మూడున్నర ఏళ్ళ పరిపాలనలో ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ఈ వైసిపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అక్రమమైన తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. అక్రమ మైనింగ్ రెడ్డిల కు జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని ఆమె అన్నారు. చింతపల్లి మండలంలో బాక్సైట్ ఉద్యమంలో భాగంగా భారీ బహిరంగ సభలో ఇప్పుడు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తప్పు ఎవరు చేసినా తప్పు తప్పే అని చెప్పి నేడు మైనింగ్‌కు ఎలా ప్రోత్సహిస్తున్నారని ఆమె తప్పు పట్టారు. చింతపల్లి, కొయ్యూరు మండలాల సరిహద్దు ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం నిలుపుదల చేయాలని ఈ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే రహస్య సమాచారం తెలియజేయాలని ఆమె డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వ ఓట్లు కోసం దండాల కోసం అక్రమ మైనింగ్ చేపడతామని దాన్ని అడ్డుకోవడానికి తెలుగుదేశం పార్టీ ప్రజల తరఫున ఎల్లవేళలా అండగా నిలబడుతుందని, వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కిలో పూర్ణ చంద్రరావు, మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య, అరకు పార్లమెంట్ కార్యదర్శి పాంగి రాము, మండల టౌన్ అధ్యక్షుడు రీమల ఆనంద్, ఉపాధ్యక్షుడు బి ఖాసిం వల్లి, సోమేష్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

**చింతపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త**
వివిధ పోలీసు శాఖల్లో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు గిరిజన యువతీ యువకులు తమ శాఖలో ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసులు తెలిపారు. గత నెల 27 నుంచి ఈ నెల 30 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తున్నామన్నారు. సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, ఏఆర్, ఎస్ఎస్‌బి, ఐటిబిపి వంటి పోలీసుశాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన యువకులు 162.5 సెం.మీ, యువతులు 150 సెం.మీ, వయసు 18 నుంచి 28 (ఎస్సి, ఎస్టి) ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులందరికీ స్ఫూర్తి కార్యక్రమం ద్వారా ఐటిడిఏ, పోలీసుశాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత భోజనం, శిక్షణ కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రకటనలో కోరారు. ఇతర సమాచారం కొరకు దగ్గరలోని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

## టీడిపి హయంలోనే గ్రామాల అభివృద్ధి

### బాదుడే బాదుడులో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్




**పాడేరు, నవంబర్11, ప్రభాతవార్త**
హుకుంపేట మండలం కొట్నపల్లి పంచాయితీ కొట్నపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శిరగమ్ సూర్యాకాంతం, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు ఆధ్వర్యంలో శుక్రవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలో అభివృద్ధి జరిగిందని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గెలిచి మూడు సం.లు గడిచిన అభివృద్ధి మీద కనీసం దృష్టి సారించటం లేదన్నారు. గతంలో రోడ్లు మంచినీటి సౌకర్యం డ్రైనేజ్ సీసీ రోడ్లు గత తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని నేడు కనీసం ఒక్క సీసీ రోడ్డు, మంచినీటి సమస్యలు పరిష్కరించలేని స్థితిలో గ్రామాలు ఉన్నాయనీ గిరిజన పక్షపాతి అని చెప్పుకునే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కనీసం గిరిజనుల అభివృద్ధి కుంటుపడిందన్నారు. దానిపై దృష్టి సారించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని ఎక్కడ చూసినా అరచకలేనని ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి గద్దె దింపి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి సిరగం సూర్యాకాంతం, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారాయణ, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, హుకుంపేట ఎంపిటీసీ కొమ్మ రమ, కొట్నపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, పాతకోట మాజీ సర్పంచ్ పెలామాల రామలింగం, గ్రామపెద్దలు టీడీపీ సీనియర్ నాయకులు తంగులా ధర్మరావు, మజ్జి కొండబాబు, మాజీ వార్డు మెంబర్లు పాంగి రాజుబాబు, అప్పారావు, అరకు ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బెటి శివ సాగర్, అరకు టిఎన్ఎస్ఎఫ్ మండల ప్రతినిధి అగతంబిడి ఆనంద్, అరకు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శెట్టి గోపాలకృష్ణ, మురళి, వోలుగు చిట్టిబాబు, టీడీపి యువ నాయకులు తాంగుల చిరంజీవి, రాజుబాబు, పాంగి రాంబాబు, వెంకట్, విజయకుమార్, సింహాచలం, సదానంద రాజు, రాజుబాబు తదితరులు టీడీపీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థులకు బంగారు పతకాలు

**మాధవధార, నవంబర్ 11 ప్రభాతవార్త**




స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కోచ్ కె.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు జిందాల్ కంపెనీ, ఒకినావా స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్స్ కరాటే డోజో ఆధ్వర్యంలో జరిగిన ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2022లో సిహెచ్ మవితా కాటాలో బంగారు పతకం, కుంటిలో రజిత పతకం, సిహెచ్ దేవశ్రీ కాటాలో రజిత పతకం, కుంటిలో కాంస్య పతకం, పి.సాత్విక కాటాలో బంగారు పతకం, వై బిందు మాధవి కాటాలో, కుంటిలో రజిత పతకాలు, బి.నివేదిత కాటాలో, కుంటిలో కాంస్య పతకాలు, జె.చైత్రిత కుంటిలో కాంస్య పతకం, ఆర్ వైష్ణవి కుంటి, కాటాలలో కాంస్య పతకాలు, ఎస్.కె రెహన్ సిద్ధిక్ కుంటిలో రజిత పతకం, నివాన్ నాథన్ కుంటిలో రజిత పతకం, మిస్టర్ బి శివ శ్రీహర్ష కాటాలో కాంస్యపతకం, ఎస్ చరణ్ కార్తికేయ యాదవ్ కుంటిలో కాంస్య పతకం, బి.షణ్ముఖ శ్రీకర్ కాటాలో కాంస్య పతకం, ఎస్ రుషికేశవ్ క్రిషన్ యాదవ్ కాటాలో కాంస్య పతకం, మిస్టర్ ఎస్ శ్రీకాంత్ కాటాలో కాంస్య పతకం, కె భువనకృతి కాటాలో కాంస్య పతకం సాధించారని పై విద్యార్థులు అందరూ 9 సంవత్సరముల నుండి 14 సం.లలోపు వారని వీరికి కెన్‌యు రియో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సినీనటుడు ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు కె.సుమన్, పలువురు క్రీడా ప్రముఖులు విజేతలకు బహుమతులను అందజేశారు. సత్య కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థిని విద్యార్థులను కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయిదేవ మణి కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## సీతం ఎన్‌సిసి బాలికల నమోదు




**మాధవధార, నవంబర్ 11 ప్రభాతవార్త**
సీతం ఇంజనీరింగ్ కళాశాల 2 (ఎ) బాలికల బెటాలియన్ ద్వారా ఎస్‌డబ్ల్యూ క్యాడెట్‌ల కోసం ఎన్‌సిసి నమోదు కార్యక్రమం విజయ నగరంలో ఎన్‌సిసి నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 200 మీటర్ల పరుగు, వైద్య (ఎత్తు, బరువు) ఇంటర్వ్యూ ఆధారంగా క్యాడెట్ల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. సుబేదార్ అప్పాసాహెబ్, సిపాయి మురళీకృష్ణ (పిఐ సిబ్బంది) 2(ఎ) బాలికల బెటాలియన్, ఎన్‌సిసి, విశాఖపట్టణం నుండి ఈ ఎంపికను నిర్వహించారు. డైరెక్టర్ డా.ఎం. శశిభూషణ్‌రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వి.లక్ష్మి, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఎస్.ప్రశాంత్, సిఎస్ఓ కె.సత్యనారాయణ, పిడి మహేష్, ఎన్‌సిసి క్యాడెట్‌లు పాల్గొన్నారు.

## సీతంలో క్రికెట్ పోటీలు



**మాధవధార, నవంబర్ 11 ప్రభాతవార్త**
విజయదుర్గ యూత్ సొసైటీ ప్రెసిడెంట్ కేశవపట్నం చంద్రిక ఆధ్వర్యంలో సీతం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్, కోకో, కబడ్డీ క్రికెట్ పోటీలు అంగరంగ వైభవంగా విద్యార్థులు అందరూ కోలాహలంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో న్యాయనిర్ణేతలుగా సీతం ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, వరూధిని, వెంకట్ లక్ష్మి, దామోదరం, మధు బాబు, సత్యవతి వ్యవహరించారు. ప్రత్యేక ఆకర్షణీయంగా విద్యార్థిని విద్యార్థులు వేషధారణలో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు. విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీకేవీధిలో వ్యవసాయ సలహా మండలి సమావేశం



**గూడెంకొత్తవీధి నవంబర్ 11 ప్రభాతవార్త**
గూడెంకొత్తవీధి మండలంలో రైతు భరోసా కేంద్రం వద్ద శనివారం వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు మాట్లాడుతూ రైతు భరోసా నగదు జమకాని రైతులు ఉంటే స్థానిక రైతు భరోసా కేంద్రం వద్దకు వెళ్లి నమోదు చేసుకోవాలని అలాగే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు నగదు పడని రైతులు పాడేరు ఐటీడీఏ కార్యాలయానికి వెళ్లి నమోదు చేసుకోవాలని, పీఎం కిసాన్ ఈకేవైసి పూర్తి కానీ రైతులు గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక సర్పంచు కొర్ర సుభద్ర ఎంపీటీసీ, బోర్డు సభ్యులు, ఐసీఆర్పీలు, విహెచ్ఏ పరమేష్ పాల్గొన్నారు.

అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించాలి.

## దేశ ప్రధానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి

**భీమునిపట్నం, నవంబర్11, ప్రభాతవార్త**



ఎంతో చరిత్ర ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా చేయాలని వైకాపా ప్రభుత్వం పన్నాగం పన్నుతుందని, అందుకే దేశ ప్రధానిగా విశాఖపట్నం విచ్చేస్తున్న సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి అని ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు దేశ ప్రధానికి రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రధాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యటనలో భాగంగా విశాఖపట్నం విచ్చేస్తున్న సందర్భంగా గంటా నూకరాజు పత్రికాముఖంగా పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకొని వచ్చారు. రాష్ట్రం విడిపోయిన తరువాత విభజన హామీలు నెరవేర్చలేదని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పిస్తామని నాడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల నైతిక హక్కు అని, ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకువాలని, దీనివలన కొన్ని వేల కుటుం బాలు ఆధారపడి ఉన్నాయని అన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ప్రజల చిర కాల వాంఛని, రైల్వే డివిజన్‌గా విశాఖను కేంద్రం ప్రకటించి తలలేని మొండెంలా చేసి మా ఆశలను అడియాసలు చేశాయని అన్నారు. దయచేసి డివిజన్‌తో కల్పిన విశాఖ జోన్‌ను ప్రకటిం చాలని కోరారు. రాష్ట్రంలో గూండాయిజం, రౌడీయిజం, భూ కబ్జాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ప్రతిపక్ష నాయకులపై అర్ధరాత్రి సమయాల్లో దాడులు చేయడం, అరెస్టులు చేయడం తప్పా ఈ మూడున్నరేళ్లలో ఒక్క అభివృద్ధి చేయలేదని, యువతకు ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రా లకు వలస వెళ్లిపోతున్నారని అన్నారు. ప్రజలు అభద్రతా భావంతో బ్రతుకుతున్నా రని, దేశ ప్రధానిగా రాష్ట్ర పరిణామాలపై దృష్టి సారించాలని గంటా నూకరాజు ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

## రహదారి కష్టాలు... చేయి చేయి కలిపిన విద్యార్థులు

### రహదారిని నిర్మించాలని డిమాండ్ చేస్తున్న ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు



**గూడెంకొత్తవీధి నవంబర్ 11 ప్రభాతవార్త**
గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఏకలవ్య పాఠశాల విద్యార్థుల కష్టాలు.. శ్రమదానంతో రహదారి నిర్మాణానికి చేయి చేయి కలిపిన విద్యార్థులు. వివరాల్లోకి వెళితే గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఏకలవ్య పాఠశాలకు కనీస రహదారి సౌకర్యం లేకపోవడం అనూహ్య సంఘటన. మండల కేంద్రంలో ఉన్నప్పటికీ కనీస రహదారి సౌకార్యానికి అధికారులు పట్టించుకోకపోవడంపై గాలికొండ ఎంపిటీసీ అంపురంగి బుజ్జిబాబు మండిపడ్డారు. చదువుకొని విద్యావంతులు కావలసిన విద్యార్థులు రహదారి బాగులేక శ్రమదానంతో రహదారి నిర్మించుకోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఆవేదనకు గురి చేస్తుందని, 500 మీటర్ల రహదారి నిర్మించడానికి ప్రజా ప్రజాప్రతినిధులు, అధికారులకు ఇబ్బందేంటని వివరణ ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏకలవ్య పాఠశాల వరకు రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు ఉన్నది చదువుకోవడానికి గాని రహదారులు నిర్మించుకోవడానికి కాదని అన్నారు.

## చందకలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

**ఆనందపురం, నవంబర్11, ప్రభాతవార్త**



చందక గ్రామ సచివాలయంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డా.కోరాడ శైలజ పాల్గొని 57 మందికి వైద్య సేవలు అందించారు. బీపీ షుగర్ హెచ్‌బి వివిధ రకాల పరీక్షలు చేశారు. వైద్యాధికారిణి కోరాడ శైలజ మాట్లాడుతూ ప్రతినెల రెండవ శుక్రవారం చందక గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా ఆపరేషన్ చేసుకున్న రోగులను. దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని సందర్శించి వారికి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. మధ్యాహ్నం పాఠశాల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి చందక సర్పంచ్ బంక శ్రీనుఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ ఐ.గోవిందరావు, సిహెచ్ఓ పావని, ఏఎన్ఎం మంగవేణి, ఆశ వర్కర్లు లక్ష్మి. అనసూర్య, రమణమ్మ పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**యలమంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త**
నాడు నేడు కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఫైర్ ఆఫీస్ కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కొరకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రమాకుమారి, ఎంపిపి బోదుపు గోవిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో అన్ని వస్తువులను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా స్కూల్లోని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ప్రతి ఒక్కరు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్ కిరణ్ పట్టణ పార్టీ అధ్యక్షుడు దొర, వార్డు ఇన్‌చార్జి నాయుడు స్కూల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా, మైనారిటీ సంక్షేమ దినోత్సవం

**అరకులోయ, నవంబర్ 11 ప్రభాతవార్త**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్ 1,3 ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యాపకులు మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ 2008 నుంచి నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, భారతదేశ తొలి విద్యా మంత్రి మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజున విద్యా దినోత్సవంతో పాటు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును అల్పసంఖ్యాకుల సంక్షేమ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎన్.నాగేశ్వరరావు, బి.గురవయ్య, ఎం.అనితకుమారి, ఎస్. రాజు, జి.సంధ్య, ఎస్.అప్పారావు, ఎస్.అన్నపూర్ణ, పి.శోభన్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పందనకు వినతుల వెల్లువ

### 118 ఫిర్యాదులు స్వీకరణ, సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ



**పాడేరు, నవంబర్ 11 ప్రభాతవార్త**
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లువెత్తా యి. రహదారులు నిర్మాణాలు, తాగునీటి సదు పాయాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు వ్యక్తి గత సమస్యలు, భూ సమస్యలపై 118 ఫిర్యా దులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్పందన సమస్యల పరిష్కారం కోర్టు కేసుల కౌంటర్ ఫైవు వేయడంలో అధికారులు చొరవ చూపాల న్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండలం మినుములూరు గ్రామానికి చెందిన లంకెల చిట్ట మ్మకు రూ.6,47,000, రైస్ అండ్ ఫ్లోర్ మిల్ ఏర్పాటు చేసుకొనుటకు, హుకుంపేట మండలం తాడిగిరికి చెందిన పరదాని నిరోషకు రూ.2 లక్షల మిల్లెట్ ఫ్లోర్ మిల్ ఏర్పాటు చేసుకొనుటకు, హుకుంపేట మండలం శోభకోట గ్రామానికి చెందిన పొలాసి భవానికి రూ.2 లక్షలు మిల్లెట్ ఫ్లోర్ మిల్ ఏర్పాటు చేసుకొనుటకు హెచ్ఓఇ ఋణాలు మంజూరు చెక్కులు శ్రీయుత జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ఎం రాజు, కె.వేణుగోపాల్, డిఇఓ డా.పి.రమేష్. రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, పంచాయితీ రాజ్ ఇఇలు కె.లావణ్య కుమార్, కొండయ్య పడాల్, అదనపు జిల్లా వైద్యాధికారి డా.కె.లీలాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభలో జగన్ ఏం చేస్తారో చూడాలి : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

**భీమునిపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కీలకమైన ప్రకటనలు చేస్తారని ఆ భగవంతుడిని ప్రార్థించామని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఉత్తరాంధ్రలోని ప్రముఖ దేవాలయాలైన అరసవిల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీకూర్మం, విజయనగరం పైడితల్లి అమ్మవారిని బి.వి.రామ్ కార్ ర్యాలీతో వెళ్లారు. తగరపువలసలో పాంప్లెట్లు (కరపత్రంలు) పంచి ప్రజలను చైతన్యపరిచి రేపు మోడీ సభకి రావాలని పిలుపునిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర పురోగతికి తగిన విధంగా ప్రధానమంత్రి ముఖ్య ప్రకటన చేయాలని ఆశిస్తున్నామన్నారు. విశాఖలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి ప్రకటించాలని దైవాన్ని కోరుతున్నామన్నారు. అదేవిధంగా స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు 2019 తర్వాత విశాఖలో జరిగిన భూ అక్రమాలపై సిబీఐ విచారణ జరిపించాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒక ప్రత్యేక కమిటీ వెయ్యాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానని ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖ బహిరంగ సభలో ఏం చేయబోతున్నారో చూడాల్సి ఉందన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం

**భీమునిపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త**
మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం పురస్కరించుకొని స్థానిక ఎస్. వి. ఎల్. ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ విద్యా దినోత్సవం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. ఇందులో పోస్టర్ ప్రజెంటేషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విభాగాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేటి విద్యార్థులకు ఎంతో ఆదర్శనీయమైన వ్యక్తి అన్నారు. ఐక్యుఎసి కోఆర్డినేటర్ శ్రీ రాజేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సిహెచ్ జ్యోతి, డా.ఎస్.అప్పలనాయుడు, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని ఓకే అంటే.. మరో సింగపూర్ మన విశాఖ

ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ సమగ్రాభివృద్ధి కోసం కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడంతో పాటు అందుకు అవసరమైన నిధులు మంజూరు చేసినట్టయితే విశాఖ మరో సింగపూర్ అవుతుందని ప్రముఖ పారిశ్రామిక వేత్త, సింబోసిస్ అధినేత ఓ.నరేష్‌కుమార్ అన్నారు. ఈమేరకు పలు అంశాలతో కూడిన వినతి పత్రం ఆయన ప్రధానికి అందించేందుకు సిద్ధమయ్యారు. విశాఖ నగరం నుంచి అంకపల్లె, భోగాపురం కొత్త విమానాశ్రయ ప్రాంతం వరకూ 6 ప్రధాన జంక్షన్లలో ఫ్లైఓవర్స్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. విమానాశ్రయం-ఆసియాతోపాటు మిడిల్ ఈస్ట్ కోసం తమకు ఓపెన్ స్కై పాలసీ అందిస్తోందన్నారు. పీక్ అవర్స్‌లో పరిమితిని తొలగించి దుబాయ్‌కి స్లాట్‌లను అనుమతిస్తోందన్నారు. కార్గో క్యారియర్‌లకు రాయితీ ఇవ్వాలని కోరారు. విమానాశ్రయం ల్యాండింగ్, పార్కింగ్ చార్జీలను మాఫీతోపాటు మెట్రోల నుంచి కార్గో తరలింపుపై సెస్ సబ్సిడీ, సింగపూర్, దుబాయ్, లండన్, ఆమ్‌స్టర్‌డామ్‌ల కార్గో హబ్‌లను కనెక్ట్ చేయడానికి వైజాగ్ వంటి టైర్ 2 నగరాల్లో హబ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా విశాఖ నుంచి హైద్, చెన్నై, బెంగళూరు, కలకత్తా, తిరుపతిల మధ్య 10 కొత్త హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టడాలని, అదేవిధంగా అరకు రైలు కోసం మరో 5 విస్టా డోమ్ కోచ్‌లు, ప్యాలెస్ ఆన్ వీల్స్ ను విశాఖ వరకూ పొడిగించాలని, విశాఖపట్నం ఆర్‌ఆర్‌బి పరీక్షలు, పత్రాల ధృవీకరణ విశాఖలోనే నిర్వహించేలా చూడాలని కోరారు. అదేవిధంగా రాజమండ్రి స్టాప్ ఓవర్‌తో వైజాగ్, విజయవాడల మధ్య 2 కొత్త ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ప్రవేశపెట్టాలని, విశాఖ హైదరాబాద్ వరకూ హైస్పీడ్ డెడికేటెడ్ కార్గో రైలును అందుబాటులోకి తీసుకురావాలని సరేష్ కోరారు. అంతేగాకుండా వంద కోట్లతో దువ్వాడ గోపాలపట్నం రైల్వే స్టేషన్ల అభివృద్ధి పరచాలని ఆయన ప్రధానిని కోరారు. అంతేగాకుండా విశాఖకు 5జి సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. విశాఖలోని ఐఐఎం క్యాంపస్‌కు నిధులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ మంజూరు చేయాలన్నారు. అలాగే విశాఖపట్నంలో సబ్‌మెరైన్ ల్యాండింగ్ కేబుల్, ఇంక్యుబేషన్ సెంటర్, యానిమేషన్ గేమింగ్ కోసం డేటా రెండర్‌ల ఏర్పాటుకు తగిన నిధులు మంజూరు చేయాలన్నారు. విశాఖకు ఇప్పటికే మంజూరైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, సైన్స్ మ్యూజియం, సమావేశ కేంద్ర,ం ఇండియా ట్రేడ్ ప్రమోషన్ సెంటర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్, బయోటెక్నాలజీ ఇంక్యుబేషన్ సెంటర్, ఆయుష్ ఆయుర్వేద కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

## విశాఖ ప్రగతికి ఇక హద్దులుండవు !

7వపేజీ తరువాయి

ఒక్క తుఫాను సమయంలో తప్ప విశాఖపై దృష్టి పెట్టని తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఉత్తరాంధ్రపై ఎనలేని ప్రేమ ప్రకటిస్తోంది. కాని, 2014-19 మధ్య కాలంలో కేంద్ర సర్కారు అండతో పెద్ద ప్రాజెక్టులేవీ విశాఖకు తీసుకురాలేకపోయింది. తెలుగుదేశం గద్దె దిగిపోయాక నేడు పరిస్థితి ఉత్తరాంధ్రకు అనుకూలంగా మారింది. రూ.460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ సమగ్రాభివృద్ధి రైల్వే రంగంలో బహుముఖ ప్రగతికి దారితీస్తుంది. ప్రధాని మోదీ శనివారం శంకుస్థాపన చేయనున్న రైల్వేస్టేషన్ ప్రాజెక్టు విశాఖపట్నం శరవేగంతో అభివృద్ధిచెందుతున్న దశలో రావడం ఉత్తరాంధ్ర అభ్యుదయానికి రైలింజన్‌లా పనిచేస్తుంది. తెలుగుదేశం తన పాలనా కాలంలో విశాఖకు ఎలాంటి ప్రధాన ప్రాజెక్టు తీసుకురాలేకపోయింది. కాని ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో వైజాగ్‌కు ముఖ్య ప్రాజెక్టుకు ఏదీ రాకూడదని చంద్రబాబు అండ్ కంపెనీ కోరుకోవడం విడ్డూరంగా ఉంది. బతుకు దెరువు కోసం వచ్చిన అన్ని ప్రాంతాల ప్రజలను అక్కున చేర్చుకునే విశాఖపట్నం ప్రగతి ఇక నుంచి అనూహ్యరీతిలో ముందుకు సాగుతోందని ప్రధాని పర్యటన సూచిస్తోంది.

### నేడు ప్రధాని చేతుల మీదుగా.. రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

7వపేజీ తరువాయి

మధ్య రెండు లైన్ల రహదారిని ప్రధాని జాతికి అంకితం చేస్తారు. తూర్పు తీరంలో 2917 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఓఎన్జీసీ యూ ఫీల్డ్, 385 కోట్ల రూపాయలతో గుంతకల్లులో ఐఓసీఎల్ చేపడుతున్న గ్రాస్ రూట్ డిపో నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. విజయవాడ- గుడివాడ- భీమవరం-నిడదవోలు రైల్వే లైన్, గుడివాడ-మచిలీపట్నం, భీమవరం-నర్సాపురం 221 కిలోమీటర్ల మార్గం తదితర అభివృద్ధి పనుల్ని వేదిక వద్ద నుంచే ప్రధాని ప్రారంభిస్తారు. 7వేల 614 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ఈ పర్యటనలో మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాన వేదిక వద్ద దాదాపు 60వేల మంది కూర్చునేలా, మిగిలిన వారు అనుబంధ మైదానంలో డిజిటల్ తెరలు ద్వారా కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రధాని భద్రతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర బలగాలన్నీ కలిపి దాదాపు పదివేల మంది పాలు పంచుకుంటున్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల నుంచి జనాన్ని పెద్ద ఎత్తున తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. సభలో ప్రధాని దాదాపు 40 నిమిషాలు ప్రసంగిస్తారని సమాచారం. ప్రధాని విశాఖ పర్యటన ఖరారు అయినప్పటి నుంచి రైల్వే జోన్‌పై కీలక ప్రకటన వచ్చే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే విశాఖ చేరుకున్న తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే స్టేషన్, వాల్తేర్ జీఎం వైర్‌లెస్ కాలనీ, ఇతర స్థలాలను సందర్శించారు. ప్రధాని లేదా రైల్వే మంత్రి రైల్వే జోన్ కార్యాలయాన్ని ప్రారంభించే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విశాఖ వాసులతో పాటు రా ష్ట్ర ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

## పోలీసుల దిగ్బంధంలో విశాఖ

7వపేజీ తరువాయి

బందోబస్తును ఏర్పాటు చేశారు.

### భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ టూర్ నేపథ్యంలో ఏపీ డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ముందస్తుగా పరిశీలించారు. ఏయూ సమావేశ స్థలం, హెలిప్యాడ్, ఐఎన్ఎస్ డేగ, ఐఎన్ఎస్ చోళ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఉన్నతాధికారులకు భద్రతా అంశాలపై పలు సూచనలు చేశారు. ప్రధాని ఎయిర్‌పోర్టులో ఆహ్వానం నుంచి రోడ్ షో ప్రాంతాలను కలియతిరిగారు. ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టారనే అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రధాని వచ్చిన దగ్గరనుంచి తిరుగు ప్రయాణం వరకు పగడ్బంధీ వ్యూహాంతో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

### ఏయూ వద్ద హెలీప్యాడ్లట్రైల్స్...

విశాఖలో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏయూ ప్రాంగణంలో నేవీ అధికారులు మూడు హెలీ ప్యాడ్లను ఏర్పాటు చేశారు. శనివారం ప్రధాని ప్రసంగించనున్న సభకు దగ్గరలో హెలీప్యాడ్లను ఏర్పాటు చేసి ట్రైల్స్‌ను కూడా నిర్వహించారు.

### స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటీ నేతల అరెస్ట్

విశాఖలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు చేపట్టిన నిరసనలను పోలీసులు అడ్డుకొన్నారు. స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటీ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## ఖరారైన పీఎం, సీఎం బహిరంగసభ వివరాలు

7వపేజీ తరువాయి

ప్రధాని మోదీ సభా స్థలికి చేరుకుంటారు. 10.20 గంటల వరకు ప్రధానికి సాదర స్వాగతం కార్యక్రమం వుంటోంది. 1025 గంటల వరకు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభోపన్యాసం చేస్తారు. 10.25 గంటల నుంచి 10.32 గంటల వరకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడతారు. 10.32 గంటల నుంచి 10.50 గంటల వరకు విశాఖ ఫిషి ంగ్ హార్బర్, ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి, షీలానగర్ పోర్టు రోడ్‌ను జాతికి అంకితం చేయడం, విశాఖ రైల్వేస్టేషన్ నవీకరణ, శ్రీకాకుళం-అంగుల్ ప్రాంత పైపులైన్ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాన చేస్తారు. అదే సమయంలో పాతపట్నం-నరసన్నపేట 2ఎల్, పీఎస్ పనులతో పాటు ఓఎన్జీసీ ఈస్ట్రన్ ఆఫ్‌షోర్ పనుల్ని జాతికి అంకితం చేస్తారు. ఆ సమయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఉంటోంది. అనంతరం 10.50 గంటల నుంచి 11.30 వరకు ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. 11.30 గంటలకు బహిరంగ సభ వేదిక నుంచి ప్రధాని మోదీ విశాఖ విమానాశ్రయానికి బయల్దేరతారని ఎస్పీజీ అధికారులు పంపిన సమాచారంలో పేర్కొన్నారు.

## వేదికపై ఆ 9 మంది..

7వపేజీ తరువాయి

నారాయణరెడ్డి, బీజేపీ సీనియర్ నేత రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, కేం ద్రమంత్రి అశ్విని వైష్ణవ్, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌లు మాత్రమే వేదికపై ఆశీనులు కానున్నారు.

## మాటలకే పరిమితం- మఠం భీమవరంరోడ్డు నిర్మాణం

### రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న నలభైగ్రామాల గిరిజనులు



కొయ్యూరు, నవంబర్11, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల మఠం భీమవరం-వై.రామవరం రోడ్డు నిర్మాణం మాటలకే పరిమితమైంది తప్పా ఇంకా చేతలుకానరాలేదంటూ స్థానిక గిరిజనులు ఎద్దేవాచేస్తున్నారు. మండలకేంద్రానికి సుదూరంగా వై.రామవరంనకు దగ్గరగా ఉన్న మఠంభీమవరం పంచాయితీలోని పలుగ్రామాలు, చుట్టుప్రక్కలగ్రామాల ప్రజలు వై.రామవరం తదితర బయగ్రపంచానికి రావాలంటే ఈ రోడ్డుపైనే ఆధారపడాల్సిందే. వై.రామవరం నుండి మఠంభీమవరం వరకు సుమారు 15కి.మీ.ల పొడవుగల ఈ రోడ్డు నిర్మాణానికి గతంలో అటవీశాఖ, ఆర్‌అండ్‌బి అధికారులు సంయుక్తంగా సర్వేకూడా నిర్వహించియున్నారు. దీనితో అప్పట్లో రోడ్డునిర్మాణం ప్రారంభమవుతుందేమోనని స్థానిక గిరిజనులు ఎంతో ఆశపడ్డారు. కాని నేటికీ ఈ రోడ్డునిర్మాణపనులు కార్యరూపందాల్చలేదు సరికదా, ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మరింత శిథిలమైంది. దీనితో ఈ రోడ్డుపై ఆధారపడిఉన్న గ్రామాల గిరిజనులు బయటప్రపంచానికి రాలేక సతమతమైపోతున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వాహనాల రాకపోకలమాటెలా ఉన్నా, కనీసం కాలినడకకు కూడా అనుకూలంగాలేదు. దీనితో తమరోడ్డు నిర్మాణంకోసం పట్టించుకోని పాలకులను నిలదీయడానికి ఈ ప్రాంతగిరిజనులు సమాయత్తమవుతున్నారు.

## సింగరాళ్లపాడు రామాలయ నిర్మాణానికి స్థలపరిశీలన

కొయ్యూరు, నవంబర్11, ప్రభాతవార్త

తిరుమల,తిరుపతిదేవస్థానం నిధులతో సమరసతసేవాఫౌండేషన్ పర్యవేక్షణ, ఆధ్వర్యంలో మండలంలోని చింతలపూడి పంచాయితీ, సింగరాళ్లపాడు గ్రామంలో నిర్మించనున్న రామాలయానికి శుక్రవారం ఎస్‌ఎస్‌ఎఫ్ ప్రతినిధులు స్థలపరిశీలన చేసారు. స్థలపరిశీలనకు వచ్చిన ఉత్తరాంధ్రజిల్లాల కన్వీనర్ గంగాధర్, మండలధర్మప్రచారక్ సన్యాసిరావు, ప్రతినిధులు రమాదేవి, లింగమూర్తి, టిటిడిధర్మప్రచారక్ పద్మరాజు తదితరులను గ్రామపెద్దలు ఉల్లిసూరిబాబు, వెంకటేశ్వర్లు, కనకరాజు తదితరుల నేతృత్వంలో గ్రామస్థులు గిరిజనసాంప్రదాయబద్ధంగా స్వాగతంపలికారు.

## నక్కపల్లి డిగ్రీ కళాశాలకు స్థలపరిశీలన

నక్కపల్లి, నవంబర్11,ప్రభాతవార్త



ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నక్కపల్లి నూతన డిగ్రీ కళాశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిశీలన విషయమై శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ నక్కపల్లి వచ్చారు. ఈమేరకు నక్కపల్లి డిగ్రీ కళాశాలకు వచ్చిన కమిషనర్ పోలా భాస్కర్‌కు ప్రిన్సిపాల్ శివయ్య, అధ్యాపకులు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, తహశీల్దార్ సుబ్రహ్మణ శాస్త్రి స్వాగతం పలికారు. అనంతరం స్థలం లేక జూనియర్ కళాశాలలో నడపబడుతున్న తరగతుల వివరాలను పరిశీలించారు. ప్రధానంగా ప్రిన్సిపాల్‌ని నూతన డిగ్రీ కళాశాల విషయమై ఏఏ గ్రూపులు నడుపబడుతున్నాయి. ఎంతమంది అధ్యాపకులు ఉన్నారు. విద్యార్థుల శాతం ఉంది అనేది అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు ప్రస్తుతం ఎక్కడ నుంచి వస్తున్నారు ఆరా తీశారు. కొన్నిగ్రూపుల్లో విద్యార్థులు చేరలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆ గ్రూపులు తక్షణమే తొలగించి, ఆసక్తి ఉన్న గ్రూపులకు విద్యార్థులు చేరేటట్లు ప్రయత్నించాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి అధ్యాపకులు డిప్యూటేషన్‌పై వచ్చి తరగతులు బోధించడం కంటే దగ్గరలో ఉన్న కాకినాడ జిల్లా తుని డిగ్రీ కళాశాల నుండి తరగతులు బోధించేందుకు వచే ్చటట్లు చర్యలు తీసుకోండని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. అనంతరం డిగ్రీ కళాశాల స్థల విషయమై ప్రిన్సిపాల్ గుర్తించిన స్థల వివరాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఆ స్థలం అనుకూలంగా ఉంటుందని, జాతీయ రహదారి ప్రక్కనే అటు కేజీబీవి, ఇటు ఐసిడిఎస్, వెటర్నరీ ఆస్పత్రిని ఆనుకొని కళాశాల ఉంటుందని, అందుకు పంచాయితీ తీర్మాణం కూడా ఇచ్చామని చెప్పారు. సంతోషం వ్యక్తం చేసిన కమీషనర్ పోలా భాస్కర్ వేగవంతంగా సర్వేచేసి ఆస్థలాన్ని కళాశాలకు అప్పజెప్పాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి ఆర్.ఐ, నరి ్సంగరావులకు సూచించారు. స్థలం ఎంత వేగంగా అప్పచెబితే అంతవేగంగా పనులు ప్రారంభమవుతాయని, ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా నక్కపల్లిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కమీషనర్ పోలా భాస్కర్ పరిశీలించారు. ఈమేరకు నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రం వివరాలు, బిఎల్‌ఓలు, ఓటర్ల వివరాలు ఎన్నికల డి.టి తాతాచార్యులు ఆయనకు వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని, ఓటు హక్కు కోలో ్పయామనే పరిస్థితి ఉండకూడదని చెప్పారు. ప్రతీ ఒక్క బిఎల్‌ఓకు బాధ్యతగా అర్హత కలిగిన వారు ఓటు హక్కు వినియోగించుకునేటట్లు కృషిచేయాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మైగ్రేషన్ ఉన్నవారిని జాబితా నుంచి ఎప్పటికప్పుడు తొలగించేటట్టు చర్యలు తీసుకోవాలని ఎన్నికల డి.టికి ఆదేశించార. ఆఫ్‌లైన్‌లోని, ఆన్‌లైన్‌లోని ఓటర్ల నమోదు నిర్లక్ష్యం కాకూడదని, నమోదు చేసుకునేటట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇదిలా ఉండగా త్వరలో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న బిఎల్‌ఓలకు, ఎన్నికల నిర్వాహణ బాధ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు ఎప్పటికప్పుడు వాటి స్థితిగతులను పరిశీలించేటట్టు చూసుకోవాలని విఆర్వో కామరాజు సచివాలయ సిబ్బందికి సూచించారు.

## తొలిసారిగా భారీ నిధులతో ప్రధాని విశాఖలో అడుగులు

జ్ఞానాపురం, నవంబరు 11, ప్రభాతవార్త

మోదీ రాకతో నగరంలో సందడి నెలకొంది. పాలకపక్షం ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికేందుకు నేవీ ప్రాంతాలతో పాటు నగరమంతా సుందరంగా తీర్చిదిద్దారు. ఏ నోట విన్నా ప్రధాని నరేంద్రమోదీ విశాఖ పర్యటన కోసమే చర్చించుకుంటున్నారు. తూర్పు నావికాదళం కూడా పర్యటన వివరాలు బహిర్గతం చేయనప్పటికీ పూర్తిస్థాయి రక్షణ వ్యవస్థకు చెందిన సమాచారంపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. నేవీలో వేలాది కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అణుఇందన జలంతర్గాములు, ఇతర దేశీయ సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై చర్చించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. నగరవ్యాప్తంగా అనేక చర్చలు సాగుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ కోసం ఉద్యమిస్తున్న కార్మికులు కుటుంబాలతో సహా శుక్రవారం రోడెక్కారు. మోదీ శనివారం జరిగే బహిరంగ సభలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని చెప్పాలని వారంతా కోరుతున్నారు. దీనిపై వైఎస్సార్‌సిపి ఎలాంటి ప్రకటన చేయడం లేదు. ప్రధానంగా మరో చర్చ కూడా సాగుతుంది. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటన కూడా మోది బహిరంగ సభలో ప్రకటిస్తారని చెబుతున్నారు. దీనిపై రైల్వేశాఖకు ముందస్తుగా ఎలాంటి ఆదేవాలు గాని, ఏర్పాట్లు కాని చేయమని ఆదేశాలు లేవని తెలుస్తుంది. కాని వైర్‌లెస్ కాలనీలో దక్షిణమధ్య రైల్వే జోన్ ఏర్పాటు కోసం స్థల సేకరణ జరిగినట్టు దానికి కూడా మోది శంకుస్తాపణ చేయనున్నట్టు లీక్‌లు వినిపిస్తున్నాయి. అద్భుతంగా విశాఖ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు చేపట్టేందుకు అవసరమైన నిదులను మంజూరు చేయనున్నారు. ఈ భారీ ప్రాజెక్టు పనులనుసకాలంలో జరిగేలా నేరుగా పిఎంఒ కార్యాలయమే చర్యలు తీసుకోనున్నట్టు తెలుస్తుంది. మోది రాత్రి 7 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఐఎన్ఎస్ డేగాలో దిగిడం ... అక్కడ నుంచి రోడ్‌షో నిర్వహించి తూర్పు నౌకాదళంలో ఉన్న ఐఎన్ఎస్ చోళలో ప్రధాని బస చేయనున్నారు. శుక్రవారం రాత్రి డిన్నర్ సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకంగా కలిసే అవకాశాలున్నాయి. రాత్రి ఏదైనా అవాంతరాలు ఏర్పడితే శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పవన్ కళ్యాణ్ ప్రధానితో నేరుగా మాట్లాడనున్నారు. దీనికోసం సిటీ పోలీస్ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తోంది. నేవీలో బసచేస్తున్న ప్రధానిని కలిసేందుకు తూర్పు నావికాదళం కూడా పవన్‌కు ప్రత్యేక పాస్‌ను ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. శనివారం ప్రధాని సుమారు 9 ప్రధాన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టనున్నారు. విశాఖకు రూ. 15వేల 233 కోట్లు ...ఎన్నడు లేనివిధంగా బారీ బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం విశాఖకు కేటాయించింది. ఈ నిధులు మంజూరు చేయాలని ఏ రాజకీయ పార్టీలు డిమాండ్ చేయనప్పటికీ కేంద్ర ప్రభుత్వ అదినేత నరేంద్ర మోదీ ఈ నిధులతో విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందించినట్టు ప్రజలు విశ్వసిస్తున్నారు. ఈ నిధులతో రైల్వే, పోర్టు, రహదారులు వంటి పలు ప్రాజెక్టులకు శనివారం మోదీ శంకుస్థాపనలు చేయనున్నారు. పాతట్నం నుంచి నరసన్నపేటల మధ్య ఏర్పాటు చేసిన రెండు లైన్ల రహదారిని ప్రధాని జాతీకి అంకితం చేయనున్నారు. తూర్పు తీరంలో రూ. 2917 కోట్లతో అభివృద్ధి చేసిన ఓఎన్‌జీసి యూ ఫీల్డ్ అబివృద్ది పనులు, రూ. 385 కోట్లతో గుంతకల్లులో చేపడుతున్న గ్రాస్ రూట్ డిపో నిర్మాణాలు ప్రారంబంకానున్నాయి. రైల్వేస్టేషన్ ఆధునీకరణ.. విశాఖ రైల్వేస్టేషన్‌ను రూ.460 కోట్లతో ఆధునీకరించనున్నారు. ప్రస్తుతం ఉన్న రైల్వేస్టేషన్ పూర్తిగా తొలగింపు చేయడమే, దానికి మరింతగా ఆదునీకరించడమో చేయనున్నట్టు తెలుస్తుంది. జ్ఞానాపురం వైపు పూర్తిస్థాయిలో విస్తరణ పనులు చేపట్టనున్నట్టు రైల్వేవర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం 8 ప్లాట్‌ఫారాలు అందుబాటులో ఉండగా మరో రెండు ఫ్లాట్‌ఫారాలు ఏర్పాటు చేయాలన్న కేంద్ర నిర్ణయాన్ని ఈ నిదులతో ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తుంది. ఈ పనులకు కూడా నరేంద్ర మోదీ శంకుస్థాపన పనులు చేయనున్నారు. రైల్వేస్టేషన్ రెండస్థులతో నిర్మించి ఆధునిక సదుపాయాలతో షాపుల ఏర్పాట్లు, ఇతర మౌళిక సవతుల ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తుంది. దీని కోసం ఇప్పటికే రైల్వే జనరల్ మేనేజర్‌తో పాటు వాల్తేరు డివిజన్ మేనేజర్ సత్‌పతి ఏర్పాట్లలో బిజీబిజీగా ఉన్నారు.

## మహిళ ఆత్మహత్య

నక్కపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని నెల్లిపూడి -ఉద్దండపురం మామిడి తోటల్లో ఒక మహిళ చెట్టుకు చీరతో ఉరి వేసుకుని వేలాడు తున్న మృతదేహాన్ని పోలీసులు శుక్రవారం ఉదయం గుర్తించారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వేంపాడుకు చెందిన పిల్లి నాగమణి (37) వివాహం చేసుకోలేదు. ఏమి జరిగిందో ఏమో తెలియదు ఇంటికి రాకపోవడం, శుక్రవారం ఉదయానికి తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఉండడంతో అటువైపు వెళ్లిన స్థానికులు గుర్తించారు. స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన సిఐ నారాయణరావు ఎస్ఐ శిరీష చేరుకొని కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. ఆత్మహత్య లేక ఏమైనా సంఘటన జరిగిందా అనే అనుమానంతో సిఐ నారాయణరావు క్లూస్ టీమ్‌ను అనకాపల్లి నుంచి రప్పించి పూర్తిస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. నాగమణి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శిరిషా స్థానిక విలేకరులకు తెలిపారు.

## పెదమాకారం 'ఆశ్రమ'లో జాతీయ విద్యాదినోత్సవం

కొయ్యూరు, నవంబర్11, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలోని పెదమాకారం బాలికల ఆశ్రమపాఠశాలలో జాతీయవిద్యాదినోత్సవం సందర్భంగా దేశతొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్‌కలాంఆజాద్ పుట్టినరోజు పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి హెచ్‌ఎం దేవేశ్వర్రావు, ఉపాధ్యాయబృందం పూలమాలలువేసి నివాళులర్పించారు.

## క్రీడల్లో మంచి ప్రతిభకనబరిచి అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ - క్రీడాకారుల ఎంపిక పోటీలను ప్రారంభించిన కలెక్టర్,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,నవంబర్ 11,ప్రభాతవార్త:



క్రీడలు వలన మానసిక ప్రశాంతత,ఆరోగ్యంగా ఉంటారని క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులంతా మంచి ప్రతిభ కనబరిచి జాతీయ,అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపు నిచ్చారు.అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిధులుగా పాల్గొని క్రీడా కారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదలతో ఉన్నత స్థాయికి క్రీడల్లో ఎదగాలన్నారు.ఈ సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రోత్సాయిస్తుందన్నారు.ప్రతిభా వంతులను ప్రోత్సాయించేందుకే మండల స్థాయి నుంచి నియోజకవర్గ,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని దీనిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.అలాగే క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి మరింత ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.అలాగే పాడేరు టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు హెల్త్ కేర్ జిమ్ నిర్వాహకులు ఆధ్వర్యంలో బాడీ కేర్ జిమ్ ద్వారా ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ క్రీడలకు ప్రోత్సాహకంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎస్‌జిఎఫ్‌ఐసెక్రటరీ పాంగి సూరిబాబు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి డాక్టర్ రమేష్,పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి తదితరులు ప్రసంగించారు.ఈ క్రీడాకారుల ఎంపిక పోటీల్లో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి బెలూన్లను ఆకాశంపైకి ఎగురవేసారు.సూరిబాబు మాట్లాడుతూ ఇక్కడ ఎంపిక చేసిన క్రీడాకారులను అల్లూరి,అనకాపల్లి,విశాఖపట్నం మూడు జిల్లాలు కలిపి ఉమ్మడిగా ఈ ఏడాది ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్‌జిఎఫ్‌జి కార్యదర్శి సూరిబాబు తెలిపారు. బాలీబాల్,కోకో, కబడ్డీ,త్రోబాల్,యోగా,షటిల్‌బ్యాట్మెంటల్,అథ్లెటిక్స్ తదితర క్రీడలకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని సూరిబాబు తెలిపారు.సమావేశం అనంతరం క్రీడాకారుల ఎంపిక సంబందించిన క్రీడాపోటీలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే పరిచరం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి,హెచ్‌ఎం కె.కృష్ణమూర్తి,పిడిలు,పిఇటిలు పూర్ణచంద్రరావు,హెచ్‌ఎంలు,సర్పంచులు,క్రీడా కారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీకి ఆంధ్ర రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదు




నక్కపల్లి, నవంబర్ 11

ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రరాష్ట్రంలో పర్యటించే అర్హత లేదని ఈరోజు రేపు విశాఖపట్నం పర్యటనను నిరసిస్తూ నక్కపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో సిఐటియూ కార్యాలయం నుంచి ఉపమాక ముఖద్వారం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు, మండల కార్యదర్శి ఎంరాజేష్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం చేశారని 32 మంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర బీజేపీ ప్రభుత్వం కారుచౌకగా అమ్మేస్తున్నారని పూర్తిస్థాయిలో రైల్వేజోన్ ప్రకటించకుండా రాష్ట్ర రాజధానికి పోలవరం ప్రాజెక్టుపూర్తిచేయడానికి నిధులు కేటాయింపు చేయకుండా ద్రోహం చేస్తున్నారని ఈ విధంగా రాష్ట్రానికి ద్రోహం చేసిన ప్రధానమంత్రి ఏవిధంగా విశాఖపట్నంలో పర్యటన చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఇంత ద్రోహం చేసిన ప్రధానిని ప్రశ్నించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విధంగా స్వాగతం పలుకడం కేంద్రం చేసిన ద్రోహంలో రాష్ట్రప్రభుత్వం కూడా భాగస్వామ్యం అయినట్లు అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి విశాఖపట్నం పర్యటనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్‌బాబు, వీర్రాజు, నాగేశ్వరరావు, తాతాజీ, రామకృష్ణ, అప్పలరాజు, వీరన్న. జాన్, బాపూజీ, బాలయ్య రాజు. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంక్ మెట్ల నిర్మాణానికి శంకుస్థాపనలు

పాయకరావుపేట, నవంబర్ 11

ప్రభాతవార్త



పాయకరావుపేటలో వాటర్‌ట్యాంకు మెట్ల నిర్మాణానికి సర్పంచ్ గారా ఉషశ్రీప్రసాద్, ఉపసర్పంచ్ జగతాభవానీ శ్రీనివాస్‌లు శుక్రవారం శంకుస్థాపన చేసారు. స్థానిక అరటికాయల మార్కెట్‌లో సుమారు 10 ఏళ్ళక్రితం నిర్మించిన రెండువాటర్‌ట్యాంకుల మెట్లు పూర్తిగా పాడై శిధిలావస్థకు చేరుకున్నాయి. దీంతో గతకొంతకాలంగా వాటర్‌ట్యాంకు క్లీనింగ్ చేసే అవకాశం లేకుండా పోయింది. పట్టణ ప్రజలు క్లీనింగ్‌లేని వాటర్‌ను తాగేవారు. అప్పుడప్పుడు అతికష్టంమీద వాటర్‌ట్యాంకు క్లీన్ చేసేవారు. ఈ నేపధ్యంలో పాడైపోయిన వాటర్‌ట్యాంకు మెట్లస్థానంలో కొత్తమెట్లు నిర్మించాలని గ్రామపంచాయితీ తీర్మానం చేసింది. ఈ తీర్మానం మేరకు వాటర్‌ట్యాంకు మెట్లకు శంకుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈవో చంద్రశేఖర్, వార్డుసభ్యులు నారపురెడ్డిపద్మ, జగతాశ్రీను, భీమిరెడ్డిబాబ్జి, నూకరత్నం, తాటిపాకలోవరాజు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొర్ఛపోయిన ఆటోడ్రైవర్ - తృటిలో తప్పిన ప్రమాదం



పాయకరావుపేట రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో నామవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ అప్పారావు (35) ఆటోనడుపుతూ ఉన్నట్టుండి మొర్ఛపోయాడు, నామవరం హైవేపై ఈ సంఘటన చోటుచేసుకుంది. వెంటనే డ్రైవర్ ఆటోలో నుంచి క్రింద పడిపోవడంతో ఆటో డివైడర్‌ను ఢీకొంది. ఆసమయంలో ప్రయాణికులు ఎవరూ ఆటోలో లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. ఆటోలో నుంచి కిందపడిపోయిన డ్రైవర్ అప్పారావుకి తీవ్రగాయాలు తగలడంతో స్థానికులు 108 సిబ్బందికి పోన్‌చేసారు. 108 సిబ్బంది పైలట్‌రాము, గౌరీలు సకాలంలో సంఘటన స్థలంనకు వచ్చి 108 వాహనంలో తునిప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## నరేంద్రమోదీ గోబ్యాక్ అంటూ కాంగ్రెస్ పార్టీ నిరసనలు

పాయకరావుపేట, నవంబర్ 11

ప్రభాతవార్త



పిసిసి అధ్యక్షులు శైలజానాద్ ఆదేశాలమేరకు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భూర్తిఏసు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నరేంద్రమోదీ గోబ్యాక్ అంటూ ప్లేకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సంధర్భంగా యేసు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రానికి ఎలాంటి సహకారం అందించని నరేంద్రమోదీ విశాఖపట్నంలో అడుగు పెట్టడానికి అర్హుడుకాదని విమర్శించారు. ఆంధ్రాకు ప్రత్యేక హోదా ఇస్థామని హామీ ఇచ్చారని పోలవరం నిర్వాసితులకు ప్రత్యేకప్యాకేజీ ఇస్థానన్న హామీ నెరవేర్చలేదని ఇలా అన్నిరకాలుగా మోదీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు బంగారిఅప్పారావు, వెంకటరమణ, గణేష్, అప్పారావు, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

## భూములు రేట్లు అమాంతంగా పెంచేశారు

### జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్



పాయకరావుపేట, నవంబర్ 11

ప్రభాతవార్త

రాష్ట్రంలో భూములరేట్లు అమాతంగా పెంచేశారని భూకుంభకోణాలు చేసి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసారని ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపట్ల జనసేన రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ మండిపడ్డారు. శుక్రవారం పాయకరావుపేట జనసేనపార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో బోడపాటి శివదత్ మాట్లాడారు. ఇప్పటివరకూ ఇళ్లుకట్టిన దాఖలాలు లేవన్నారు. 10 లక్షలుగా ఉండే భూముల విలువను భూకుంభకోణాలు చేసి ఇష్టానుసారంగా 50 లక్షలవరకూ పెంచిన ఘనత వీరిదేనని అన్నారు. ఇళ్ళుకట్టడం మానేసి విగ్రహాలను కడుతున్నారని విమర్శించారు. ఈనెల 12, 13 తేదీలో పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి ఆధ్వర్యంలో జగనన్న మోసంపేరిట ఎక్కడెక్కడ ఇళ్ల కట్టేందుకు భూసేకరణచేసారో అన్నివివరాలు సేకరించి బైటపెడతామన్నారు. ఈ విషయంపై ఆడిట్ నిర్వహిస్థామని ఎంతమందికి ఇళ్ల ఇచ్చారో తేటతెల్లం చేస్థామన్నారు. వీరి మోసాలు బైటపడతాయని అడ్డుకుంటున్నారని అన్నారు. జగనన్న ఇళ్ళుపేరు చెపితే పేదలకు కన్నీళ్లు మిగిలాయని అన్నారు. మీరుచేసిన వాగ్ధానాలను ప్రజలకు వాస్తవాలుగా తెలియచేయాలని శివదత్ తెలిపారు. ప్రభుత్వం అవినీతి భూసేకరణ పేదలు పడుతున్న కష్టాలు తెలుసుకునేందుకు ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు గెడ్డంచైతన్య తెలియచేసారు. కార్యక్రమంలో పల్లెదుర్గారావు, రాజారమేష్, అరట్లకోటగ్రామసర్పంచ్ అప్పలనర్స, జగ్గన్నదొర, ఆచంటిదొర, శివలంకనాగమల్లి, బిఎస్ఎన్ పాల్గొన్నారు.

## ప్రజాసంకల్ప యాత్ర ఫలితం, గిరిపుత్రులకు భూమి హక్కు పత్రం

### డౌనూరు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీలో వైసిపినేతలు

కొయ్యూరు, నవంబర్11, ప్రభాతవార్త

నాడు ప్రతిపక్షనేతహోదాలో జగన్‌చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఫలితమే నేడు గిరిజనులకు అటవీభూమిపై హక్కుపత్రాల మంజూరవడానికి కారణమంటూ ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని డౌనూరుసచివాలయ పరిధిలోని అర్హులైన 175మంది గిరిజనరైతులకు ఆర్ఓఎఫ్ఆర్‌పట్టాలను పంపిణీచేసారు. నేతలు మాట్లాడుతూ-దశాబ్ధాలుగా పోడుభూములను సాగుచేసుకుంటున్న రైతులు తాము సాగుచేసుకుంటున్న భూములపైమాత్రం హక్కుపొందలేక పోయేవారని, ఈ విషయాన్ని ప్రజాసంకల్పయాత్రలో తెలుసుకున్న జగన్, అధికారంలోనికి వచ్చిన మరుక్షణమే అమలుజరిపి ఆర్ఓఎఫ్ఆర్‌పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములపై వారికి హక్కు కల్పించిన ఘనత దివంగతసిఎం రాజశేఖరరెడ్డికీ, అటుపై ఆయన తనయుడు ప్రస్తుతసిఎం జగన్‌కే దక్కుతుం దన్నారు. వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించడంలో తనతండ్రి మాదిరిగా సిఎంజగన్ ముందువరసలో ఉంటారన్నారు. కరోనాను కూడా జయించి, రాష్ట్రంలో కుల,మత,వర్ణ, వర్గ,రాజకీయ,ప్రాంత విభేదాలు లేకుండా సంక్షేమపథకాలు అందరికీ అందిస్తున్న ఘనత జగన్‌దేనన్నారు. కార్యక్రమంలో డౌనూరు, మూలపేట సర్పంచులు పొట్టికభవాని, రావుల వెంకటలక్ష్మి, వైసిపినేతలు గజ్జయదొర, గాడిసత్తిబాబు, సురేష్ పట్నాయక్, పొట్టికపోతురాజు, బండిసుధాకర్, నేబులలక్ష్మణ రావు, నీలాపుసూరిబాబు, దుచ్చరిబుజ్జి,చినపోతురాజు, వైస్ సర్పంచ్ రాజుబాబు,చిన్నబ్బాయి, రావుల సింహాచలం, వార్డు మెంబర్లు హనుమంతరావు, పాపారావు, భవాని. పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

మా క్లయింట్ అయిన శ్రీ కఠారి మల్లిఖార్జున సత్యనారాయణరాజు గారు ఇచ్చిన భోగట్టా అనుసారం ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని క్రయము పొందుటకు నిర్ణయించుకుని, సదరాస్తికి యజమానులైన దారపునేని రజితచౌదరి గారు క్రయపురోణి మా క్లయింట్ పేరున వ్రాయించి ఇవ్వడమైనది. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిస్ట్రీ చేయించుకొనగలందులకు మా క్లయింట్ నిర్ణయించుకొనినందున, సదరు విషయమై ఎవరికైనను ఎటువంటి క్లయిములు, జప్తులు, తనఖాలు, ఛార్జీలు వగైరాలు ఏమివున్నను ఈ క్రింది అడ్రస్‌కు ఒక వారం రోజులలోపు వ్రాతపూర్వకంగా తగు ఆధారములతో తెలియ పరచగలరని యావన్మందికి తెలియచేయడమైనది. ఒకవేళ ఎటువంటి అభ్యంతరములు, ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల లోపు రానిపక్షంలో మా క్లయింటు సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని రిజిస్టర్ క్రయ దస్తావేజు పొందుదురని తెలియజేయడమైనది.

**షెడ్యూల్ ఆస్తి వివరాలు:** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల మధురవాడ గ్రామం సర్వే నెం. 2 పార్ట్, వుడా LP No. 1/1992, ప్లాట్ నెం. 226, 266.66 గజముల స్థలమునకు హద్దులు. **తూర్పు:** ప్లాట్ నెం.217, **దక్షిణం:** ప్లాట్ నెం.227, **పడమర:** 40 అడుగుల వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.225.

**G.J.R. AJAY KUMAR,** MA, BL
Advocate & Notary
23, Nauka Nagar, Pedawaltiar, Vizag-17
విశాఖపట్నం, **Ph: 0891-2754265,**
తేది. 12.11.2022 **Cell: 9440120106**

## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



మాడుగుల నవంబర్ 11 ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ 55వ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు స్థానిక గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 14న బాలల దినోత్సవం నెహ్రూ జయంతి వేడుకలు గ్రంథాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 15న పుస్తక ప్రదర్శన నూతన ధరావతు స్వీకరణ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 16న 4,5 తరగతుల విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు, 17న 6,7 తరగతి విద్యార్థులకు మాస్ రీడింగ్ పోటీ లు, 18న 8,9 విద్యార్థులకు దేశభక్తి గీతాలపై పాటల పోటీలు, 19న 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, దిశ చట్టం గురించి ప్రముఖుల ప్రసం గాలు ఉంటాయన్నారు. 20న వారోత్సవాలు ముగింపుతో పాటు వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున గ్రామ ప్రజలు హాజరై ఈ వారోత్సవాలు విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## మైదాన ప్రాంత గిరిజనులను ఐదో షెడ్యూల్‌లో చేర్చండి

మాడుగుల నవంబర్ 11 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో ఉన్న నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చాలని గిరిజనుల సమస్యలు పరిష్కారం చేయాలని వి.మాడుగుల మండలంలోని జాలంపల్లి పంచాయితీలో కాను కూటం గ్రామంలో శుక్రవారం మదన ప్రాంత గిరిజనులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహమూర్తి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఉన్న నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని ఆయా గిరిజన గ్రామాలకు మంచినీటి సదు పాయాలు, లింకు రోడ్లు సదుపాయాలు, విద్యా వైద్య సదుపాయాలు కల్పించాలని, గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు అర్హులైన గిరిజనులందరికి ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల సంరక్షణ చట్ట సవరణ బిల్లు తెచ్చి ఏజెన్సీ ప్రాంత సహజ వనరులు బడా కంపెనీలకు అడవులను ప్రైవేటు పరం చేసే అప్పజెప్పే ప్రయత్నం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్ర విభజన హామీలను తక్షణం నెరవేర్చాలని, విశాఖ రైల్వే జోన్ ఇవ్వాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దు చేయాలని, అనకాపల్లి జిల్లాలో మెడికల్ కాలేజ్ ఇవ్వాలని, చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, గిరిజన యూనివర్సిటీకి నిధులు విడుదల చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



మాడుగుల నవంబర్ 11 ప్రభాతవార్త

పుట్టినరోజులను సమాజం గుర్తుపెట్టుకునేంత కీర్తిని సంపాదించే స్థాయికి అందరూ ఎదగాలని విశ్రాంత వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అయ్యన్న విద్యాసంస్థలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థ ప్రాంగణంలోగల మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి విద్యాసంస్థ అధినేత డాక్టర్ భాసింతో కలిసి ఏపీ ముఖ్య అతిథులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ ముత్యాల నాయుడు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మనకు ఆదర్శనీయుడని ఆ మహనీయుని గురించి విద్యార్థులకు వివరించారు. ఆత్మవిశ్వాసంతో, ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వ అధికారులై ఆదర్శంగా నిలిచిన నక్కపల్లి సబ్-రిజిస్ట్రార్ జిలాని బేగం గోసియా, దొడ్డిగల్లు పంచాయితీ కార్యదర్శి షంసున్నీసా బేగంలను అయ్యన్న విద్యాసంస్థ తరఫున డాక్టరు భాసిం అధ్యక్షతన పూర్వ ఏపీ ముఖ్య నాయుడు జ్ఞాపికలను బహుకరించి శాలువాలతో సత్కరించారు. అలాగే వియా ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్, ఉపాధ్యాయులు షేక్ భాదర్ బాబాను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో వియా నాన్-టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి వల్లి శ్రీనివాస్, వియా వైఎస్ఆర్టియుసి ఉపాధ్యక్షులు ఎస్.వీరకుమార్, స్కూల్ ప్రిన్సిపల్ హరిషా, విద్యార్థులు ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల కేంద్రంలో పశు విజ్ఞానబడి

మాడుగుల నవంబర్ 11 ప్రభాతవార్త



మాడుగుల విశాఖపట్నంలో శుక్రవారం రైతులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పశువులకు లింగ నిర్ధారిత వీర్య నాలుకల ద్వారా పెయ్యి దూడల ఉత్పత్తి గురించి రైతులకు వివరించారు. అలాగే 60 శాతం సబ్సిడీపై అందిస్తున్న సంపూర్ణ మిశ్రమ దాన పంపిణీ, 75% సబ్సిడీపై అందిస్తున్న పశుగ్రాస విత్తనాల అభివృద్ధి గురించి వివరించారు. అలాగే పశువుల్లో గొడ్డు మూత చికిత్స విధానాల గురించి, లంపి స్కిన్ వ్యాధి గురించి, ముందు జాగ్రత్తగా అన్ని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, రెండు మూడు నెలల వరకు పశువుల క్రయ విక్రయాలు జరపరాదని ఆయన తెలిపారు. ఇప్పటివరకు మాడుగుల గ్రామంలో 837 పశువులకు వ్యాధినిరోధకటీకాలు వేయడం జరిగిందని, మండలం లో కూడా 6987 పశువులకు వ్యాధులు వేయడం జరిగిందని ఆయన వివరిస్తూ పలు సూచనలు చేశారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య మాడుగుల అద్యక్షుడు సూరిబాబు పాల్గొన్నారు.

## రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలుకు ఐక్యంగా ఉద్యమించాలి

### మావోయిస్టు పార్టీ ఏఓబి కార్యదర్శి గణేష్



జి.మాడుగుల, నవంబర్ 11 ప్రభాతవార్త

రాజధాని పేరుతో ప్రజల విభజన సమస్యలను పక్కదారి పట్టిస్తూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్న పాలకవర్గాల కుట్రలను తిప్పికొట్టడని కోరుతూ మావోయిస్టు పార్టీ ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపునిచ్చారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదిన్నర సంవత్సరాలు గడిచి పోయింది. పార్లమెంటు సాక్షిగా 2013 రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన హామీలలో మెజారిటీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. విభజన చట్టంలోని ముఖ్యమైన హామీలలో విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం, కృష్ణ, గోదావరి, తుంగభద్ర నదీ జలాలను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి కేంద్రమే నిర్మించడం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని కేటాయిం చడం, విద్య, వైద్యరంగాన్ని అభివృద్ధి పరచడం, ఉపాధికల్పన, ఆస్తులు, అప్పులు పంపిణీ, విద్యుత్, రోడ్లనిర్మాణం తదితర సమస్యలను రాబోయే 10 సంవత్సరాలలో పూర్తి చేయాలని నిర్ణ యించారని, 2014లో విభక్త ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో టీడీపీ గెలుపొంది చం ద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. రాజధాని, పోలవరం నిర్మాణం రెండు కూడా నా రెండు కళ్ళులాంటివి అని, అమరావతిని రాజధానిగా ప్రకటించి దాని చుట్టుపక్కల గ్రామాలలో రైతులు సాగుచేసుకుంటున్న 32 వేల ఎకరాల భూములను సేకరించి, ఇన్సైడెడ్ ట్రెడింగ్కు పాల్పడి, తన అశ్రితులకు ఆ భూములను కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పూనుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సీపి జగన్, పాలనా వికేంద్రీకరణ ద్వారానే అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందనీ, మూడు రాజధానుల నిర్ణయం చేసి, గత మూడున్నర సం.లుగా ఎక్కడా రాజధానిని నిర్మించకుండా, మూడు ప్రాంతాల ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి కాలం వెల్లబుచ్చుతున్నారని ఆరోపిం చారు. రాష్ట్ర విభజన తర్వాత అందులోని హామీల అమలుకు టీడీపీ చంద్రబాబు, వైఎస్ఆర్సీపీ జగన్ ప్రభుత్వాలు కేంద్రంపై పోరాడకుండా రాష్ట్ర ప్రజలను కేవలం రాజధాని సమస్య చుట్టు తిప్పుతూ, నిజమైన సమస్యల నుండి పక్కదారి పట్టించి పబ్బం గడుపుతూ, వివిధ ప్రాంతాల ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించి కాలం వెల్లబుచ్చు తున్నారన్నారు. వీరితోపాటు, బీజేపీ, జనసేనలు కూడా తోడు దొంగలుగా వ్యవహరిస్తూ, విభజన హామీల అమలుపై నోరు మెదపడం లేదన్నారు. దోపిడీ పాలక వర్గ పార్టీలు రాష్ట్ర విభజన తర్వాత ప్రజలెదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించడానికి కృషి చేయకపోగా, కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వంతో రాజీపడుతూ, ప్రజలను వాస్తవ సమస్యల నుండి పక్కదారి పట్టించడానికి గత ఎనిమిదిన్నర సం.గా పనిచేస్తూ వస్తున్నాయని విభజనచట్టంలోని హామీలను 10 సం.లలో పూర్తి చేయాలన్న నిర్ణయాన్ని కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం అమలు చేయకపోగా, రాష్ట్ర ప్రభుత్వాలతో ఈ నాటకాల్ని ఆడిస్తున్నదని విభజన హామీల అమలుకు చట్టం విధించిన కాలం కేవలం ఒకటిన్నర సంవత్సరకాలం మాత్రమే మిగిలి ఉంది. కనుక ఆ చట్టంలోని హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేయవని తేలిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు సమైక్యంగా రాష్ట్ర విభజన చట్టంలోని విభజన హామీల అమలుకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాల్సిందిగా, ప్రతిపక్షాల వైఖరిని నిలదీయవలసిందిగా పిలుపునిస్తున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ఆ లేఖలో పేర్కొన్నారు.

## బీరం పంచాయితీలో జెడ్పిటిసి గ్రామ సందర్శన కార్యక్రమం

జి.మాడుగుల, నవంబర్ 11 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కరించడానికి, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అమలయ్యే విధంగా గిరిజన గ్రామాల్లో జెడ్పిటిసి గ్రామ సందర్శన కార్యక్రమం చేపడుతున్నట్టు వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పిటిసి డాక్టర్ మచ్చరాస వెంకటలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీరం పంచాయితీలో పలు గ్రామాలను ఆమె సందర్శించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు గిరిజనులతో ఆమె చర్చించారు. స్థానిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె పరిశీలించారు. వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీపీ ఎం.వెంకట గంగరాజు, నరసింహమూర్తి, వలసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు రెండో శనివారం సెలవు పాటించాల్సిందే

### ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం

పాడేరు, నవంబర్11, ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని వివిధ యాజమాన్యాల పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రెండో శనివారం సెలవు పాటించాల్సిందేనని లేకుంటే ఆయా స్కూళ్లు గుర్తింపు రద్దు చేయడమే కాకుండా శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చెప్పారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ ఇదే అంశంపై ఇటీవల విశాఖ నగరంలో కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల యాజమాన్యాలతో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సమావేశంలో కమిషన్ స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. అలాగే వీటి అమలుకు అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులకు కమిషన్ సూచనలు చేసిందని, పూర్తి స్థాయిలో వీటి అమలుపై తనిఖీలు చేపట్టి ఆయా వివరాలను కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేస్తున్నట్టు చెప్పారు. ఏ యాజమాన్యానికి ప్రత్యేక మినహాయింపులు ఏవీ ఉండవని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకుండా ప్రభుత్వ సూచనలు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు అమలు జరిగేలా విద్యా శాఖాధికారులు దృష్టి సారించాలని అన్నారు, కమిషన్ ప్రతినిధులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి తనదైన శైలిలో చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నా మని స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచినట్టు ఆధారాలతో పాటు ఆయా జిల్లాల విద్యా శాఖాధికారులకు ఫిర్యాదులు అందించాలని సీతారాం కోరారు.

## డిసెంబర్ 5లోగా డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

పాడేరు, నవంబర్11, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (దూరవిద్య) స్టడీ సెంటర్ ద్వారా బీఏ బీకాం బీఎస్సీ పరీక్ష ఫీజులు చెల్లించడానికి డిసెంబర్ 5లోగా చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుము చిట్టిఅబ్బాయి శుక్రవారం పేర్కొన్నారు. విద్యార్థులు గమనించాలన్నారు.

## అరెస్ట్ చేసిన కార్మిక నాయకులను వెంటనే విడుదల చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స డిమాండ్

పాడేరు, నవంబర్11, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయవద్దని గత 638 రోజులుగా నిరసన చేస్తున్న దీక్షా శిబిరంలోని కార్మికులను, నాయకులను మోడి మెహర్బానీకోసం అరెస్టు చేయడం సిగ్గుచేటని తెలుగు ప్రజలను అవమానపర్చడమేనని, ఈ అరెస్టులను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అల్లూరి సీతారామరాజు కమిటీ ఖండిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస పేర్కొన్నారు. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి పర్యటన పేరుతో ప్రశాంతంగా దీక్షలో కూర్చున్న కార్మికులను, నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలుగు ప్రజలకు అవమానమని విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం చేసిందని బిజెపి మినహా వైసిపి సహా అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఆందోళన చేస్తున్నాయని మద్దతు తెలియజేశాయన్నారు. వైసిపి ప్రభుత్వం మాత్రం ఒకవైపు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ వద్దంటూనే మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకోవడానికి అరెస్టులు చేస్తోందని ఈ ఘటనతో వైసిపి ప్రభుత్వం రెండు నాల్కల ధోరణి స్పష్టంగా వెల్లడవుతోందని గత 638 రోజులుగా దీక్షలు జరుగుతున్నా విశాఖ నగరం ప్రశాంతంగానే ఉందని అనేకమంది ప్రముఖులు నగరాన్ని సందర్శించారన్నారు. ప్రధాని పర్యటనకు ఈ దీక్ష ఎటువంటి ఆటంకం కల్గిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావించిందో చెప్పాలని అన్నారు. అరెస్టయినవారిలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, స్టీల్ ప్లాంట్ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరాము, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ జి. ఆదినారాయణ, ఐఎన్‌టియుసి ఎం.రాజశేఖర్, స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటీ కో- కన్వీనర్ జి.వెంకట్రావు మరికొంత మంది నాయకులు, కార్మికులు ఉన్నారు. ఈ నాయకులందర్నీ విశాఖకు 20-30 కిలోమీటర్ల దూరంలో సబ్బవరం, పెందుర్తి పోలీసు స్టేషన్‌లో పెట్టడం అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి అప్పలనర్స డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల వసతి గృహంలో విద్యార్థులకు మెనూ దూరం

పాడేరు. నవంబర్11.ప్రభాతవార్త



శుక్రవారం పాడేరు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వసతి గృహంలో సందర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మెనూ చూసి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులు ఎన్నోమార్లు హెచ్చరించినా జూనియర్ కళాశాలలో మెనూ పూర్తిగా అమలైనా దాఖలు లేవని ప్రభు చెప్పారు. అక్కడ వర్కర్లను శుక్రవారం మధ్యాహ్నం మెనూలో ఆకుకూర పెట్టాలని ఎందుకు గుమ్మడి కాయ, బఠాణి పెట్టారని అడిగి తెలుసుకోగా సమాధానం చెప్పలేని స్థితిలో వార్డెన్లు ఉన్నారని ప్రభు అన్నారు. ఇదే మాదిరిగా కొనసాగితే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందనందువలనే గిరిజన ప్రాంతంలో ఎక్కువ మంది రక్తహీనతతో బాధపడుతున్నారని చెప్పారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నితీష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది సలహాలు పాటించాలి: జెడ్పీటీసీ



చింతపల్లి నవంబరు 11 ప్రభాతవార్త

పసిపాపల ఆరోగ్యంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సిబ్బంది సలహాలు పాటించాలని చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం మండలంలోని గొందిపాకలు పంచాయితీ గొడుగుమాముడి గ్రామాన్ని సందర్శించి చిన్న పిల్లలకు ఒపివి చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఏ చిన్నవ్యాధి వచ్చినా దగ్గర్లో ఉన్న పిహెచ్‌సి డాక్టర్ దగ్గరకు తీసుకుని వెళ్ళి ఆయన సలహాలు తీసుకుని జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరము ఎంపిపి పాఠశాల సందర్శించి నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని ప్రధాన ఉపాధ్యాయుడికి సూచించారు. గ్రామస్తులు తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేదని తెలపగా ఈ విషయాన్ని కలక్టర్, పిఓ దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యను పరిష్కరించేందుకు కృషి చెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజు, లక్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో రెచ్చిపోతున్న దొంగలు

ఎస్.రాయవరం, నవంబర్ 11, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో దొంగలు రెచ్చిపోతున్నారు. శుక్రవారం తెల్లవారు ఝామున ఎస్.రాయవరం మం డలంలోని మేజర్ పంచాయితీ తిమ్మాపురం గ్రామం లో ఒకే రోజు రెండు వేరువేరు దేవాలయాల్లో చోరీ జరిగింది. ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆల యంలో, శివాలయంలలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ చోరీలో పది తులాలు వెండి, పావు తులం బంగారం, కాసుల పేరు చోరీకి గురయ్యాయి. సుమారు రూ.25 వేలు వీరబ్రహ్మేంద్ర స్వామి హుండీలోను, శివాలయంలో సుమారు రూ.15 వేల నగదు చోరీకి గురయినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జరిగిన ఘటనపై ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీంను రంగంలోకి దించారు. సంఘటనా స్థలిని గ్రామసర్పంచ్ కర్రి సత్యన్నారాయణ తదితర గ్రామపెద్దలు పరిశీలించారు.

## డిసెంబర్ మొదటి వారంలో షుగర్ క్రషింగ్ ప్రారంభం

చోడవరం నవంబర్ 11 ప్రభాతవార్త

గోవాడ షుగర్స్‌లో 2022 23 సం.కి గాను డిసెంబరు మొదటి వారంలో గానుగాట ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు షుగర్స్ ఎండి వి.ఎస్ నాయుడు చెప్పారు. శుక్రవారం ఫ్యాక్టరీలో ఇది సంబంధించి యంత్రాలకు పూజలు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2022-23 సం.లో మూడున్నర లక్షల టన్నులు చెరకు గానుగ ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. అలాగే టన్ను ఒకటికి రూ.2,821 గిట్టుబాటు ధర చెల్లించ నున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి రైతులకు ఆన్‌లైన్ ద్వారా సమాచారం అందించమన్నారు. కాబట్టి ఇటు కార్మిక వర్గాలు అటు రైతులు తగు సహకారం అందించి క్రషింగు సక్రమంగా జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో పప్పాల రమణ మూర్తి, కార్మిక సంఘం నాయకుడు కెవిఎస్ భాస్కరరావు అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన జూనియర్ కళాశాల క్రీడాకారులు

### క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్ వినోద్‌బాబు



యలమంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరిగే హాకీ పోటీలకు యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారులు ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపల్ వినోద్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన క్రీడాకారులు విశాఖపట్నంలో డా. ఎల్.బి జూనియర్ కళాశాలలో నిర్వహించిన అండర్ 19 స్థాయి క్రీడాపోటీలలో బాలుర, బాలికల విభాగంలో పలువురు విద్యార్థులు, విద్యార్థినులు అర్హత సాధించారు. బాలుర విభాగం నుండి గణపతి, ఏసుబాబు, భాను ప్రసాద్ వెంకటేశ్వర్లు నరేంద్ర లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, కన్నయ్యలు సాధించగా బాలికల విభాగం నుండి మహాలక్ష్మి రేవతి, చరిష్మా, లక్ష్మి, నాగలక్ష్మి, జయశ్రీ, ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. యలమంచిలి ప్రభుత్వ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చదువులతో పాటుగా క్రీడల్లో కూడా రాణిస్తున్నందుకు ప్రిన్సిపాల్‌తో పాటుగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది క్రీడాకారులను అభినందించారు.

## తక్షణమే అధ్యాపకులని నియమించాలి

యలమంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త



ఏఐఎసెఫ్ ఆధ్వర్యంలో యలమంచిలి గవర్నమెంట్ జూనియర్ కళాశాల అధ్యాపకుల బదిలీ ఆర్డర్లను వెనక్కి తీసుకోవాలని శుక్రవారం స్థానిక ఎమ్మార్వో రాణీ అమ్మాజీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి బి.బాబ్జి మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో అధ్యాపకుల బదిలీ చేయడం సరైనది కాదు అని ఆయన ఆరోపించారు. దీనివలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఇప్పటివరకు కొనసాగుతున్న అధ్యాపకులను బదిలీ చేయడం వల్ల కొత్త అధ్యాపకులు రావడం వారి బోధన శైలి కొత్తగా ఉండటం వలన విద్యార్థులకు తీవ్రమైన నష్టం వస్తుందని అందుకని వెంటనే బదిలీలను నిలిపివేసి లేదా తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులలో అధ్యాపకులను నియమించాలని ఏఐఎస్ఎఫ్ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. తక్షణమే చర్య లు తీసుకొని అధ్యాపకులని నియమించని ఎడల ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎం.బాలాజీ డివిజన్ నాయకులు కావ్య, శాంతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం విరమించాలని డిమాండ్



భీమునిపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతంలో సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం విరమించాలని స్థానికులు కోరుచున్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మిస్తున్న పక్కనే రెల్లి కులస్తులకు చెందిన శ్రీ వడ్డీ పోలమ్మ అమ్మవారి ఆలయం, మరో వైపు స్థానిక నివాసుల ప్రాంతం ఉన్నాయి. వాస్తుకు విరుద్ధంగా ఆలయం పక్కనే నివాస ప్రాంతం వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మించకుండా, లోపల నిర్మించా లని రెల్లి కులస్తుల అధ్యక్షుడు ముక్కి కృష్ణ, పొడుగు సింహాచలం, జి.సత్తిబాబు, జలగడుగులు మురళి, గూడుపు రాజు కోరారు. వాస్తు పరంగా కాలేజీ స్థలంలో మరో గేటు ఉంటే విద్యార్థులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని రెల్లి కులస్తుల సంఘం కోరింది. నాడు-నేడు మండల ఇంజ నీర్ మహాలక్ష్మి మాట్లాడుతూ మంగళవారం సంబంధింత ఏడిఈ కాలేజీ ప్రిన్సిపాల్ ఉమారాణి, అధికారులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

## ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాలి

భీమునిపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



స్పందనలో సర్పంచ్, క్షేత్రస్థాయి అధికారులు ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులంతా వినతి పత్రాలు అందించినా బేఖాతరు చేస్తున్నారని విశాఖ జిల్లా పెదనాగమయ్యపాలెం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం పెదనాగమయ్యపాలెంలో జలజీవన్ మిషన్‌లో భాగంగా బోర్లు వేసే నిర్ణయాన్ని నిరసిస్తూ గ్రామస్తులు ఆందోళన చేశారు. ఎవరి ఆదేశాల మేరకు సర్పంచ్, క్షేత్రస్థాయి అధికారులు పైపులు వేశారని గ్రామస్తులు మండిపడ్డారు. ఓవైపు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్న నేపథ్యంలో అకస్మాత్తుగా గ్రామస్తులకు తెలియపరచకుండా పైపులు దొంగ చాటున వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సర్పంచ్‌తో పాటు క్షేత్రస్థాయి అధికారులు ఏకపక్ష నిర్ణయాలతో భవిష్యత్ తరాలకు ఉప్పునీరే గతవుతోందని గ్రామస్తులు ఆవేదన చెందు తున్నారు. స్థానిక సర్పంచ్ బొడ్డు సత్తెమ్మ కుమారుడు బొడ్డు దుర్గారావు ఏకపక్ష నిర్ణయాలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రామంలో 15 అడుగుల లోపే త్రాగునీరు పడేదని ప్రస్తుతం 40 అడుగులు దాటితేనే నీరు వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. గతంలో బిజెపి ఎంపీ కంభంపాటి హరిబాబు దత్తత గ్రామంగా ఇంటింటికి కొళాయిలు వేశారని ప్రస్తుతం గ్రామంలో త్రాగునీటికీ కొరత లేదన్నారు. త్రాగునీటి కొరత లేకపోయినా గ్రామంలో జలజీవన్ మిషన్ బోర్లు వేయడం ఎవరి స్వార్థం కోసమని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ కు స్పందనలో గ్రామస్తులంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికీ సర్పంచ్ కుమారుడు బొడ్డు దుర్గారావు, ఎంపీపీ వాసురాజుతో కలిసి గ్రామస్తులకు నష్టం కల్పిస్తున్నారన్నారు. పెద్దనాగమయ్యపాలెం పంచాయితీ పరిధిలో పాతపాలెం, జీరుపాలెం, చిన్న నాగమయ్యపాలెం కుగ్రామాల్లో ఎక్క డ జలజీవన్ బోర్లు వేసినా ఇబ్బందిలేదని పెదనాగమయ్యపాలెం గ్రామస్తులు తెగేసి చెప్పారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా గ్రామంలో బోర్లు వేస్తే పంచాయితీ, మండలపరిషత్ జిల్లా కార్యాలయంలో సైతం ఆందోళన చేసేందుకు వెనుకాడబోమని ముక్తకంఠంతో తెలిపారు. గరికిన పరశురాం, దూడ ధనంకొండ, దూడ పోలయ్య, బడే ఎల్లారావు, గరికిన అప్పయ్యతాత, మైలపల్లి ప్రసాద్, గరికిన అచ్యుతరావు, వాసుపల్లి అప్పారావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## 31కేజీల గంజాయి స్వాధీనం

గూడెంకొత్తవీధి, నవంబర్ 11 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి జంక్షన్ వద్ద శుక్రవారం ఉదయం సీలేరు నుంచి పాడేరు వైపు వెళుతున్న ఏపీఎస్ఆర్‌టీసీ ఏపీ 31జెడ్ 0285 నెంబరుగల బస్సులో మహారాష్ట్రలో చంద్రపూర్ జిల్లా నివాసి ముబారక్ బేగ్ జాఫర్ బేగ్ తన స్నేహితుడు షేక్ షకీల్‌తో కలిసి దుప్పులవాడ పంచాయితీ బందవీధి గ్రామస్తుడు అప్పారావు వద్ద 31 కేజీల గంజాయిని కొని పాడేరు డిపోలో కండక్టర్ అచ్యుతరాజు సహాయంతో అక్రమంగా రవాణా చేస్తున్నారు. సమాచారాన్ని అందుకున్న ఎస్ఐ కె.అప్పలసూరి వాహనాల తనిఖీలు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి గంజాయిని, 3,900 నగదును, 4 సెల్‌ఫోన్లను స్వాధీన పర్చుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

భీమునిపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



స్థానిక ఒకటవ వార్డు జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లా మెట్టలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ఆయన గురించి విద్యార్థులకు వివ రించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మ క్కానగరంలో 1888 నవంబరు 11న జన్మించా రని అతని వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం)కు చెందిన వారని ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారని మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్య మంను సమర్ధించి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారని ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడుగా (1923) ఎన్నికయ్యారని, మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940(రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారని భారత ప్రభుత్వం మరణానంతరం (1888-1958) 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించిందని ఇతడి జన్మదినం నవంబరు 11ను జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులచే ఏకపాత్రాభినయం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పూడికల మానసాదేవి ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, పిన్నింటి నాగమణి, నాంది టీచర్ పి ఉషారాణి పాల్గొన్నారు.

# దేవుని లడ్డూప్రసాదంపై రగడ! బరువులో రాజీలేదంటున్న టిటిడి !!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్ ...సప్తగిరుల్లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం బరువు,నాణ్యతపై భక్తులు రగడ మొదలుపెట్టారు. ఎంతో విశిష్టత,ప్రాధాన్యత ఉన్న దేవుని లడ్డూప్రసాదం ట్రేలలో నుంచి భక్తులకు పంపిణీ చేసే సమయంలో కొందరు కౌంటర్లలోని సిబ్బంది తక్కువశాతం లడ్డూలను "ఎగిల్లు"తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇదేమీ వాస్తవం కాదనే విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ వర్గాలు, అధికారులు కొట్టిపారేశారు. స్వామివారి లడ్డూలను ఎంతో పవిత్రంగా బూందీపోటులో తయారుచేసి ఆ తరువాత లడ్డూలను ట్రేలలో లడ్డూ వితరణశాలకు అత్యంత పారదర్శకంగా సిసికెమెరాల పర్యవేక్షణలో తరలిస్తారని ,నాణ్యతలో,బరువులో రాజీలేదని ఖరాఖండిగా టిటిడి వర్గాలు స్పష్టం చేశాయి. కొన్ని సందర్భాల్లో తాజా లడ్డూలును ట్రేలలో పెట్టేసమయంలో వాటికి అతుక్కుపోయి కొంతవరకు తునిగిపోవడం వంటివి జరిగితే తప్ప మిగిలిన సమయాల్లో లడ్డూల పరిమాణంలో తేడా ఉండదనేది తెలుస్తోంది. దేశంలోని అన్ని ప్రముఖ ఆలయాల్లో ప్రసాదంగా అందించే లడ్డూల కంటే తిరుమల శ్రీవారి లడ్డుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. దేశవిదేశాల నుంచి నిత్యం కొండకు వచ్చే భక్తులు దివ్యమంగళరూపం దర్శనం తరువాత తమ జన్మధన్యమైందని భావించి ప్రసాదంగా లడ్డూలను తమవెంట పవిత్రంగా తీసుకెళతారు. తిరుమల లడ్డూకు ఉన్న పవిత్రత, రుచి,నాణ్యత ఏలడ్డూలకు లేదు. తిరుమలకు వచ్చిన భక్తులకు అన్ని రకాల దర్శనాలకు ఇచ్చే ప్రసాదం లడ్డూల బరువు 160గ్రాముల నుంచి 180గ్రాముల వరకు ఉంటుంది.ప్రోక్తంలడ్డు (175 గ్రాములు 50 రూపాయలు) అధికమొత్తంలో నెయ్యి, సారపప్పు, ముంతమామిడి, ఎండుద్రాక్ష, యాలకులు,కుంకుమపువ్వుతో కలిపి ఈ లడ్డూలను తిరుమలలో రోజుకు 4లక్షల వరకు తయారుచేస్తున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు టిటిడి లడ్డూల ఉత్పత్తిపై దృష్టి సారించిన నేపథ్యంలో ఓ భక్తుడు సోషల్‌మీడియా వేదికగా దుష్ప్రచారం చేశారనేది టిటిడి వాదన. అయితే కొంతవరకు లడ్డూలు తునిగిపోయినటువంటివి కూడా భక్తులకు కౌంటర్లలోని సిబ్బంది పంపిణీ చేస్తున్నారనడంలో వాస్తవం లేకపోలేదు. ఇదిగాక వెంకన్న ప్రసాదాల్లో కల్యాణోత్సవం భక్తులకు, ఇతర ఆర్జితసేవలకు 100 రూపాయలకు అందించే వడ ప్రసాదం కూడా చాలావరకు విరిగిపోయినవి కౌంటర్లకు చేరుతున్నాయనేది టిటిడి సిబ్బంది సమాచారం. తిరుమలలో దేవదేవునికి ప్రత్యేక సందర్భాల్లో 750గ్రాముల బరువుతో ఆస్థానం లడ్డూలను తయారుచేసి అత్యంత ప్రముఖులకు, ఆలయ గౌరవ అతిథులకు మాత్రమే ఇస్తారు. ఇక కల్యాణోత్సవం ఆర్జితసేవలో పాల్గొనే భక్తులకు సుమారు 700గ్రాముల బరువు ఉన్న కల్యాణలడ్డు(పెద్దలడ్డు) ,సాధారణ భక్తులకు కూడా 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. అయితే చిన్నలడ్డూలు మాత్రమే ఇలా ఎప్పుడో ఒకసారి సమస్యలు ఎదురవుతుంటాయనేది వినిపిస్తోంది. ఏది ఏమైనా భక్తుల నుంచి విమర్శలు వచ్చినపుడు టిటిడి వర్గాలు ఇటువంటి వాటి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటే భక్తులు సంతృప్తి చెందే అవకాశం లేకపోలేదు.

# గుంటూరు మెడికల్ కళాశాల ప్లాటినమ్ జూబ్లీ పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం జగన్



**గుంటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు మెడికల్ కళాశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం గుంటూరు మెడికల్ కళాశాల ఆవరణలో ప్లాటినం జూబ్లీ పైలాన్‌ను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వైద్యఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజనీ, రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, వైద్యఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ శ్యాంసుందర్, నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, కిలారి వెంకట రోశయ్య, మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి దేవి పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి దేవి గుంటూరు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాల్లో గత మూడు సంవత్సరాలు మెడికల్ కళాశాల చరిత్రలోనే గోల్డెన్ పీరియడ్ అని, కళాశాలలో అన్ని కేడర్ల ప్రమోషన్లు, ఖాళీల భర్తీతోపాటు నూతనంగా డిపార్ట్‌మెంట్స్ ఏర్పాటుచేసి 32 పీజీ సీట్లు, ఎనిమిది సూపర్ స్పెషాలిటీ సీట్లు పెంచినందుకు కళాశాల తరపు సిఎం జగన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎపి జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ది ఫాదర్స్ హెల్తీ విజన్ అండ్ ది సన్స్ గోరిస్ మిషన్ నినాదంతో దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రాలతో కూడిన ప్లే కార్డులు ప్రదర్శించారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ పెంచినందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపి దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి డాక్టర్‌గా ఉన్నప్పటి చిత్రపటాన్ని సిఎంకు అందించారు. కార్యక్రమానికి హాజరైన మెడికల్ కళాశాల విద్యార్థుల దగ్గరకి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలకరించగా, జైజగన్ అంటూనినాదాలు చేస్తూ సిఎంతోకరచాలనం చేయటానికి మెడికల్ కళాశాల విద్యార్థులు ఉత్సాహం చూపారు. ఈకార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమాజ్యోగి, చంద్రకళా, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీనివాసరెడ్డి, గుంటూరు మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరులో సిఎం జగన్‌కు ఘనస్వాగతం పలికిన మహిళలు

## సిటీలో రోడ్లకిరువైపులా బారులుతీరిన ప్రజలు, విద్యార్థులు



**గుంటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతిని పురస్కరించుకని గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్రస్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి ఇక్కడ పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం లభించింద. మంత్రి మేరుగ నాగార్జున, శాసన మండలి' చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్,ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, కలలతా, లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, అన్నాబత్తుని శివ కుమార్, ఉండవల్లి శ్రీదేవి తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. సిఎంకు పుష్పగుచ్చాలు అందించిన వారిలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి, ఆప్కో చైర్మన్ చిల్లపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం., రాష్ట్ర కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిడిసిసిబి చైర్మన్ రాంతశెట్టి సీతారామాంజనేయులు, డిసిఎమ్మెస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, సజీలా, వైకాపా నేతలు మర్రి రాజశేఖర్, మోదుగుల వేణుగోపాలరెడ్డి ఉన్నారు. అనంతరం సిఎం వైఎస్ జగన్ పోలీసు కవాతు మైదానం నుంచి ప్రత్యేక బస్సులో రోడ్డుకిరువైపులా ఉన్నా విద్యార్థులకు, ప్రజలకు అభివాదం చేస్తూ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకున్నారు.

# అట్టహాసంగా రెవెన్యూ క్రీడా ఉత్సవాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 11, ప్రభాతవార్త :** పని ఒత్తిడి నుండి బయట పడాలంటే ప్రతిరోజు వ్యాయామం క్రీడల్లో పాల్గొనడం వంటివి చేయాలని పలువురు వ్యక్తులు సూచించారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా 6వ రాష్ట్ర రెవెన్యూ క్రీడా,సాంస్కృతిక ఉత్సవాలు-2022 శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఏపిఆర్ఎస్ఏ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిసిఎల్ఏ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జి.సాయిప్రసాద్,ప్రత్యేక ఆహ్వానితులుగా అంతర్జాతీయ షటిల్ బ్యాట్మింటన్ క్రీడాకారిని,ఒలింపియన్,డిప్యూటీ కలెక్టర్ పి.వి.సింధూ,అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల ప్రిన్సిపాల్ సెక్రటరీ అయిన డాక్టర్ వాణి మోహన్,బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,శాప్ ఎండి డాక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి,ఏపి ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు,ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వై.వి.రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపి ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు మాట్లాడుతూ 6వ రాష్ట్ర రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలు-2022,గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో రెవెన్యూ క్రీడలు నిర్వహించుటకు అనుమతించి పూర్తి సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.వర్సిటీ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి,మాకు మంచి వసతులు ఏర్పాటుచేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఏపి రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ వాణిమోహన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఒత్తిడిని అధిగమించడానికి ముందుగా ఆరోగ్యంతో ఉండాలని తేలికపాటి వ్యాయామాలు చెయాలని సూచించారు.ప్రతిరోజూ క్రీడలు ఆడుట వలన ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చన్నారు.శాప్ ఎండి డాక్టర్ ఎం. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2018వ సంవత్సరంలో కాకినాడలో జరిగిన రెవెన్యూ క్రీడల్లో నేను స్వయంగా పాల్గొన్నానని,ఉద్యోగులులా కాకుండా నిజమైన క్రీడాకారులుగా,పూర్తి క్రీడా స్ఫూర్తితో రెవెన్యూ క్రీడలు జరగటం సంతోషకరమన్నారు.అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి,ఒలింపిక్ మెడలిస్ట్,డిప్యూటీ కలెక్టర్ పి.వి.సింధూ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని,ఒత్తిడిని జయించడానికి క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని రెవన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానన్నారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీసీఎల్ఏ జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ తీవ్రమైన ఒత్తిడితో అనుక్షణం పనిలో నిమగ్నమయ్యే రెవెన్యూ ఉద్యోగికి ఇటువంటి క్రీడలు కాస్తంత ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు.ఉద్యోగులు



మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న తీరు పూర్తిస్థాయి క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేస్తున్నట్లు గా అద్భుతంగా ఉందని క్రీడాకారులు చెప్పారు.కార్యక్రమంలో ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వైవిరావు,అసోసియేట్ చైర్మన్ టివి ఫణిపెర్రాజు,కో చైర్మన్ అల్‌ఫ్రెడ్ గుంటూరు,కృష్ణాజిల్లాల ఏపిజేఏసి అమరావతి చైర్మన్లు కె.సంగీతరావు, డి.ఈశ్వర్,సిటి అధ్యక్షులు కే.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.ఏపి డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మచంద్రారెడ్డి,ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి వివి గిరికుమార్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి రాజేష్,రాష్ట్ర కార్యదర్శి ఎం.మాధురి,ఎ.పెంచలరెడ్డి,ఏపి వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోనా ఆంజనేయ కుమార్(చంటి),సాంబశివరావు,ఏపి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పేరిపోగు ప్రసన్న,గ్రేడ్2 వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ చౌదరి,అనుపమ,వీఆర్ఏ అసోసియేషన్ అధ్యక్షులు జయరాజు,ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనతో విశాఖకు ప్రత్యేక గుర్తింపు

**ప్రభాతవార్త, విశాఖపట్నం** విభజనతో సన్నబడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా విశాఖపట్నం నగరాన్ని కనీసం పరిశీలించడానికి నిరాకరించిన నాటి తెలుగుదేశం ప్రభుత్వం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత మూడేళ్ళుగా ఇస్తున్న ప్రాధాన్యంతో నేడు విశాఖపట్నం ప్రపంచపటంలో ప్రముఖ స్థానం సంపాదించడానికి సిద్ధమవుతోంది. అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ వస్తున్న కారణంగా వైజాగ్ బ్రాండ్ వాల్యూ మరింత పెరుగుతోంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక్క తుఫాను సమయంలో తప్ప విశాఖపై దృష్టి పెట్టని తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఉత్తరాంధ్రపై ఎనలేని ప్రేమ ప్రకటిస్తోంది. కాని, 2014-19 మధ్య కాలంలో కేంద్ర సర్కారు అండతో పెద్ద ప్రాజెక్టులేవీ విశాఖకు తీసుకురాలేకపోయింది. తెలుగుదేశం గద్దె దిగిపోయాక నేడు పరిస్థితి ఉత్తరాంధ్రకు అనుకూలంగా మారింది. రూ.460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ సమగ్రాభివృద్ధి రైల్వే రంగంలో బహుముఖ ప్రగతికి దారితీస్తుంది. ప్రధాని మోదీ శనివారం శంకుస్థాపన చేయనున్న రైల్వేస్టేసన్ ప్రాజెక్టు విశాఖపట్నం శరవేగంతో అభివృద్ధిచెందుతున్న దశలో రావడం ఉత్తరాంధ్ర అభ్యుదయానికి రైలింజన్‌లా పనిచేస్తుంది. తెలుగుదేశం తన పాలనా కాలంలో విశాఖకు ఎలాంటి ప్రధాన ప్రాజెక్టు తీసుకురాలేకపోయింది. కాని ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో వైజాగ్‌కు ముఖ్య ప్రాజెక్టుకు ఏదీ రాకూడదని చంద్రబాబు అండ్ కంపెనీ కోరుకోవడం విడ్డూరంగా ఉంది. బతుకు దెరువు కోసం వచ్చిన అన్ని ప్రాంతాల ప్రజలను అక్కున చేర్చుకునే విశాఖపట్నం ప్రగతి ఇక నుంచి అనూహ్యరీతిలో ముందుకు సాగుతోందని ప్రధాని పర్యటన సూచిస్తోంది.

# మైనార్టీ సంక్షేమం కోసం రూ.20,330 కోట్లు

## డిప్యూటి సిఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా

**సచివాలయం. నవంబర్ 11. ప్రభాతవార్త.** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటి సీఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా అన్నారు. గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన మైనార్టీ సంక్షేమ దినోత్సవంలో మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్‌కలామ్ అజాద్ 135వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అజాద్ అపర మేధావి, రాబోయే వందేళ్లలో విద్యా అవసరాలను గుర్తించి 1951లో ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఏర్పాటు చేయడమే కాక, యూజీసీతో పాటు అనేక సంస్థలను కూడా ఏర్పాటు చేశారన్నారు. అజాద్‌ను ఆదర్శంగా తీసుకుని ఏపీలో ఇంగ్లీష్ మీడియంను సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు. జగన్ ప్రభుత్వంలో పని చేయడం నా అదృష్టం అన్నారు. గత టీడీపీ పాలనలో మైనార్టీల సంక్షేమం కోసం ఖర్చు చేసింది కేవలం రూ.2665 కోట్లు మాత్రమే అన్నారు. అయితే జగన్ సీఎం అయిన మూడున్నరేళ్ల కాలంలో మైనార్టీల సంక్షేమం కోసం ఖర్చు చేసింది రూ.20,330 కోట్లు అన్నారు. దీని ద్వారా 60,54,839 మైనార్టీలకు వివిధ పథకాల ద్వారా లబ్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇమామ్‌లు, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ భృతిని గత టీడీపీ ప్రభుత్వం పక్కనపెడితే, మా ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించడమే కాకుండా పెంచిన గౌరవభృతిని కూడా చెల్లిస్తుందన్నారు. మైనార్టీ వర్గాలకు రాజకీయ సాధికారతను జగన్ ప్రభుత్వం కల్పించిందన్నారు. మంత్రి వర్గంలో ఐదుగురు ఉప ముఖ్యమంత్రులు ఉంటే అందులో నలుగురు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారన్నారు. నలుగురు మైనార్టీ ఎమ్మెల్యేలు, నలుగురు మైనార్టీ ఎమ్మెల్సీలు, అందులో ఒక ముస్లిం మహిళకి శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ పదవి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఉర్దూ భాషను రెండో అధికార భాషగా చట్టబద్ధత కల్పించడమే కాకుండా దాని అమలుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.



# రెహనా 'పెన్‌డ్రైవ్'ను ఆవిష్కరించిన సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టులు సమకాలీన రాజకీయాంశాలపై అత్యంత అవగాహనతో వ్యవహరించడం ద్వారా మంచి ఫలవంతమైన సామాజిక ప్రయోజనాలను సాధించవచ్చునని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.జర్నలిస్టు రెహాన రచించిన సమకాలీన రాజకీయ పరిశీలనా వ్యాసాల సంకలనం పెన్‌డ్రైవ్ పుస్తకాన్ని సీఎం జగన్ శుక్రవారం తన మజిలీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిబద్ధతతో జర్నలిస్టుగా వ్యవహరిస్తూ మంచి అంశాల ప్రస్తావనతో వ్యాసాలను రచించిన రెహానాను సీఎం జగన్ అభినందించారు.రాజకీయంశాలకు సంబంధించి నిబద్ధత,నిక్కచ్చితనంతో వ్యాసాలు రాయడం హర్షణీయమన్నారు.రెహనా వివిధ పత్రికల్లో,ఆయా సందర్భాలల్లో రాసిన వ్యాసాలను పెన్‌డ్రైవ్ పేరుతో పుస్తక రూపంలో తీసుకుని రావడం మంచి పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి,. ప్రభుత్వ సలహాదారు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ ,సీఎం సీపీఆర్వో పూడి శ్రీహరి పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వేకి మెడికల్ డైరెక్టర్ - గుంతకల్లు సిఎంఎస్‌గా అదనపు విధులు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా బి.సురేంద్రనాయక్‌ను నియమిస్తు సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ ఎం.డి.నాయక్‌ను, రైల్వే శాఖ, సదరన్ రైల్వే జోన్ ప్రిన్సిపాల్ సిఎండిగా పదోన్నతి కల్పించి చెన్నైకు బదిలీ చేసిన విషయం విధితమే. దీంతో ప్రస్తుతం రైల్వే జోన్ పరిధజలోని నాందేడ్ డివిజన్ సిఎంఎస్‌గా పనిచేస్తున్న డాక్టర్ సురేంద్ర నాయక్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్ మెడికల్ డైరెక్టర్‌గా నియమించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ మెడికల్ డైరెక్టర్‌గా నియమితులై డాక్టర్ సురేంద్రనాయక్, రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు (ప్రస్తుతం అన్నమయ్య) జిల్లాలోని మదనపల్లె ప్రాంతానికి చెందినవారు. 1986లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాతీయ స్థాయిలో నిర్వహించే అఖిల భారత మెడికల్ సర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణులై రైల్వే శాఖకు ఎంపికయ్యారు. ఇండియన్ రైల్వే మెడికల్ సర్వీసెస్ ఐఆర్ఎంఎస్ వైద్యాధికారిగా, నాటి హైదరాబాద్ డివిజన్ పరిధిలోని పూర్ణా సబ్ డివిజన్ ఆసుపత్రి వైద్యులుగా నియమితులైన ఆయన, తన ప్రతిభా సామర్థ్యాలతో డిఎంఒ, సీనియర్ డిఎంఒ, మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ మెడికల్ సూపరింటెండెంట్, అదనపు సిఎంఎస్‌గా వివిధ హోదాల్లో పూర్ణా, రామగుండం, తిరుపతి సిఆర్ఎస్, పాకాల, రేణిగుంటలలో నపిచేస్తూ 2020 డిసెంబర్‌లో నాందేడ్ డివిజన్ సిఎంఎస్‌గా నియమించబడి ప్రస్తుతం రైల్వే జోనల్ మెడికల్ డైరెక్టర్‌గా నియమితులైయ్యారు.

# అమరావతి మాస్టర్ ప్లాన్‌లో సవరణలపై గ్రామసభలు నిర్వహించండి - ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,నవంబరు11, ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతి మాస్టర్ ప్లాన్‌లో సవరణలపై ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి కీలకాదేశాలను ఇచ్చింది.సీఆర్డీఏలో ఏపీ ప్రభుత్వం కొన్ని సవరణలను చేసింది.ఈ మార్పులకు అనుగుణంగా అమరావతి మాస్టర ప్లాన్‌లో సవరణలు చేసింది.రాజధానిలో పేదల ఇళ్ళ కోసం ప్రత్యేకంగా ఆర్-5 అనే జోన్‌ను ఏర్పాటు చేసింది.అందులో బయట ప్రాంతాలకు చెందిన అల్పసంఖ్యాక,బడుగు సామాజిక వర్గాల్లో ఇళ్ళు నిర్మించేందుకు సెంటు భూమిని కేటాయించాలని నిర్ణయించింది. ఇందుకోసం 900 ఎకరాలను కేటాయించింది,ఐదు గ్రామాల పరిధిలోని తొమ్మిది వందల ఎకరాలను ఈ ఆర్-5 జోన్ పరిధిలోకి తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇందుకు సంబంధించి రైతులకు ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తే వాటిని వారు తిరస్కరించారు.వాటిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్ళ స్థలాలను కేటాయించడాన్ని రైతులు వ్యతిరేకించారు.దాంతో రైతుల అభ్యంతరాలను తెలుసుకునేందుకు దిన పత్రికల్లో నోటీసులు ప్రకటనలు ఇచ్చింది.15 రోజుల్లో సీఆర్డీఏకి తెలియజేయాలని పేర్కొంది.హైకోర్టులో ప్రభుత్వ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ రైతులు లంచ్‌మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసారు.దీనిపై స్పందించిన ఏపీ హైకోర్టు రాజధానిలోని 17 గ్రామాల్లో రెండ్రోజుల వ్యవధిలో గ్రామ సభలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని స్పష్టం చేసింది.ఇప్పటి వరకు మందడం,లింగాయపాలెం, గ్రామ సభలను సీఆర్డీఏ నిర్వహించింది.మిగతా గ్రామాల్లోను గ్రామసభలు జరపాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# నక్కపల్లి డిగ్రీ కళాశాలకు స్థలపరిశీలన

## ప్రతిపాదనలు సిద్ధం చేయండి: కమిషనర్ పోలా భాస్కర్

**నక్కపల్లి (అనకాపల్లి జిల్లా), నవంబర్11,ప్రభాతవార్త :** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నక్కపల్లి నూతన డిగ్రీ కళాశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిశీలన విషయమై శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ నక్కపల్లి వచ్చారు. ఈమేరకు నక్కపల్లి డిగ్రీ కళాశాలకు వచ్చిన కమిషనర్ పోలా భాస్కర్‌కు ప్రిన్సిపాల్ శివయ్య, అధ్యాపకులు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, తహశీల్దార్ సుబ్రహ్మణ శాస్త్రి స్వాగతం పలికారు. అనంతరం స్థలం లేక జూనియర్ కళాశాలలో నడపబడుతున్న తరగతుల వివరాలను పరిశీలించారు. ప్రధానంగా ప్రిన్సిపాల్‌ని నూతన డిగ్రీ కళాశాల విషయమై ఏఏ గ్రూపులు నడుపబడుతున్నాయి. ఎంతమంది అధ్యాపకులు ఉన్నారు. విద్యార్థుల శాతం ఉంది అనేది అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు ప్రస్తుతం ఎక్కడ నుంచి వస్తున్నారు ఆరా తీశారు. కొన్నిగ్రూపుల్లో విద్యార్థులు చేరలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆ గ్రూపులు తక్షణమే తొలగించి, ఆసక్తి ఉన్న గ్రూపులకు విద్యార్థులు చేరేటట్లు ప్రయత్నించాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి అధ్యాపకులు డిప్యూటేషన్‌పై వచ్చి తరగతులు బోధించడం కంటే దగ్గరలో ఉన్న కాకినాడ జిల్లా తుని డిగ్రీ కళాశాల నుండి తరగతులు బోధించేందుకు వచేటట్లు చర్యలు తీసుకోండని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. అనంతరం డిగ్రీ కళాశాల స్థల విషయమై ప్రిన్సిపాల్ గుర్తించిన స్థల వివరాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఆ స్థలం అనుకూలంగా ఉంటుందని, జాతీయ రహదారి ప్రక్కనే అటు కేజీబివి, ఇటు ఐసిడిఎస్, వెటర్నరీ ఆస్పత్రిని ఆనుకొని కళాశాల ఉంటుం దని, అందుకు పంచాయితీ తీర్మాణం కూడా ఇచ్చామని చెప్పారు. సంతోషం వ్యక్తం చేసిన కమీషనర్ పోలా భాస్కర్ వేగవంతంగా సర్వేచేసి ఆస్థలాన్ని కళాశాలకు అప్పజెప్పాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి ఆర్.ఐ, నరసింగరావులకు సూచించారు. స్థలం ఎంత వేగంగా అప్ప చెబితే అంతవేగంగా పనులు ప్రారంభమవు తాయని, ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా నక్కపల్లిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కమీషనర్ పోలా భాస్కర్ పరిశీలించారు. ఈమేరకు నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రం వివరాలు, బిఎల్ఓలు, ఓటర్ల వివరాలు ఎన్నికల డి.టి తాతాచార్యులు ఆయనకు వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని, ఓటు హక్కు కోల్పోయామనే పరిస్థితి ఉండకూడదని చెప్పారు. ప్రతీ ఒక్క బిఎల్ఓకు బాధ్యతగా అర్హత కలిగిన వారు ఓటు హక్కు వినియోగించుకునేటట్లు కృషిచేయాలని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ

నెం. 85/2022-23, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ చిట్ టెండరు నోటీసు** తేది: 07.11.2022

విశాఖపట్నం జిల్లా గ్రామీణ నీటి సరఫరా విజిలెన్సు అండ్ క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌కు మరమ్మతులు చేయుటకు అంచనా విలువ : రూ.5.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ లభ్యత: 15.11.2022, ఉ.11గం. నుండి. వివరాలు http://www.apeprocurement.gov.in ఫోన్: 9100120809.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుధ్యం, విశాఖపట్నం.

DIPR.No. 6687/CL/Advt/1/1/2022-23 తేదీ: 11.11.2022



# 'యంగ్‌టైగర్' సూపర్‌లుక్ వైరల్..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ త్వరలో తన తదుపరి 30వ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో చేయబోతున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుదా ఆర్ట్స్ సంస్థలపై ఎంతోప్రతిష్టాత్మకంగా పాన్‌ఇండియస్థాయిలో ఈచిత్రం రూపొం దనుంది.. ఈ మూవీ కోసం ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం కోసం తారక్ తన మేకోవర్‌ను పూర్తిగా మార్చేసిన ఎన్టీఆర్ శుక్రవారం రాత్రి ఆకట్టుకునేలా అల్ట్రా స్టైలిష్ లుక్‌లో ఉన్న ఒక ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈఫొటోలో ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలీం అఖిమ్ కూడ ఉన్నారు. ఈ సూపర్‌లుక్‌లో ఎన్టీఆర్‌ను చూస్తుంటే పదేళ్ల క్రితం వచ్చి 'బాద్షా' లుక్ గుర్తుకొస్తోంది అంటూ అభిమానులు సోషల్‌మీడియాలో కామెంట్లు చేయటం విశేషం.. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది.

# 'ధమాకా' నుంచి 'వాట్స్ హ్యాపెనింగ్'



మాస్ మహారాజా రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం ధమాకా.. త్రినాధరావు నక్కి న దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. యాక్షన్‌తో కూడిన కమర్షియల్ ఎంటర్ టైనర్‌గా అన్ని వర్గాల ఆడి యెన్స్‌ను అలరించేలా రూపొందు తోంది.. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన మాస్ క్రాకర్ టీజర్‌తోపాటు రెండు సాంగ్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఈ మూవీ నుంచి వాట్స్ హ్యాపెనింగ్ అనే పల్లవితో సాగే పెప్పి మెలొడియస్ సాంగ్‌ను యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు. రమ్య బెహరా భార్గవలి పిళ్లై పాడిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. వినగానే ఇట్టే ఆకట్టు కునే ఈ ట్యూన్‌ను అద్భుతంగా అందించారు సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో.. విజువల్స్ కూడ బాగున్నాయి.. ఈ లిరికల్ సాంగ్ ప్రస్తుతం యూత్‌ను ఎంతో ఆకట్టుకుంటోంది.. ఈచిత్రం డిసెంబర్ 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈచిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# విశాల్ పాన్‌ఇండియా మూవీ 'లాఠీ'



యాక్షన్ హీరో విశాల్ హీరోగా , ఏ వినోద్ కుమార్ దర్శకత్వంలో రానా ప్రొడక్షన్స్‌పై రాబో తున్న హై ఆక్టివ్ యాక్షన్ ఎంటర్ టైనర్ లాఠీ. రమణ, నంద సంయుక్త నిర్మాణంలో భారీగా తెరకెక్కు తున్న ఈచిత్రం నుంచి ఇప్పటికే విడు దలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి.. లాఠీ మూవీ మేకర్స్ మరోబిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈచిత్రం టీజర్, ఫస్ట్ సింగల్, గ్లింప్స్‌ను నవంబర్ 13న సాయం త్రం 6.30 గంటలకు జెఆర్సీ కన్వెన్షన్ హాలు వేదికగా ప్రదర్శించనున్నట్లు తెలిపారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్‌ఇం డియా చిత్రంలో విశాల్ సరసన సునయన హీరో యిన్‌గా నటిస్తోంది.. లాఠీలో అద్భుత మైన యాక్షన్ సీక్వెన్సులు ఉండబోతు న్నాయి. ద్వితీయార్థంలో ఉండే 45 నిమి షాల యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకే హైలెట్ కానున్నాయి.. దిలీప్ సుబ్బరాయణ ఫైట్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేశారు.

# ఆది సాయికుమార్ 'సీఎస్‌ఐ సనాతన్'



చాగంటి ప్రొడక్షన్స్‌లో ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న చిత్రం సీఎస్‌ఐ సనాతన్.. ఈచిత్రం లో క్రైమ్‌సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఆది సాయికుమార్ ఒక రొత్త రోల్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. క్రైమ్ బ్యాక్‌డ్రాప్‌లోగ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా రూపొందు తున్న ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. టీజర్ బాగుందని ఆయన యూనిట్‌కు విషెస్ తెలిపారు. ఈ టీజర్‌ను పరిశీలిస్తే.. విక్రమ్ అనే ప్రముఖ పారిశ్రామికవేత్త యువకుడి హత్యకేసును చేధించ టానికి రంగంలోకి దిగిన క్రైమ్ సీన్ ఆఫీసర్‌గా ఆది సాయి కుమార్ ఇంటెన్స్ పెర్ఫా మెన్స్ చూపిం చారు. ఒక హత్య జరిగిం దంటే హంతకుడు తప్పకుండా ఉంటాడు. ఐదుగురు అనుమానితులు ఐదు డిఫరెంట్ వెర్షన్స్ విన్పిస్తున్నారు. వాటిలో ఏది నిజం అనేది ఆయన విచారణలో తెలుసుకునే క్రమం ఆసక్తిగా ఉండనుంది. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈసినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని యూనిట్‌తెలిపింది.

# 'మట్టి కుస్తీ' వచ్చే నెల 2న



హీరో విష్ణు విశాల్ హీరోగా చెలాన అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కు తున్న స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ.. ఆర్‌టి టీమ్‌వర్క్స్, విష్ణువిశాల్ స్టూడి యోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మిస్తు న్నారు. ఎఫ్ఐఆర్ తర్వాత రవితేజతో విష్ణువిశాల్‌కి ఇది రెండో బ్యాక్‌టు బ్యాక్ అసోసి యేషన్,. విష్ణు విశాల్‌కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోం ది. మేకర్స్ తాజాగా సినిమా విడు దల తేదీని ప్రకటించారు. ఈ చిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఫిరోషియస్ లుక్‌లో ఐశ్వర్య కుర్చీపై కూర్చొని ఉండగా, విష్ణువిశాల్ ఆమె వెనుక నిలబడి ఉన్నారు. ఫస్ట్, సెకండ్ పోస్టర్స్ ద్వారా మేకర్స్ సినిమాలోని యాక్షన్, రొమాంటిక్ సైడ్స్ చూపించారు. రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాలో స్త్రీ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను తెలియ జేస్తోంది. హైయాక్షన్‌తో సినిమాలో విష్ణువిశాల్ రెజ్లర్‌గా నటిస్తున్నారు. ఈసినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు.




# అయిదు కథలతో ..మీట్ క్యూట్



వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై వైవిధ్యమైన చిత్రాలను రూపొం దిస్తున్న నాచురల్‌స్టార్ నాని, ప్రశాంతి త్రిపురనేని మరో యూనిక్ ప్రాజెక్టు మీట్ క్యూట్.. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతు న్నారు.. మీట్ క్యూట్ అయిదు కథలతో క్యూట్ ఎంథాలజీగా ఉండబో తోంది.. ఒక కథలో సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తు న్నారు. రోహిణి మొల్లేటి, ఆదాశర్మ, వర్షా బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్,రుహానీ శర్మ, సునైనా , సంచిత పూనాచ ఫీమేల్ లీడ్స్‌గా, అశ్విన్ కుమార్, శివ కందుకూరి, దీక్షిత్ శెట్టి, గోవింద్ పద్మ సూర్య,రాజా కథానా యకులుగా నటిస్తున్నారు. ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ సోనీ లివ్ ఈ ఎంథాలజీ హక్కులను పొందింది.. త్వరలో ప్రత్యే కంగా ఓటిటి ప్లాట్ ఫామ్‌లో స్క్రీనింగ్ చేయనుంది.. ఓ క్యూట్ పోస్టర్ ద్వారా మేకర్స్ అదే విషయాన్నిన ప్రకటించారు. ఈ చిత్రం టీజర్‌ను శనివారం విడుదల చేయనున్నారు. ఈ ఎంథాలజీ అంతా అందమైన యాదృచ్ఛిక సంఘటనలు, గొప్పసంభాషణలు హార్ట్ వార్మింగ్ క్షణాల సమా హారంగా ఉండబోతోంది.. ఈ ఎంథాలజీలో ప్రముఖ తారాగణంతోపాటు ప్రతిభావంతులైన సాం కేతిక నిపుణులు పనిచేస్తున్నారు. వసంత్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.

# చంద్ర సిద్ధార్ధచే 'అనంత' టీజర్



డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సైంటిఫిక్ థ్రిల్లర్‌గా అనంత సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తు న్నారు. ప్రశాంత్‌కార్త, రిత్తిక చక్రవర్తి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రానికి మధు బాబు దర్శక త్వం వహిస్తున్నారు. ఎ ప్రశాంత్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. చిత్రంలో అనీష్ కురువిళ్ల, లయన సింప్సన్, శ్రీనివాస్ జె. గడ్డం, రమేష్‌కె, అనిల్‌కుమార్, కీర్తి ఇతర ముఖ్యపాత్రలు చేస్తున్నారు. ఘంటసాల విశ్వనాథ్ సంగీతం అందిస్తు న్నారు. ఓవైపు షూటింగ్ చేస్తూనే, మరోవైపు ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. తాజాగా ప్రముఖ దర్శకుడు చంద్ర సిద్ధార్థ చేతులమీదుగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ఒక నిమిషం రెండు సెకనుల నిడివితో కట్ చేసిన ఈ టీజర్‌లో సినిమాసోల్ ఏంటనేది స్పష్టమయ్యేలా ఆసక్తికర సన్నివేశాలు చూపించారు. చిత్రంలో ఇన్వెస్టి గేషన్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని టీజర్‌ద్వారా ప్రేక్షకులకు తెలిపారు. ఈ వీడియో లో ఘంటసాల విశ్వనాథ్ బ్యాగ్రౌండ్ స్కోర్ , సిద్ధు సోమిశెట్టి డిఒపి హైలెట్‌గా నిలిచాయి.. ఈసందర్భంగా చంద్ర సిద్ధార్థ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చిందని తెలుస్తోందన్నారు. ఇది రెగ్యులర్ సినిమాలా కాదని డిఫరెంట్ పాయింట్స్ టచ్ చేస్తూ ఈ అనంతను రూపొందించినట్టు తెలుస్తోం దన్నారు.. ఇలాంటి సినిమా లను ఎంకరేజ్ చేయాలని ప్రేక్షకులను కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మధుబాబు మాట్లాడుతూ, ఈసినిమాలో ఓ ప్రయోగం చేశామని తెలిపారు. కథ వినగానే ప్రశాంత్ ముందు కొచ్చి ఈసినిమా చేశారన్నారు. గ్లోబల్ సబ్జెక్టుతో రాబోతోందన్నారు. కార్యక్రమంలో హీరో ప్రశాంత్‌రాజు తదితరులు మాట్లాడారు.

# పాన్‌ఇండియా స్టార్..
# 20 ఏళ్ల సినీ ప్రస్థానం

రెబల్ స్టార్ వారసత్వంతో పాటు కొండత ఆత్మవిశ్వాసం,, ప్రతిభతో బాలీవుడ్‌లో 'ఈశ్వర్' మూవీతో అడుగుపెట్టారు ప్రభాస్.. తొలి చిత్రంలోనే ఆయన చూపించిన మెచ్యూర్డ్ పెర్ఫామెన్స్ ఇండస్ట్రీకి మరోస్టార్ దొరికేశాడనే ఇండికేషన్స్





ఇష్టపడి సినిమా చేయటమే ఆయనకు తెలుసు. ఇదెలాంటి విజయాన్ని సాధిస్తుందనే లెక్కలు వేసుకోవటం ఆయనకు తెలియదు.. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నపుడు బాహుబలి రెండు భాగాల కోసం నాలుగైదేళ్ల డేట్స్ కేటాయించటం ప్రభాస్ సాహసానికి నిదర్శనం.. ఆ సినిమాల కోసం ప్రభాస్ పడిన కష్టాన్ని దర్శకుడు రాజమౌళి స్వయంగా పలు సందర్భాల్లో తెలిపారు. సహజంగా, ఒక స్టార్ హీరో సినిమా విడుదలైతే ఆయన అభిమానులు థియేటర్ల వద్ద సందడి చేస్తుంటారు.. కానీ ప్రభాస్ సినిమా అభిమా నులందరిదీ.. ఆ గ్రాండియర్‌ను తెరపై ఎంజాయ్ చేసేందుకు పలానా హీరోఫ్యాన్స్ అనే బేధమే లేదు. హీరోలందరి ఫ్యాన్స్ ఇష్టపడే స్టార్ ఆయన..

పంపించింది.. ఈశ్వరసినిమా ఘన విజయం సాధించటంతో ప్రభాస్ స్టార్‌డమ్ ఖాయమైంది.. ఈసినిమా విడుదలై శుక్రవారానికి 20 ఏళ్లు.. నవంబర్ 11, 2002లో ఈశ్వర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈసినిమా 20వ యానివర్సటీ అంటే ట్వంటీ ప్యాబులస్ ఇయర్ టు డార్లింగ్ ప్రభాస్ అని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈశ్వర్ సినిమా వేసిన బలమైన పునాదతో పాన్‌ఇండియాస్టార్‌డమ్ అనే సౌధాన్ని అందంగా నిర్మించుకున్నారాయన.. సక్సెస్ వెంట పరుగులు పెట్టే స్వభావం ఆయనలో ఎక్కడా చూడం.. మనసుకు నచ్చిన కథలను ఎంచుకుంటూ వాటితోనే సక్సెస్‌లు సాధించారు. మచ్చలేని తన వ్యక్తిత్వం, సింప్లిసిటీ ఆయనకు కోట్లాది మంది అభిమానులను సంపాదించి పెట్టింది.. వర్షం, ఛత్రపతి, బిల్లా,డార్లింగ్, మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, బాహుబలి , సాహో వంటిభారీ విజయాలను సాధిస్తూ బాక్సాఫీసుకు కింగ్ సైజ్ కలెక్షన్లు చూపించారు. 20 ఏళ్ల ప్రభాస్ నటన ప్రస్థానం తెలుగు చలన చిత్ర పరిశ్రమలో చరిత్రలోసువర్ణాధ్యాయమే .. ఆయన సృష్టించబోతున్న కొత్త చరిత్రకు ఆరంభమే. బాహుబలి ప్రపంచస్థాయి విజయం తర్వాత ప్రభాస్ పాన్ వరల్డ్ స్టార్ అయ్యారు. దానికి తగ్గట్టే ఆయన తన లైనప్ చేసుకున్నారు.. అన్నీ పాన్‌ఇండియా పాన్ వరల్డ్‌సినిమాలే.. ఇలా కాక మరోలా ఆయన ఇమేజ్ అంగీక రించే పరిస్థితి లేదు. ప్రభాస్‌తో కేవలం తెలుగుకు పరిమితమయ్యే సినిమాలు ఊహించలేం.. స్కై రేంజ్‌లో ఎదిగిన డార్లింగ్ ఇమేజ్ ఆయన రానున్న సినిమాలన్నీ మంచి ఉదాహరణలే.. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మూడు చిత్రాలు ఆదిపురుష్, ప్రాజెక్టు కె. సలార్ సెట్స్‌మీద ఉన్నాయి. ఈ మూడు చిత్రాలను వీలైనంత త్వరగా పూర్తిచేసి ఒక్కొక్కటిగా తెరపై తీసుకురాబోతున్నారు.. ఈ సినిమాలన్నీ భారతీయ సినీ పరిశ్రమ గర్వించేస్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్నాయి. బ్యాక్ టు బ్యాక్ రిలీజెస్‌తో ఇక రానున్నది ప్రభాస్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలే అని చెప్పవచ్చు. ఇరవై ఏళ్లలో ప్రభాస్ సాధించిన ఘనత ఇది. అయినా ఇది ఆరంభమే అనేంత ఉత్సాహం ఈ పాన్‌ఇండియా స్టార్‌ది.. ఇదే ఉత్సాహంతో మరెన్నో మంచి వండర్‌ఫుల్ ఇయర్స్ ఆయన జర్నీ చేయాలని కోరుకుందాం.

# కార్తీక్ రాజు, త్వరితనగర్ జంటగా కొత్త చిత్రం

కార్తీక్ రాజు, త్వరిత నగర్ హీరోహీరోయిన్లుగా దండమూడి బాక్సాఫీస్, సాయి స్రవంతి మూవీస్ ప్రొడక్షన్ నెం2 శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది.. అంజీరామ్ దర్శకత్వంలో దండమూడి అవనింద్రకుమార్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. తొలిసన్నివేశానికి నిర్మాత దండమూడి అవనింద్రకుమార్ క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ సింగర్ మనో కెమెరా స్విచ్ఛాన్‌చేశారు.



ఆకాష్ పూరి గౌరవ దర్శకత్వం వహించారు. ప్రముఖ పాటల రచయిత భాస్కరభట్ల స్క్రిప్టును అందించారు. ఈసందర్భంగా నిర్మాత దండమూరి అరవింద్‌కుమార్‌మాట్లాడుతూ,మా ప్రొడక్షన్2 పూజా కార్యక్రమాలు జరిగాయని, సినిమాను ప్రారంభించామన్నారు. హైదరాబాద్, బ్యాంకాక్, పుకెట్ సహా పలు ప్రాంతాల్లో చిత్రీకరించటానికి సన్నాహాలు జరుగుతున్నాయ న్నారు.35-40 రోజుల్లో మూవీ షూటింగ్ పూర్తిచేయాలనే ప్లాన్‌చేసినట్టు తెలిపారు. హీరో కార్తిక్‌రాజు మాట్లాడు తూ నిజ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న లవ్ యాక్షన్ క్రైమ్ డ్రామా మూవీ అన్నారు. అనుదీప్‌సంగీతం అందిస్తున్నారని తెలిపారు. కొత్తగా ఉంటుందని, డిఫరెంట్ స్క్రిప్టు అని కచ్చితంగా చెప్పగలను అన్నారు. మంచి టీం దొరికిందన్నారు. మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని తెలిపారు. హీరోయిన్ త్వరిత నగర్ మాట్లాడుతూ ఈ బ్యానర్‌లో పనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు అంజీ రామ్ మాట్లాడుతూ, మంచి నిర్మాతలతో కలిసి పనిచేయటం గర్వంగా ఉందన్నారు. ఈ బ్యానర్‌కు మంచి పేరు తెచ్చేలా సినిమాచేస్తామని అన్నారు. కుమార్‌గారి ప్రొడక్షన్‌లో సినిమాచేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సోషల్ క్రైమ్‌ఇష్యూస్ ఆధారంగా రాసుకున్న కథ అన్నారు. స్క్రిప్టు చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. నవంబర్ 14 నుంచి సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తిచేయాలనేది ప్లాన్‌గా తెలిపారు. హీరో కార్తిక్ రాజు, హీరోయిన్ త్వరిత నగర్ సహా మంచి టీమ్ కుదిరిందన్నారు.

# 'మాయా పేటిక' ఫస్ట్‌లుక్



జస్ట్ ఆర్డినర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం2గా రాబోతున్న చిత్రం 'మాయా పేటిక' రమేష్ రాపార్తి దర్శకత్వం వహిస్తు న్నారు.. మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్ నాథ్ బొమ్మిరెడ్డినిర్మాతలుగా వ్యవహరి స్తున్నా రు. ఈచిత్రానికి గుణ బాల సుబ్రమణి యమ్ సంగీతం అందిస్తున్నారు. కామెడీ, డ్రామా జోనర్‌లో రూపొందు తోంది.. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను అనసూయ భరధ్వాజ్ విడుదలచేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది. హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్‌మాట్లాడుతూ, మరోమంచి చిత్రం మాయాపేటికతో మళ్లీ రాబోతున్నానని అన్నారు. అభిమానుల ప్రేమ, , సపోర్ట్ మాత్రం ఎపుడు ఉంటూనే ఉందన్నారు. వారిప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. కార్యక్రమంలో రజత్ రామన్, సునీల్, యాంకర్ శ్యామల, విరాజ్, సిమ్రత్‌కౌర్, హిమజ, శ్రీనివాస్ రెడ్డి, దర్శకుడు రమేష్, నిర్మాత శరత్, అనసూయ భరద్వాజ్ తదితరులు మాట్లాడారు.

12-11Pg9exHMNWJQE:Layout 1 11/12/22 12:59 AM Page 1



## కర్ణాటక ఆర్టీసిలో లాప్‌టాప్‌కు అదనపు ఛార్జీలు!
# ప్రయాణికుల్లో వెల్లువెత్తిన నిరసన

**బెంగళూరు, నవంబరు 11:** ఆర్టీసీబస్సుల్లో లాప్‌టాప్‌లు తీసుకెళితే అదనపు ఛార్జీల బాదుడు పెరుగుతోంది. కర్ణాటకలోని వాయవ్య కర్ణాటక రవాణ సంస్థ నడుపు తున్నఒ బస్సులో కండక్టర్ ప్రయాణి కుడినుంచి లాప్‌టాప్ ఉందని టికెట్‌ఛార్జీతో పాటు అదనపు ఛార్జీని వసూలుచేయడం ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై ప్రభుత్వం తీరును నిరసిస్తూ పోస్టులు వెల్లువెత్తాయి. గడగ్ జిల్లానుంచి హుబ్బల్లికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ఆ వ్యక్తి బస్సు ఎక్కిన వెంటనే తన ప్రయాణానికి టికెట్ తీసుకున్నాడు. అయితే ఆతని దగ్గర ల్యాప్‌టాప్ ఉందనే కారణంతో అదనంగా రూ.10 ఇవ్వాలని కండక్టర్‌పట్టుబట్టాడు. ప్రయాణీకుడు ఎందుకని ప్రశ్నిస్తే అదనపు లగేజి తీసుకెళుతున్నందుకని చెప్పాడు. 30 కిలోల



బరువుదాటితేనే అదనపు ఛార్జి వసూలుచేయాలని ఆప్రయాణీకుడు వాదించినా నిర్లక్ష్యంగా చెపుతూ అదనపు ఛార్జి వసూలుచేసిన వైనం ప్రయాణీకుల్లో తీవ్రనిరసనకు దారితీసింది. కిలో బరువుండే లాప్‌టాప్‌కి అసలు ఛార్జీలే ఉండవు. గతనెల 29వ తేదీనుంచి కొత్తనిబందనలు జారీచేసింది. 30 కిలోలు దాటితేనే అదనపు ఛార్జి వసూలుచేయాలి. అంతేకాదు బస్సుల్లో పెంపుడు జంతువులు తీసుకెళితే గతంలో వాటికి ఫుల్ టికెట్ తీయించేవారు. మారిన నిబంధనలప్రకారం ఇపుడు వాటికి అరటికెట్ సరిపోతుంది. ఈక్రమంలోనే లాప్‌టాప్‌కు అదనంగా సొమ్ములు గుంజడం ప్రయాణీకుల్లో తీవ్రనిరసనకు దారితీసింది.

## మధ్యాహ్నా భోజనం తిని 200 మంది విద్యార్థులు ఆసుపత్రిలో!

**పాట్నా, నవంబరు 11:** బల్లి పడినట్లు అనుమానిస్తున్న మధ్యాహ్నా భోజనాన్ని బలవంతంగా తినిపించడంతో 200 మంది విద్యార్థులు ఆస్పత్రిపాలైన ఘటన బీహార్‌లోని భాగల్పూర్‌లో చోటు చేసుకొంది. మధ్యాహ్నా భోజనం చేసిన విద్యార్థులు కాసేపటికే వాంతులు చేసుకుని అనారోగ్యానికి గుర య్యారు. దీంతో పాఠశాల సమీపంలోని ఓ వైద్యకేంద్రానికి విద్యార్థులను తరలించి పోలీ సులకు సమాచారం అందించారు. 8వ తరగతి విద్యార్థి ప్లేట్‌లో చనిపోయిన బల్లి కనిపించడంతో ఈ విష యాన్ని విద్యార్థులు ప్రధానో పాధ్యాయుడికి చెప్పారు. కానీ ఆయన దానిని బల్లి కాదని, వంకా యని విద్యార్థులకు చెప్పా డు. పాఠశాల అధికారులు కూడా విద్యార్థులను ఆహా రం తినాలని బలవంతంచేశారు. ఆ ఆహారం తిన్న తర్వాతే



విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనను విద్యాశాఖ తీవ్రంగా ఖండించింది. పోలీసులు కూడా ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది తప్పుచేసినట్లు తేలితే అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.

## గుజరాత్ ఎన్నికల్లో 'సౌరాష్ట్ర'పైనే ఎక్కువ ఫోకస్
# కోస్తాబెల్ట్‌పై కాంగ్రెస్, బిజెపి, ఆప్‌ల పిల్లిమొగ్గలు

**అహ్మదాబాద్, నవంబరు 11:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సౌరాష్ట్ర ప్రాంతం ఎంతో కీలకంగా మారుతుంది. ఈప్రాంతంలో ఉన్న 48 సీట్లే ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా గుజరాత్‌లో కీలకంగా మారుతుంది. మొత్తం 182 అసెంబ్లీస్థానాల్లో సౌరాష్ట్ర ప్రాంతంలో 48 స్థానాలున్నాయి. ఈ ప్రాంతంలో చెప్పుకోదగిన జనాభా పటిదార్లే ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల జనాభా కూడా ఇక్కడ అధికమే అందువల్లఎన్నికల్లో అధికారం చేపట్టాలంటే ఈ 48 స్థానాల ఓటర్లు ఎంతో కీలకంగామారుతున్నారు. యఅధికారంలోని బిజెపి రావాలనా, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నా ఈ సీట్లే కీలకం. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈప్రాంతంలో 28స్థానాలు లభించాయి. అంతకుముందు ఎన్నికలకంటే 15స్థానాలు ఎక్కువ సాధించింది. భారతీయ జనతాపార్టీ మెజార్టీ సీట్లను సాధించుకోకుండా 99 స్థానాలకే పరిమితం చేయగలిగింది. శతాధిక వర్షపార్టీ చెప్పుకోదగిన స్థాయిలో ఈప్రాంతంలో ఓటుబ్యాంకును సాధించింది. 2015లో పటీదార్ రిజర్వేషన్‌కోటా ఉద్యమంలో కాంగ్రెస్ ఇక్కడి ఓటర్లకు వెన్నుదన్నుగా నిలిచింది. అయితే వచ్చేనెలలో జరిగే ఎన్నికల్లో అంతకుమించిన స్థానాలను ఈప్రాంతంలో సాధిస్తుందా అన్నది చెప్పలేం. పటీదార్ ఉద్యమనేత బిజెపి టికెట్‌సాధించుకున్నాడు. వీటికితోడు అరవింద్‌కేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఆమ్ ఆద్మీపార్టీ కూడా ఈప్రాంతంలో పట్టుసాధిస్తోంది. ఆపార్టీకూడా పటీదారు ఓటుబ్యాంకుపై కన్నేసింది. గత ఎన్నికల్లో బిజెపికి ఈ ప్రాంతంలో కేవలం 19స్థానాలుమాత్రమే లభించాయి. 2012లో అయితే 30స్థానాలు రాబట్టింది. ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహించడంద్వారా ఈప్రాంతంలో పట్టును నిరూపించుకునే యత్నాలు భారీగానే చేసింది. 11జిల్లాలు ఈప్రాంతంలో ఉన్నాయి. సురేంద్రనగర్, మోర్బి, రాజ్‌కోట్, జామ్‌నగర్; దేవ్‌భూమిద్వారక, పోర్బందర్, జునాగఢ్, గిర్‌సోమ్‌నాథ్, అమ్రేలి, భావ్‌నగర్, బోటాడ్‌జిల్లాలు సౌరాష్ట్ర రీజియన్‌లోనే ఉన్నాయి. 2017 ఎన్నికల్లో బిజెపి మోర్బి, గిర్‌సోమ్‌నాథ్, అమ్రేలిజిల్లాల్లో ఒక్కసీటుకూడా గెలవలేకపోయింది. రెండుదశాబ్దాలుగా గుజరాత్‌లో అధికారానికి దూరం అయిన కాంగ్రెస్ 2017నాటి ప్రాభవం అయినా దక్కించుకుంటుందా అన్నదే ఇపుడు చర్చనీయాంవం అవుతోంది. 2015లో పటీదార్లు అదికారంలోని బిజెపికి వ్యతిరేకంగా ఉన్నారు. కానీ ఇపుడు ఆతీరు మారింది. 2019లో కాంగ్రెస్‌పార్టీలోచేరి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడయిన హార్దిక్‌పటేల్ బిజెపిలో చేరి విరంగం స్థానంనుంచి పోటీచేస్తున్నారు. మొట్టమొదటిసారి 182 స్థానాలకు పోటీచేస్తున్న ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్ ఓటు బ్యాంకును ఎంతోకొంత చీలుస్తుందన్నది నిర్వివాదాంశం. పటీదార్ కులస్తుల్లోని యువజనాబా అరవింద్‌కేజ్రీవాల్‌కు ఆకర్షితులవుతున్నారు. పటీదార్లనుంచి కోల్పోయిన మద్దతును ఈసారి బిజెపి ఒబిసి ఓటుబ్యాంకునుంచి రాబట్టేయత్నాలు చేస్తోంది. ఈ 11 జిల్లాల్లోను కోస్తా ప్రాంతంలో 40శాతం స్థానాల్లో ఓటుబ్యాంకును కలిగి ఉంది. సౌరాష్ట్రలోని సూరత్‌ప్రాంత యువ ఓటర్లు ఈసారి ఆప్‌కు ఆకర్షితుల వుతున్నారు. బిజెపి, కాంగ్రెస్‌లను పక్కనపెట్టాలని చూస్తున్నారు. దీనితో బిజెపికంటే ఇపుడు కాంగ్రెస్‌కే ఎక్కువ నష్టం కలుగుతుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో మెజార్టీ జనాభా ఉన్న కోలి, ఇతర ఒబిసి కులాల ఓటుబ్యాంకుపైనే ఆధారపడుతోంది. పటీదార్ కోటా ఉద్యమం కారణంగానే సౌరాష్ట్ర ప్రాంతంలో కాంగ్రెస్‌కు ఎక్కువస్థానాలు లభించాయి. ఐదేళ్ల తర్వాత ఇపుడు ఆప్రాంతంలో ఆనాటి ఉద్వేగంలేదు. సరికదా నాయకులు కూడా అధికార పక్షంవైపునకు వచ్చేసారు. 2017 ఎన్నికలతర్వాతనుంచి కూడా బిజెపి ఈ ప్రాంతంలోని ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడం ప్రారంభించింది. వీరిలో కొందరు అత్యంత శక్తివంతమైన నాయకులు, కుల ఓటుబ్యాంకును ప్రభావితం చేయ గలిగే వారున్నారు. బిజెపి టికెట్ల కేటాయింపుపరంగా కాంగ్రెస్‌నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, కొత్తముఖాలకే ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో పార్టీ ఫిరాయించిన సగం మంది ఎమ్మెల్యేల్లో సగం మంది సౌరాష్ట్ర ప్రాంతంలోని వారే ఉన్నారు. బిజెపి 160 మంది మొదటిజాబితాలో కాంగ్రెస్‌నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలో అధికులకే సీట్లు కేటాయించింది. సుమారు డజనుకుపైగా సిట్టింగ్‌లకు టికెట్ తిరస్కరించిన బిజెపి ఈసారి కొత్తముఖాలకు ప్రాధాన్య తనిచ్చింది. మాజీ ముఖ్యమంత్రి విజయ్‌రూపాని, సీనియర్ నేత ఆర్‌సి ఫాల్దు వంటివారికి కూడా టికెట్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీపరంగా ఈ కోస్తాబెల్ట్‌లో ఒబిసి ఓటుబ్యాంకుతో కొంత పటిష్టంగా కనిపిస్తోంది. మొత్తంగాచూస్తే ఇపుడు గుజరాత్ ఎన్నికల్లో మూడు పార్టీలకు కూడా సౌరాష్ట్రప్రాంతం అత్యంత కీలకంగా మారుతోంది.

## రెట్టింపుస్థాయిలో నగదు మద్యం స్వాధీనం
## హిమాచల్, గుజరాత్‌లలో పెరిగిన అధికారుల సోదాలు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల సందర్భంగా అధికారులు భారీ మొత్తంలో నగదు, మద్యం స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలకు సంబంధించి పార్టీలు గుప్పించిన ఉచితాలపైనా ఎన్నికల సంఘం దృష్టిసారించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో స్వాధీనం చేసుకున్న వాటి విలువ మొత్తం 50.28 కోట్లుకాగా, గుజరాత్‌లో ఈ మొత్తం 71.88 కోట్లవరకెఊ ఉంది. ఎన్నికలసంఘం శుక్రవారం రికార్డుస్థాయిలో నగదు, మద్యం, ఇతర ఉచితాల హామీల ఉత్పత్తులను రెండురాష్ట్రాలనుంచి స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. గత ఎన్నికల్లో 9.03 కోట్లు స్వాధీనంచేసుకుంటే ఈసారి హిమాచల్‌ప్రదేశ్‌లో మొత్తం 50.28 కోట్లు స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్‌లో అయితే ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాతనుంచి ఇప్పటివరకూ గుజరాత్‌లో 71.88 కోట్లు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో అయితే 27.21 కోట్లు పట్టుకున్న అధికారులకు ఈసారి రెట్టింపు స్థాయిలో ఉంది. హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ శనివారం జరగ నుండగా గుజరాత్‌లో డిసెం బరు ఒకటి, ఐదు తేదీల్లో జరగనున్నట్లు ఎన్ని కల సంఘం ప్రకటించింది.

## మా అమ్మమ్మే నాకు రోల్‌మోడల్
## ఒడిశా పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**భువనేశ్వర్, నవంబరు 11:** చిన్నతనంనుంచి తనకు తన బామ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, ఆమే తనకు రోల్‌మోడల్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెల్లడించారు. తన స్వరాష్ట్రం ఒడిశాలో రెండురోజులపర్యటనకు వచ్చిన ద్రౌపది ముర్మురెండోరోజు తాను చదువుకున్న పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులు, ఆనాడు తనతో చదువుకున్న సహచరులతో ముచ్చటించారు. తపోబన్ హైస్కూలును రాష్ట్ర ఎస్‌సిఎస్టీ విభాగం నిర్వహిస్తున్నది. తాను ఈస్కూలుకు తరచూ వస్తుంటానని, తనతోపాటు తన కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు అనేకమంది ఈ స్కూలులోనే చదువుకున్నారని అన్నారు. ఆనాటి స్కూలుకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందని, ఆనాడు అంతా మట్టితోనే స్కూలు ఉండేదని, ఇపుడు కాంక్రీటు రూఫ్‌తో పటిష్టంగా మారిందని సంతోషం వ్యక్తంచేసారు. ప్రోటో



కాల్‌ను కూడా పక్కనపెట్టి, టీచర్లు, విద్యార్థినులతో ఫోటోలు దిగారు. తాను ఉపర్‌బేదా గ్రామానికి చెందిన పాఠశాలలోనే చదివిన అంశాన్ని ఆమె గుర్తుచేసారు. ఈస్కూలుకు రావడంతోనే తనకు తాను చదివిన పాత రోజులు అక్కడ గడిపిన సమయం గుర్తుకువస్తోందన్నారు. మారుమూల గ్రామంలో ఉండటంతో బయటి ప్రపంచంలో ఏంజరుగుతుందో కూడా తనకు తెలియదని తనకు రోల్‌మోడల్ అంటూ అప్పట్లో ఎవరూ లేరని, తన బామ్మగారే తనకు రోల్‌మోడల్ అని అన్నారు. ఆమె ఎంతో సాహస వంతురాలని, అందరికీ ఎంతో కొంత సాయం చేసేవారని, అస్వస్థతకు లోనయిన అందరికీ సేవలం దించే వారని, గర్భిణీలకు వారి ప్రసవసమయాల్లో ఎంతో సాయంచేసేవారని పేర్కొన్నారు. తాను విద్యార్థిగా ఉన్న కాలంలో బస చేసిన హాస్టల్ కూడా ఆమె సందర్శించారు. 1970 నుంచి 74 వరకూ తపోబన్ హైస్కూలులోనే చదివారు. దేశ ప్రథమ మహిళ శుక్రవారం అక్కడి విద్యార్థినులందరితోను ప్రేమగా మాట్లాడారు. స్కూలుపరిధిలోని కుంతలకుమారి సబత్ గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. తన విద్యార్థిజీవితంలో మరపురాని గుర్తులన్నీ ఇక్కడే ఉన్నాయని ఆమె చెప్పారు. హాస్టల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులందరితోను ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. సందర్శకుల రిజిస్టరులో ఆమె సంతకంచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 837, ఒకరు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,64,810

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 837 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,64,810కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,21,538మంది కోలుకోగా 12,752మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,520కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,981కి చేరగా,79,84,359మంది వరకు కోలుకున్నారు.1,48,398మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,897కి చేరింది.అందులో 67,49,997మంది కోలుకున్నారు.71,427మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,198కి చేరింది.అందులో 40,28,055మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,93,207కి చేరింది.35,54,333మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

## భారత్‌జోడో యాత్రలో శివసేన
## రాహుల్ వెంట నడిచిన ఆదిత్యథాకరే

**ముంబయి, నవంబరు 11:** కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర మహారాష్ట్రలోకి ప్రవేశించిన వెంటనే శివసేన ఉద్ధవ్‌థాకరే తనయుడు ఆదిత్యథాకరే రాహుల్‌కు మద్దతుగా భారత్‌జోడో యాత్రలో పాల్గొన్నారు. మహారాష్ట్రంలోని హింగిఒలిలో ఇద్దరు నాయకులు పక్కపక్కనే నడుస్తూ ప్రజలకు అభివాదంచేసారు. ఆపార్టీ నాయకుడు మహారాష్ట్ర శాసన మండలి ప్రతిపక్షనేత అంబాదాస్ దాన్వే ఆదిత్యథాకరేతోపాటే మార్చ్‌లో పాల్గొ న్నారు. మాజీ ఎమ్మెల్యే సచిన్ ఆహిర్ కూడా యాత్రకు మద్దతుగా రాహుల్‌తో కలిసి పాల్గొనడం కాంగ్రెస్; ఎంవిఎ పార్టీలకు మంచి ఊతం ఇచ్చినట్లయింది. మహారాష్ట్రకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు కూడా ఆజోడో యాత్రలో పాల్గొన్నారు. జోడోయాత్రలో ప్రతిచోటా కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం, బిజెపి నేతల తీరుతెన్నులు, ప్రధానిమోడీనే ఎక్కుపెట్టి విమర్శలు సంధిస్తూ ప్రజలకు ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వాన్ని కూడా ఇందులోభాగంగానే ఆయన భారీ విమర్శలతో ముంచెత్తారు. మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వం అనేక పెద్ద ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. రానున్న రోజుల్లో మహారాష్ట్రలోని ముంబయి బిఎంసి ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆదిత్యథాకరే వెనువెంటనే వచ్చి కాంగ్రెస్ జోడోయాత్రలోపాల్గొనడంచూస్తే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ రెండుపార్టీలు కలిసి పోటీచేస్తాయన్న సంకేతాలిచ్చినట్లయింది. మహారాష్ట్రలోని నాందేడ్‌జిల్లా సేని గ్రామంలో అర్ధాపూర్‌తాలూకాలోకి వచ్చిన వెంటనే ప్రజలు రాహుల్‌పై పూలవర్షం కురిపించారు. హింగోలి జిల్లాలోని చరోంబా ఫాటావద్ద మహారాష్ట్రలోకి ప్రవేశించింది. హింగోలిలో అత్యధికశాతం మహిళలు యాత్రలో పాల్గొనేందుకు ఉత్సాహం



చూపించారు. ర్యాలీలో పలువురు మాజీ సైనికులు కూడా మద్దతుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ వన్‌ర్యాంక్ వన్‌పెన్షన్‌ను అమలు చేయాలని సూచించారు.

ముందురోజు ఎన్‌సిపి నాయకులు సుప్రియా సూలే, జితేఊంద్ర అవద్‌లు ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్‌ను కూడా యాత్రలో పాల్గొనాలని ఆహ్వానించారు. అయితే అస్వస్థతకు లోనుకావడంతో యాత్రలో పాల్గొన లేకపోయారని ఎన్‌సిపి నేతలు వెల్లడించారు.

## ప్రపంచదేశాల్లో 63.95 కోట్లకు చేరిన వైరస్ బాధితులు
## 66.12 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, నవంబరు 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. తగ్గినట్లే తగ్గిన వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 63.95 కోట్లమందికి కరోనా సోకి 66.12 లక్షల మంది చనిపోయారు. మరో 35,802 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 61.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.56 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.03 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7867 మందిపరిస్థిఇ ఆందోళనగా ఉంది. రికవరీలు 11.38 కోట్లకుపైగ ఆన మోదు కాగా మరో 29.92 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 19.55 కోట్ల కుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.92 లక్షలమంది చనిపోయారు. మరో 9184 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 58.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకు పైగా కరోనా బాధి తులుంటే వారిలో 13.34 లక్షల మంది చని పోయారు. మరో 10,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,959 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4.19 లక్షలమంది ఇప్పటికీ ఆసు పత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీప కల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 21,821 మందిచనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైబడితే మరో 2,04,619 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేసు న్నారు. మొత్తంగాచూస్తే అగ్రరాజ్యాలకంటే చిన్నదేశాల్లోనే వైరస్ మరింతగా వ్యాప్తిచెందుతున్నట్లు తెలుస్తోంది.

## చైనాలో మళ్లీ పెరుగుతున్న
## కొత్త కేసులు

**బీజింగ్, నవంబరు 11:** కరోనా మహమ్మారి చైనాను వదలడం లేదు. దశలవారీగా వైరస్ ఆ దేశ ప్రజలను ఇబ్బందిపెడుతూనే ఉంది. వైరస్ కట్టడికి అనుసరిస్తోన్న జీరో కొవిడ్ విధానంతో చైనీయులు విలవిల్లాడుతున్నారు. తాజాగా బీజింగ్, జెంగ్‌ఝౌ నగరాల్లో భారీగా కొత్త కేసులు వెలుగుచూశాయి. ఒక్క శుక్రవారమే 10,535 మందికి వైరస్ సోకింది. ఏప్రిల్ 29 తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం. ప్రస్తుతం గాంగ్‌ఝౌ నగరం కరోనా వైరస్ కేంద్రంగా మారింది. అక్కడ కొద్దిరోజులుగా రెండు వేలకుపైగా కొత్త కేసులు వస్తున్నాయి.

## చెన్నైలో వర్ష బీభత్సం - విద్యాసంస్థల మూసివేత



**చెన్నై, నవంబరు 11:** బంగాళాఖాతంలో నెలకొన్న అల్పపీడన ద్రోణి కారణంగా తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇదే క్రమంలో గురువారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో చెన్నై మహానగరంలో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరో 24 గంటల పాటు వర్షాలు తప్పవన్న హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా 5వేలకుపైగా పునరావాస శిబిరాల్ని ఏర్పాటు చేసి జనాన్ని తరలిస్తున్నారు. ఇందులో ఒక్క చెన్నై నగరంలోనే 169 క్యాంపులు ఏర్పాటు చేశారు. చెన్నైతో పాటు పలు ప్రాంతాల్లో జనాన్ని వర్షాల నుంచి రక్షించేందుకు ఎస్టీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. దాదాపు 2వేల మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. చెన్నైతో పాటు తిరువల్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, రాణిపేట, వెల్లూరు, సాలెం, నమక్కల్, తిరువణ్ణామలై, కల్లకురుచ్చి, రామనాథపురం జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఇందులో రాణిపేట, తిరువల్లూరు, కాంచీపురం జిల్లాల్లో భారీ వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించింది. మిగతి జిల్లాల్లోనూ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రస్తుతం తమిళనాడు-పుదుచ్చేరి మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ద్రోణి శనివారం తీరం దాటవచ్చని తెలుస్తోంది. దీంతో రాబోయే 48 గంటల పాటు వర్షాల బెడద తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా ఎక్కడికక్కడ జనాన్ని అప్రమత్తం చేసేందుకు ప్రయత్నిస్తోంది. అధికారులతో సిఎం స్టాలిన్ వరుస రివ్యూలు నిర్వహిస్తున్నారు.

## జిమ్‌లు, పార్కుల్లో మహిళల ప్రవేశంపై తాలిబన్ల నిషేధం

**కాబూల్, నవంబరు11:** అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్లు తమ దేశ మహిళలపై మరిన్ని ఆంక్షలు విధించారు. జిమ్‌లు, పార్కుల్లోకి మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తున్నట్లు అక్కడి తాలిబన్ల ప్రభుత్వం తమ తాజా ఆదేశాల్లో పేర్కొంది. అమెరికా సైనికులు ఆఫ్ఘన్ నుంచి వెళ్లిపోయిన తర్వాత 2021 ఆగస్టులో ఆ దేశాన్ని తాలిబన్లు తమ చేతుల్లోకి తీసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి తాలిబన్లు మహిళలపై, విద్యా సంస్థలకు వెళ్లే బాలికలపై కఠిన ఆంక్షలు విధిస్తూ వస్తున్నారు. బాలికలు, బాలురకు వేర్వేరు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించడం, మహిళా ఉపాధ్యాయులపైనా ఆంక్షలు విధించడం జరిగింది. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు తల నుంచి కాలి వరకు దుస్తులు ధరించాలని ఆదేశించారు. తాజా ఆదేశాల గురించి తాలిబన్ల అధికార ప్రతినిధి మహ్మద్ అకెఫ్ మొహాజెర్ వివరణ ఇచ్చారు.



## పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి..
## దౌత్య పాస్‌పోర్టును జారీ చేసిన పాకిస్థాన్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ, నవంబరు11:** పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి వెళ్లడానికి ద్వారాలు తెరుచుకుంటున్నాయి. 2019 నుంచి ఆయన లండన్‌లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు తాజాగా పాకిస్థాన్ ప్రభుత్వం దౌత్య పాస్‌పోర్టును జారీ చేసింది. ఈ విషయాన్ని పాక్ మీడియా వెల్లడించింది. పిఎంఎల్ ఎన్ నేతృత్వంలోని పాక్ ప్రభుత్వం నవాజ్ షరీఫ్ ఐదేళ్లు ఉండేలా ఈ పాస్‌పోర్టు జారీ చేసినట్లు ఆయన కుటుంబ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఆయన స్వదేశానికి వచ్చేందుకు అవకాశం లభించింది. ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంత్రులతో కలసి లండన్ వెళ్లారు. అక్కడ ఆయన నవాజ్‌షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరిలో పాకిస్థాన్ ఇంటీరియర్ మంత్రిత్వశాఖ నవాజ్‌కు మూడేళ్ల కాలవ్యవధితో సాధారణ పాస్‌పోర్టు జారీ చేసింది. కానీ దీనిపై నవాజ్ అసంతృప్తితో ఉన్నారు. ఆయన ఎప్పటి నుంచో ఉన్న దౌత్య పాస్‌పోర్టు గడువు తీరిపోయింది. దానిని ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం మాత్రం పునరుద్ధరించలేదు. ఆ ప్రభుత్వం నవాజ్‌పై పలు అవినీతి కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో 2019లో నవాజ్ లండన్ వెళ్లిపోయారు. దాదాపు మూడేళ్ల తర్వాత ఆయన పాకిస్థాన్‌కు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇమ్రాన్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత షెహబాజ్ పాస్‌పోర్టు ఇవ్వడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది.

## రిజర్వేషన్లను 77 శాతానికి పెంచుతూ
## జార్ఖండ్ అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు
### సభ ఆమోదం, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి



**రాంచి, నవంబరు11:** ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 77 శాతానికి పెంచుతూ జార్ఖండ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. 2001 రిజర్వేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఈ బిల్లును జెఎంఎం నేతృత్వంలోని ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. జార్ఖండ్‌లో జెఎంఎం, కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమి అధికారంలో ఉంది. ఈ మూడు పార్టీలు రిజర్వేషన్ల పెంపుకు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. తాజా బిల్లు ప్రకారం ఎస్‌సిలకు 12 శాతం, ఎస్‌టిలకు 28 శాతం, అత్యంత వెనకబడిన వర్గాలకు(ఇబిసిలకు) 15 శాతం, ఒబిసిలకు 12 శాతం, ఆర్థిక బలహీనవర్గాలకు(ఇడబ్ల్యూఎస్ వర్గాలకు) 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. గతంలో ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 26 శాతం, ఒబిసిలకు(ఇబిసి,ఒబిసికి కలిపి) 14 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉండేవి. పెంచిన రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని జార్ఖండ్ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల పెంచిన రిజర్వేషన్లను ఎవరైనా కోర్టులో సవాల్ చేస్తే చెల్లుబాటయ్యే అవకాశంలేదు. మొత్తమ్మీద రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండేందుకు వీల్లేదు. అయితే, తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో కలిపి 60 శాతం వరకూ రిరజర్వేషన్లు అమలు చేయవచ్చును. 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసిందన్నది గమనార్హం. జార్ఖండ్ అసెంబ్లీలో రిజర్వేషన్ల పెంపు బిల్లు ప్రవేశపెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. తమిళనాడులోనూ ఇడబ్ల్యూఎస్ కాకుండానే 50 శాతానికిమించి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అయితే, అందుకు సంబంధించిన చట్టాన్ని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం వల్ల కోర్టులో సవాల్ చేయడానికి వీల్లేకుండా పోయింది. కానీ, ప్రస్తుతం దీనిపైనా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్లపై విచారణ పెండింగ్‌లో ఉంది.

12-11Pg10exHMNWJQEBPR:Layout 1 11/12/22 12:35 AM Page 1




Government of India

Azadi Ka Amrit Mahotsav




# ఆంధ్ర ప్రదేశ్‌కు రూ. 10,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల బహుమతి

## శ్రీ నరేంద్ర మోది

ప్రధాన మంత్రి

ద్వారా

## శంకుస్థాపన మరియు 7 అభివృద్ధి ప్రాజెక్టులు జాతికి అంకితం

### శంకుస్థాపన చేయబడుతున్న ప్రాజెక్టులు

శ్రీకాకుళం - అంగుల్ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ (745 కిమీ) (రూ. 2658 కోట్లు)

ఎన్‌హెచ్-130సిడి యొక్క రాయ్‌పూర్ - విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో 6-లేన్ల గ్రీన్ ఫీల్డ్ (రూ. 3778 కోట్లు)

విశాఖపట్నంలోని ఎన్‌హెచ్-516సి పైన కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలా నగర్ జంక్షన్ వరకు 6 లేన్ల రోడ్డు మెరుగుపరచడం మరియు విశాఖపట్నం పోర్ట్ కనెక్టివిటీ కోసం అదనంగా 4 లేన్ల డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు (రూ. 566 కోట్లు)

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ మరియు అభివృద్ధి చేయడం (రూ. 152 కోట్లు)

విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి (రూ. 460 కోట్లు)

### జాతికి అంకితమిచ్చే ప్రాజెక్టులు

కృష్ణా గోదావరి డీప్ వాటర్ బ్లాక్‌లో ఒఎన్‌జిసి-యు-ఫీల్డ్ ఆన్‌షోర్ సదుపాయాలు (రూ. 2917 కోట్లు)

ఎన్‌హెచ్-326ఎ యొక్క నరసన్నపేట నుండి పాతపట్నం వరకు పునరావాసం మరియు అభివృద్ధి, శ్రీకాకుళం-గజపతి కారిడార్‌లో పవెడ్ షోల్డర్‌తో 2 లేన్లకు విస్తరించడం (రూ. 211 కోట్లు)

### ఈ ప్రాజెక్టుల యొక్క ప్రయోజనం

పైప్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ మరియు ఒడిషాలు పరిశుభ్రమైన గ్యాస్‌ను సరఫరా చేయడంలో స్వయం సమృద్ధి సాధిస్తాయి మరియు తమ హరిత శక్తి అవసరాలను నెరవేరుస్తాయి

జాతీయరహదారుల అభివృద్ధి తత్సంబంధిత ప్రాంతంలో సామాజిక, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు ట్రాఫిక్‌ను కూడా సాఫీ చేస్తుంది

ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి మరియు ఆధునీకరణలు, మత్స్యకారులకు మరియు చేపల వ్యాపారాలకు ఆర్థిక సుసంపన్నతను తెస్తాయి

డీప్ వాటర్ బ్లాక్‌లో కనుగొన్న గ్యాసు విలువ శక్తి భద్రతను పెంచుతుంది

శక్తివంతమైన రహదారి నెట్ వర్క్ ద్వారా స్థానిక ఉత్పత్తులు మరింత వ్యాపారాన్ని సృష్టించడం మరియు స్థానిక యువత కోసం కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పాటు

విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి చేయడం ద్వారా ప్రయాణికులకు ప్రపంచ స్థాయికి చెందిన సదుపాయాలు

ఈ ప్రముఖుల సమక్షంలో

**శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్**
గవర్నర్, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**
ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి

**శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ**
పార్లమెంట్ సభ్యులు (లోక్ సభ), విశాఖపట్నం

**శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ సి.ఎం. రమేష్**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ వాకాటి నారాయణ రెడ్డి**
శాసన మండలి సభ్యులు

**శ్రీ పి.వి.ఎన్. మాధవ్**
శాసన మండలి సభ్యులు

(డిడి న్యూస్‌లో లైవ్ ప్రసారం చూడండి)

**శనివారం, 12 నవంబరు, 2022 న ఉదయం 10:15 గం.లకు.**
**యూనివర్సిటీ గ్రౌండ్, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్**




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.